జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | శనివారం 20 జూన్ 2026 | సంపుటి: 19 | సంచిక: 104 | పేజీలు: 12 | వెల: రూ.3 | RNI No : TELTEL/2008/24799

పరాభవ నామ సంవత్సరం , జ్యేష్ఠ మాసము , తిథి: షష్టి - 15:49:05 వరకు నక్షత్రంమాఘ - 09:26:38 వరకు కరణంతైతిల - 15:49:05 వరకు, గర - 27:30:12 వరకు పక్షంశుక్ల యోగంవజ్ర - 12:47:59 వరకు

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

## వీబీ జీరాంజీ జాబితా విడుదల

న్యూఢిల్లీ,జూన్19(ప్రజాజ్యోతి): జులై నెల 1 నుంచి వికసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్‌గార్ ఆజీవికా మిషన్ గ్రామీణ్(వీబీ–జీ రాం జీ) ప్రారంభం కానుంది. ఈ పథకంలో గ్రామీణ జీవనోపాధి, జల సంరక్షణ, మౌలిక వసతులు, విపత్తు నిర్వహణ కేటగిరీల్లో 318 పనులు చేపట్టాలని కేంద్ర ప్రభుత్వం ఆదేశించింది. గురువారం దానికి సంబంధించిన పనుల జాబితాను విడుదల చేసింది. దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల్లో విబీ–జీ రాం జీ పథకం అమలుకు ఇప్పటికే

మిగతా1 2లో..

## ఫాల్కన్ ఇన్వాయిస్ కేసులో కీలక పరిణామం

### మరో నిందితుడిని అరెస్ట్ చేసిన తెలంగాణ సిఐడి

హైదరాబాద్,జూన్19(ప్రజాజ్యోతి): ఫాల్కన్ ఇన్వాయిస్ డిస్కౌంటింగ్ స్కామ్ కేసులో మరో కీలక నిందితుడిని తెలంగాణ సీఐడీ అధికారులు అరెస్టు చేశారు. ముంబైకి చెందిన వరల్డ్‌లైన్ ఈ–పేమెంట్ గేట్‌వే ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ షేక్ మొహిదీన్‌ను అదుపులోకి తీసుకున్నారు. ఫాల్కన్ ఇన్వాయిస్ డిస్కౌంటింగ్ పేరుతో రూ.792 కోట్ల మోసానికి పాల్పడిన కేసులో అతడిని అరెస్టు చేశారు. ఈ కేసులో

మిగతా 2లో..

## నీట్ రీ ఎగ్జామ్‌కు లైన్ క్లియర్

- పిటిషన్- తిరస్కరించిన సుప్రీం
- నీట్ రీ ఎగ్జామ్‌కు రంగం సిద్ధం
- దేశవ్యాప్తంగా నేడు మాక్ డ్రిల్
- పటిష్ట భద్రతా వ్యవస్థ ఏర్పాటు
- రేపు జరగనున్న నీట్ రీ ఎగ్జామ్



న్యూఢిల్లీ,జూన్19(ప్రజాజ్యోతి): వైద్య విద్యా కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించే నీట్ రీ ఎగ్జామ్‌కు లైన్ క్లియర్ అయ్యింది. ఈ పరీక్షను నిలిపివేయాలంటూ దాఖలైన పిటిషన్‌ను సుప్రీం కోర్టు కొట్టివేసింది. జూన్ 21న జరగబోయే రీ ఎగ్జామ్ యథాతథంగా కొనసాగుతుందని అత్యున్నత న్యాయస్థానం స్పష్టం చేసింది. ఇటీవల పరీక్ష నిలిపివేయాలంటూ కొందరు విద్యార్థులు సుప్రీం కోర్టును ఆశ్రయించారు. దీనిపై విచారణ జరిపిన న్యాయస్థానం అందుకు నిరాకరించింది. పిటిషన్లను అత్యవసరంగా విచారణ జరపాలంటూ అభ్యర్థుల తరఫు న్యాయవాది కోరగా ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని ధర్మాసం దాన్ని తోసిపుచ్చింది. నీట్‌కు సంబంధించిన అన్నీ పిటిషన్లు జస్టిస్ పీఎస్ నరసింహ ధర్మాసనం ముందుకు వెళ్లాయని వీటిని కూడా ఆ ధర్మాసనమే విచారిస్తుందని స్పష్టం చేశారు. విద్యార్థులు వేసిన పిటిషన్లలో అత్యవసర పరిస్థితి లేదని ఆయన తేల్చిచెప్పారు. పేపర్ లీకేజీ, అడ్మిట్ కార్డుల డౌన్‌లోడ్‌లో సమస్యలు ఉన్నాయన్న

మిగతా 2లో..



## గాంధీ సరోవర్‌కు పచ్చజెండా

- మూసీ రివర్‌ఫ్రంట్‌కు కేంద్రం గ్రీన్ సిగ్నల్
- అనుమతులు ఇస్తూ రక్షణ శాఖ ఉత్తర్వులు జారీ
- 83.81 ఎకరాల డిఫెన్స్ భూమి అప్పగింత
- రూ.533.42 కోట్ల విలువైన డిఫెన్స్ భూమి
- అనుమతులపై సిఎం రేవంత్ రెడ్డి హర్షం
- కేంద్రమంత్రి రాజ్‌నాథ్ సింగ్‌కు కృతజ్ఞతలు

హైదరాబాద్,జూన్19(ప్రజాజ్యోతి): తెలంగాణ ప్రభుత్వం తలపెట్టిన మూసీ రివర్‌ఫ్రంట్ అభివృద్ధికి కీలక ముందడుగు పడింది. గాంధీ సరోవర్ ప్రాజెక్ట్ అమలుకు కేంద్రం నుంచి అధికారిక అనుమతి లభించింది. మూసీ రివర్‌ఫ్రంట్ ప్రాజెక్ట్‌కు కేంద్ర రక్షణ మంత్రిత్వ శాఖ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. బాపూఘాట్‌ను 'గాంధీ సరోవర్'గా అభివృద్ధి చేయడానికి వర్కింగ్ పర్మిషన్‌ను మంజూరు చేసింది. రూ.533.42 కోట్ల విలువైన 83.81 ఎకరాల డిఫెన్స్ భూమి వినియోగానికి అనుమతిచ్చింది. ఆర్టిలరీ సెంటర్ గోల్కొండ పరిధిలోని భూమిలో అభివృద్ధి పనులకు కేంద్రం క్లియరెన్స్ ఇచ్చింది. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఫ్లాగ్‌షిప్ ప్రాజెక్ట్‌కు కేంద్ర రక్షణ మంత్రిత్వ శాఖ నుండి కీలక అనుమతులు లభించాయి. హైదరాబాద్‌లోని బాపు ఘాట్ వద్ద నిర్మించతలపెట్టిన గాంధీ సరోవర్ ప్రాజెక్ట్ పనులకు రక్షణ శాఖ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ కీలకమైన క్లియరెన్స్ లభించడం పట్ల తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ప్రాజెక్టుకు

మిగతా 2లో..

## పశ్చిమాసియాలో మరోసారి
# ఉద్రిక్త పరిస్థితులు

- లెబనాన్‌పై ఇజ్రాయెల్ సైన్యం భీకర దాడి
- ఒప్పందం కుదిరిన కొన్నిగంటలకే దాడులు
- దాడుల్లో 16 మంది మృతి, కొందరికి గాయాలు
- నివాసాలు లక్ష్యంగా ఇజ్రాయెల్ దాడులు
- జెనీవాలో జరగాల్సిన చర్చలు వాయిదా!?



న్యూఢిల్లీ,జూన్19(ప్రజాజ్యోతి): అమెరికా– ఇరాన్ మధ్య శాంతి ఒప్పందం కుదిరిన కొన్ని గంటలకే లెబనాన్‌పై ఇజ్రాయెల్ పెద్ద ఎత్తున దాడులు చేసింది. దక్షిణ లెనాన్‌లోని నబతియే జిల్లాలో అర్ధరాత్రి ×ణఖీ జరిపిన వైమానిక, రాకెట్ దాడుల్లో 16మంది మృతి చెందారు. కొందరు గాయపడటం లేదా గల్లంతయ్యారు. అనేక నివాసాలను లక్ష్యంగా చేసుకొని ఇజ్రాయెల్ ఈ దాడులు చేసినట్లు అంతర్జాతీయ వార్తా ఏజెన్సీలు తెలిపాయి. ఈ ప్రాంతంలో ఇజ్రాయెల్ సేనలు జరిపిన అతిపెద్ద దాడుల్లో ఇదొకటని పేర్కొన్నాయి. నబాతియే నగరంతోపాటు కఫర్ జౌజ్, కఫర్ రెమాన్, జెబ్షెన్ చుట్టుపక్కల అనేక పట్టణాల్లో ఈ దాడులు జరిగినట్లు అంతర్జాతీయ వార్త ఏజెన్సీలు తెలిపాయి. ఆ తర్వాత వరుస వైమానిక దాడులు కఫర్ టిబ్నిట్, రేహాన్ వంటి ఎత్తైన ప్రాంతాల్లో జరిగినట్లు తెలిపాయి. ఇజ్రాయెల్ జరిపిన ఈ దాడుల కారణంగానే

మిగతా 2లో..

# పాఠశాలల్లోనే దేశ భవిష్యత్

పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో విద్యా శాఖ విధ్వంసమైందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విమర్శించారు. కాంగ్రెస్ సర్కార్ అధికారంలోకి వచ్చాక సమూల ప్రక్షాళన చేస్తున్నట్లు తెలిపారు. డైట్, కాస్మోటిక్ ఛార్జీలను పెంచామని గురుకుల కోసం యంగ్ ఇండియా ఇంటిగ్రేటెట్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మిస్తున్నామన్నారు. రాష్ట్రానికి విద్యా శాఖ మంత్రి లేడనే ఆరోపణలను సీఎం రేవంత్‌రెడ్డి తిప్పికొట్టారు. ముఖ్యమంత్రే విద్యాశాఖ మంత్రిగా విద్యారంగాన్ని చక్కదిద్దేందుకు కృషి చేస్తున్నారని స్పష్టంచేశారు. భవిష్యత్తులో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు రవాణా సౌకర్యం కూడా కల్పిస్తామని రేవంత్‌రెడ్డి హామీ ఇచ్చారు. చదువుల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులు, ప్రభుత్వ ఉపాధ్యాయులు, అధికారులను సత్కరించి, గవర్నర్, సీఎం చేతుల మీదుగా చెక్కులు పంపిణీ చేశారు.

- నాణ్యమైన విద్యతో పాటు వసతి సౌకర్యాలు
- తెలంగాణలో విద్యావిధానంలో విప్లవాత్మక మార్పులు
- ప్రైవేటుకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి
- విద్యార్థులకు యంగ్ ఇండియా స్కూల్ కిట్స్ అందచేత
- విద్యామంత్రిగా తానే నిరంతర పర్యవేక్షణ
- సఎల్బీ స్టేడియం కార్యక్రమంలో సిఎం రేవంత్ రెడ్డి




హైదరాబాద్,జూన్19(ప్రజాజ్యోతి): దేశ బవిష్యత్ పాఠశాలల్లోనే ఉందని గ్రహించి, అందుకు అనుగుణంగా తెలంగాణ విద్యావిధానంలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టామని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. కార్పోరేట్ స్కూళ్లకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చి దిద్దుతున్నామని అన్నారు. పేదలు ఆత్మన్యూన తకు లోనుకకాకుండా వారి పిల్లలకు కూడా ప్రైవేట్ తరహా విద్యను అందిస్తున్నామని అన్నారు. అందుకోసం విద్యార్థులు ఆత్మగౌరవంతో పాఠశాలకు వెళ్లేందుకు ఎడ్యుకేషన్ కిట్లను పంపిణీ చేస్తున్నామని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. విద్యపై నిరంతరం పర్యవేక్షిస్తూ ప్రణాళికాబద్ధంగా ముందుకెళ్తున్నామని చెప్పారు. అందుకోసం విద్యాశాఖను తానే స్వయంగా నిర్వహిస్తున్నానని చెప్పారు. నగరంలోని ఎల్బీ స్టేడియంలో యంగ్ ఇండియా ఎడ్యుకేషన్ కిట్ల పంపిణీని గవర్నర్ శివప్రతాప్ శుక్లాతో కలిసి సీఎం ప్రారంభించారు. గురుకుల పాఠశాల విద్యార్థులకు 22 వస్తువులతో కిట్లు అందించారు. వసతి గృహ విద్యార్థులకు 10, పాఠశాల విద్యార్థులకు 7 వస్తువులతో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో రేవంత్‌రెడ్డి మాట్లాడారు. తెలంగాణ భాషా ప్రయుక్తరాష్ట్రంగానో, పాలనా సౌలభ్యం కోసమో ఏర్పడింది కాదని ఈసందర్భంగా అన్నారు. 60 ఏళ్ల సుదీర్ఘ పోరాటం, విద్యార్థుల ఆత్మబలిదానాలతో ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటైంది. తెలంగాణ విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు, ఉపాధి కోసం

మిగతా 2లో..



## వాట్సాప్‌లో పాఠశాల విద్యా సేవలు ప్రారంభం

- 18 లక్షల మందికి పైగా విద్యార్థులు, తల్లిదండ్రులకు సమాచారం
- విద్యాశాఖ, మీసేవ నేతృత్వంలో వినూత్న కార్యక్రమం
- డిజిటల్ మస్కట్‌గా పాలపిట్టతో సమాచార వ్యాప్తి

హైదరాబాద్,జూన్19(ప్రజాజ్యోతి): డిజిటల్ పాలనలో తెలంగాణ ప్రజాప్రభుత్వం మరో కీలక ముందడుగు వేసింది. విద్యాశాఖ ద్వారా అన్ని పాఠశాలల సమాచారం ఎప్పటికప్పుడు తల్లిదండ్రులు, విద్యార్థులకు అందించనున్నారు. మీసేవ సహకారంతో వాట్సాప్ ద్వారా ఇకపై స్కూల్ అప్డేట్స్ నేరుగా వారి ఫోన్ కు చేరనున్నాయి. ఎల్‌బీ స్టేడియంలో జరిగిన కార్యక్రమంలో తెలంగాణ గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా, ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ఈ సేవలను అధికారికంగా ప్రారంభించారు. వినూత్న కార్యక్రమం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా 18 లక్షల మందికి

మిగతా 2లో..

# ఎన్నికల హామీలను విస్మరించిన కాంగ్రెస్

- మాఫియా నాయకుడిగా రేవంత్ వ్యవహార శైలి
- కేసీఆర్‌ను తిట్టడమే పనిగా పాలన సాగిస్తున్నారు
- మల్కాజిగిరి కార్యకర్తల సమావేశంలో కేటీఆర్



హైదరాబాద్,జూన్19(ప్రజాజ్యోతి): రేవంత్ రెడ్డి అబద్దాలు చెప్పి, మోసపూరిత వాగ్దానాలతో అధికారంలోకి వచ్చారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విస్మరించిందని కేటీఆర్ ధ్వజమెత్తారు. మల్కాజ్‌గిరి నియోజకవర్గ కార్యకర్తల సమావేశంలో కేటీఆర్ కాంగ్రెస్ ప్రభుత్వంపై, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన ఈ కొద్ది రోజుల్లోనే ప్రజలు పడుతున్న ఇబ్బందులను ప్రస్తావిస్తూ, ప్రభుత్వాన్ని ఒక మాఫియాతో పోల్చారు. ప్రభుత్వం ఏర్పడి ఇన్ని రోజులవుతున్నా ఇచ్చిన గ్యారంటీల ఊసే లేదు. దీనిపై ముఖ్యమంత్రిని ప్రశ్నిస్తే అడ్డమైన తిట్లు తిడుతున్నారు. వంద రోజుల్లో పిల్లలు పుడతారా అంటూ వింత మాటలు మాట్లాడు తున్నారని ఎద్దేవా చేశారు. కేసీఆర్‌ను తిట్టుకుం టూ తిరిగితే చాలు, పాలన చేయనక్కర్లేదు అనే చందాన సీఎం

మిగతా 12లో..

## హైదరాబాద్‌లో జనసేన పార్టీ కార్యాలయం

- మణికొండ మల్కం చెరువు సమీపంలో కొత్త ఆఫీస్
- జెండా ఎగురేసి ప్రారంభించిన జనసేనాని పవన్ కళ్యాణ్



హైదరాబాద్,జూన్19(ప్రజాజ్యోతి): హైదరాబాద్‌లో జనసేన పార్టీ కార్యాలయం ప్రారంభం అయ్యింది. పార్టీ అధినేత, ఎపి డిప్యూటి సిఎం÷– పవన్ కళ్యాణ్ కార్యాలయాన్ని ప్రారంభించారు. హైదరాబాద్‌లోని మణికొండ మల్కం చెరువు సమీపంలో నూతనంగా నిర్మించిన జనసేన తెలంగాణ రాష్ట్ర కార్యాలయం శుక్రవారం ప్రత్యేక పూజా కార్యక్రమాలతో అధికారికంగా ప్రారంభమైంది. జనసేన పార్టీ తెలంగాణ రాష్ట్ర కార్యాలయ ప్రారంభోత్సవం సందర్భంగా పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ జనసేన జెండాను

మిగతా 2లో..

## క్షేత్ర స్థాయిలో విస్తృతంగా
# పర్యటించండి

- ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులకు అందుబాటులో ఉండాలి
- సెప్టెంబరు నాటికల్లా మొదటి విడత ఇండ్ల నిర్మాణాలు పూర్తి
- హౌసింగ్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరక్టర్ ఎండి గౌతం వెల్లడి
- ఇందిరమ్మ ఇండ్ల పురోగతిపై ప్రాజెక్టు డైరక్టర్లతో సమీక్ష

హైదరాబాద్,జూన్19(ప్రజాజ్యోతి): నిరంతరం క్షేత్ర స్థాయిలో పర్యటిస్తూ ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు అందుబాటులో ఉంటూ ఇంటి నిర్మాణాలు త్వరితగతిన పూర్తి జిల్లాల ప్రాజెక్టు డైరక్టర్లు, ఇంజనీరింగ్ సిబ్బంది ప్రత్యేక శ్రద్ధ చూపాలని హౌసింగ్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరక్టర్ శ్రీ వి.పి.గౌతం సూచించారు. అంతే కాకుండా రెండో విడత ఇందిరమ్మ ఇండ్ల పథకంలో భాగంగా ప్రస్తుతం జరుగుతున్న సర్వేలో గ్రామ సమాఖ్యలతో సమన్వయం చేసుకోవాలని పూర్తి పారదర్శకంగా వివరాలను

మిగతా 2లో..



# సంపాదకీయం

## సమగ్ర పంటల విధానమే మేలు !

దేశంలో పంటల విధానంపై సమగ్రత లోపించింది. రైతులు తమకు తోచిన పంటలు వేస్తున్నారు. ధరల కోసం దేబురిస్తున్నారు. ప్రభుత్వాలు వీలైనంత మేరకు కొంటున్నాయి. వీలుకాకపోతే చేతులెత్తేస్తున్నాయి. ముఖ్యంగా వరి, జొన్న, మక్కజొన్నలనే పండించడం వల్ల రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. ఇప్పటికే దేశంలో ధాన్యం బాగా పోగయ్యింది. డిమాండ్ ఉన్న పంటలు వేయడం, సేంద్రియం వైపు మళ్లడంలో రైతులు ఇప్పటికీ వెనకడుగు వేస్తున్నారు. దీంతో సంప్రదాయ వరి పండిస్తూ చేతులు కాల్చుకుంటున్నారు. ఈ విధానం ముందుగా పోవాలి. ప్రభుత్వాలు కూడా రైతులను చైతన్యం చేయడం లేదా, ఫలానా పంటలు వేయండి అని చెప్పడం లేదు. తెలంగాణ రైతుల పరిస్థితి తీసుకుంటే ఇదే అర్థం అవుతోంది. సన్నాలు పండించిన వారికి గిట్టుబాటు ధరలు వస్తున్నాయి. మద్దతు ధరలను మించి కొంటున్నారు. తాజాగా మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మార్కెట్ యార్డులో సన్న వడ్లకు డిమాండ్ పెరిగింది. వరుసగా రెండ్రోజుల నుంచి 3వేలకు పైగానే మద్దతు ధరలు దక్కుతున్నాయి. ప్రభుత్వం కూడా సన్నాలు పండించాలని, ఏడు రకాలను తాజాగా గుర్తించింది. కానీ మండలాల వారిగా రైతులతో మాట్లాడి వారిని ఒప్పించి, రైతుల పంటల విధానంలో మార్పులు తీసుకుని రావాల్సి ఉంది. ఇవన్నీ ఒక ఎత్తయితే కేంద్రం కూడా ధాన్యం మొత్తాన్ని కొనడానికి ముందుకు రావడం లేదు. టార్గెట్లు విధించి, ఆమేరకు ధాన్యం సేకరణకు రాష్ట్ర ప్రభుత్వాలకు చెబుతోంది. గతంలో బిఆర్ఎస్ అధికారంలో ఉండగా ఇలాగే జరిగింది. ఢిల్లీలో కూడా బిఆర్ఎస్ అధినేత, ఆనాటి సిఎం కెసిఆర్ ధర్నాకు దిగారు. అయినా నేటికీ మార్పు రాలేదు. అందువల్ల రాష్ట్రాలు తమకుతాముగా సమగ్ర పంటల విధానం అమలు చేయాలి. కేవలం ఉచిత విద్యుత్, రైతుభరోసా డబ్బులు వేస్తే సరిపోదు. ఏ పంటలు వేయాలో, వాటికి మార్కెటింగ్ ఎలా ఉంటుందో తెలియచేయాలి. ప్రభుత్వాల జోక్యం లేకుండానే రైతులు పంటలు అమ్ముకునే పరిస్థితిని తీసుకుని రావాలి. ఇక విషయానికి వస్తే ఖరీఫ్ ముంచుకొస్తున్న వేళ రబీ పంటల కొనుగోళ్లు ఇంకా సాగుతూనే ఉన్నాయి. ఈ క్రమంలో పంటల కొనుగోళ్లపై కాంగ్రెస్ సర్కార్ చేతులెత్తేసింది. రైతులు పండించిన చివరి గింజ వరకు కొంటామంటూ చెబుతూ వచ్చిన మంత్రులు, ఇప్పుడు ఊహించని రీతిలో ప్రకటన చేశారు. ధాన్యం, మక్కజొన్న, జొన్న, కందులు, పెసర్లు.. ఇలా పంట ఏదైనా సరే ఇక రాష్ట్ర ప్రభుత్వం తరఫున పంటలు కొనుగోలు చేసే ప్రసక్తే లేదని తేల్చి చెప్పింది. కేంద్ర ప్రభుత్వం ఎంత కొనాలని చెబితే అంతే కొంటామని, అంతకుమించి గింజ కూడా ఎక్కువ కొనేది లేదని స్పష్టంచేసింది. గురువారం సచివాలయంలో సీఎం రేవంత్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన ఇన్‌ఫార్మల్ క్యాబినెట్ సమావేశంలో పంటల కొనుగోళ్లపై సంచలన నిర్ణయం తీసుకున్నది. ధాన్యం, మక్కలు, జొన్నలు, కందులు, పెసర్లు ఇలా పంటల కొనుగోళ్ల బాధ్యతను రాష్ట్ర ప్రభుత్వం కేంద్రంపైకి నెట్టేసింది. రాష్ట్రంలో ఉత్పత్తి అయ్యే ఏ పంటనైనా సరే కేంద్రం నిర్దేశించిన కోటా మేరకే కొనుగోలు చేస్తామని మంత్రి ఉత్తమ్ మీడియాకు చెప్పారు. పంటలకు మద్దతు ధరను కేంద్రమే నిర్ణయిస్తుంది కాబట్టి.. పంటల కొనుగోలు బాధ్యత కూడా కేంద్ర ప్రభుత్వానిదేనని అన్నారు. మంత్రి వ్యాఖ్యల నేపథ్యంలో ఇకపై రైతులు పండించిన పంటలను కొనుగోలు చేయబోదనేది సుస్పష్టం. కేంద్రం కొనుగోలు చేస్తామని చెప్పిన పంటలను, కేంద్రం ఇచ్చిన కోటా మేరకే ఇక్కడ కేంద్రం ఇచ్చిన డబ్బులతో రైతుల నుంచి సేకరించి కేంద్రానికి అందిస్తుంది. అంతేగానీ ఒకవేళ కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన కోటాకు మించి పంటలు ఉత్పత్తి అయితే ఆ పంటలను రాష్ట్ర ప్రభుత్వం తన సొంత నిధులతో కొనుగోలు చేయబోదు. పంటల కొనుగోళ్లలో కేంద్రం కోటా పూర్తికాగానే ఆ కేంద్రాలను మూసివేస్తుంది. కొనుగోలు కేంద్రాల్లో ధాన్యంతో పాటు ఇతర పంటలు ఉన్నా ఇక నుంచి ప్రభుత్వం పట్టించుకోదు. మొత్తంగా ఇదే విషయం అర్థం అవుతోంది. ఇలాంటి సమయంలో ఏం చేయాలన్నది కూడా ప్రభుత్వం ప్రకటించాలి. ఎంతమేరకు వరి వేయాలో, అదికూడా ఏ రకం వేయాలో రైతులకు చెప్పాలి. ఏయే జిల్లాల్లో వరి వేయాలో, వేయకూడదో కూడా నిర్ణయించాలి. నిజానికి ధాన్యం సేకరణ బాధ్యత కేంద్రానిదే. కేంద్రం ఆదేశాల మేరకే రాష్ట్రాలు ధాన్యం సేకరణ చేసి, ఎఫ్‌సిఐకి అప్పగిస్తుంది. ఈ క్రమంలో ‑రాష్ట్రంలోని వివిధ పంటలను కేంద్ర ప్రభుత్వం కొంత మేరకే కొనుగోలు చేస్తుంది. ఉత్పత్తి అయిన ధాన్యంలో మూడో వంతు మాత్రమే కొంటుంది. ఇక పెసర్లు, కందులు, జొన్నలు, సన్‌ఫ్లవర్, సోయాబీన్ వంటి పంటలను మొత్తం ఉత్పత్తిలో 25శాతం మాత్రమే కొనుగోలు చేస్తుంది. ఒకవేళ కేంద్ర ప్రభుత్వానికి అవసరముండి, పంట ఎక్కువగా ఉంటే మరో 5-10శాతం వరకు కొనుగోలుకు అనుమతి ఇస్తుంది. ఒత్తిడి తెచ్చినర రాష్ట్రాలకే ఈ వెసులబాటు ఉంటుంది. ఇకపోతే కేంద్ర ప్రభుత్వం.. మక్కలను మాత్రం అసలే కొనుగోలు చేయదు. ఎంత ఉత్పత్తి అయినా సరే ఒక్క గింజ కూడా కొనుగోలు చేయదు. ఈ క్రమంలో కేంద్ర ప్రభుత్వం తన కోటా కింద కొనుగోలు చేయగా మిగిలిన పంటలను కొనుగోలు చేసే బాధ్యత రాష్ట్ర ప్రభుత్వాలదే. కేంద్రం తన కోటా మేరకు కొనుగోలు చేసిన తర్వాత మిగిలిన పంట ఉత్పత్తులను రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేసేందుకు నిరాకరిస్తే రైతులు ఏం కావాలన్నది ఆలోచన చేయాలి. అందువల్ల పంటల విధానం అమల్లోకి రావాలి. ఏయే పంటలు వేయాలో, ఎంత విస్తీర్ణంలో వేయాలో ప్రభుత్వం నిర్ణయించాలి. అందుకు తగ్గట్లుగా ఎరువుల,విత్తనాలు సరఫరాచేసి, ఆయా పంటలనే ప్రోత్సహించడం ద్వారా సంక్షోభాన్ని అధిగమించవచ్చు.

## క్షేత్ర స్థాయిలో విస్తృతంగా
# పర్యటించండి



మొదటిపేజీ తరువాయి..

సేకరించాలని స్పష్టం చేశారు. హైదరాబాద్ లోని హౌసింగ్ కార్పొరేషన్ ప్రధాన కార్యాలయం నుంచి శుక్రవారం జిల్లాల ప్రాజెక్టు డైరక్టర్లు, డిప్యూటీ ఇంజనీర్లు, ఎఇలతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఏడాది సెప్టెంబరు నాటికల్లా మొదటి విడతలో మంజూరైన ఇండ్లన్నీ పూర్తి అయ్యేలా, పకడ్బందీ ప్రణాళికతో పనిచేయాలన్నారు. ముఖ్యమంత్రి రేవంతరెడ్డి నిర్దేశించినట్లుగా మరో లక్ష ఇండ్ల గృహ ప్రవేశాలు జరిగేలా కృషి చేయాలన్నారు. ఇందుకోసం ఎఇలు నిరంతరం గ్రామాల్లో పర్యటిస్తూ, లబ్దిదారులు ఇండ్ల పనులను వేగవంతంగా పూర్తి చేసుకునేలా చైతన్య పరచాలని ఎండి గౌతం ఆదేశించారు. వారు ఇంటి నిర్మాణాల కోసం అధిక మొత్తంలో ఖర్చు పెట్టి ఇబ్బందులు పడకుండా వారికి అవగాహన కల్పించాలని ఈ విషయంలో ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. లాగే వివిధ ప్రాంతాల్లోని డబుల్ బెడ్ రూం కాలనీల్లోని మౌలిక వసతుల కల్పన పనులను, వాటి కేటాయింపు పక్రియపై సమీక్షిస్తూ, ఆయా కాలనీల్లోనే గృహ నిర్మాణ శాఖ ఎఇల కార్యాలయాలను ఏర్పాటు చేయాలని అన్నారు. ఈ పనులన్నీ యుద్దప్రాతిపదికిన పూర్తి చేయాలని స్పష్టం చేశారు. రాష్ట్రాన్ని గుడిసెలు లేని రాష్ట్రంగా తీర్చిదిద్దాలన్న లక్ష్యాన్ని సాధించేందుకు, గ్రామాల్లో గుడిసెల్లో నివస్తున్న వారి వివరాలను సమగ్రంగా సేకరించాలని అధికారులకు సూచించారు. ఈ సమీక్షా సమావేశంలో కార్పొరేషన్ చీఫ్ ఇంజనీర్ ఎం.చైతన్య కుమార్, సూపరింటెండింగ్ ఇంజనీర్ విజయకుమార్, జనరల్ మేనేజర్లు మమత, శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

# గాంధీ సరోవర్‌కు పచ్చజెండా

మొదటిపేజీ తరువాయి..

పూర్తి స్థాయిలో సహకరించి, అనుమతులు మంజూరు చేసినందుకు కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, కేంద్ర రక్షణ శాఖ , ఇండియన్ ఆర్మీకి ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. తమ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్న మూసీ నది పునరుజ్జీవనం , రివర్‌ఫ్రంట్ అభివృద్ధి విజన్‌లో గాంధీ సరోవర్ ప్రాజెక్ట్‌కు అనుమతులు రావడం ఒక కీలక మైలురాయి అని అభివర్ణించారు. బాపు ఘాట్ పరిసర ప్రాంతాలలో ఈ ప్రాజెక్ట్ పనులు ప్రారంభం కావడం వల్ల మూసీ పరివాహక ప్రాంత రూపురేఖలు మారిపోతాయని ఆయన ధీమా వ్యక్తం చేశారు. మూసీ నది పరివాహక ప్రాంతాన్ని కేవలం ఒక నదిలా కాకుండా.. అద్భుతమైన పర్యావరణ, సాంస్కృతిక , గొప్ప ప్రజా ఆస్తిగా మార్చడమే తెలంగాణ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని సీఎం రేవంత్ రెడ్డి పునరుద్ఘాటించారు.

ఈ ప్రాజెక్ట్ ద్వారా హైదరాబాద్ నగరానికి ఒక సరికొత్త పర్యాటక హంగులు తోడవుతాయని, పర్యావరణ రక్షణకు కూడా ఇది ఎంతగానో దోహదపడుతుందని పేర్కొన్నారు. కేంద్ర రక్షణ శాఖ ఇచ్చిన ఈ గ్రీన్ సిగ్నల్‌తో గాంధీ సరోవర్ ప్రాజెక్ట్ పనులు మరింత వేగంగా ముందుకు సాగనున్నాయి.మూసీ పునరుజ్జీవం, రివర్ ఫ్రంట్ అభివృద్ధి విజన్‌లో ఇదో మైలురాయన్నారు. మూసీ పరివాహక ప్రాంతాన్ని పర్యావరణ, సాంస్కృతిక, ప్రజా ఆస్తిగా మార్చడమే లక్ష్యమని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.

## వాట్సాప్‌లో పాఠశాల విద్యా సేవలు ప్రారంభం

మొదటిపేజీ తరువాయి..

పైగా విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాఠశాల విద్యకు సంబంధించిన ముఖ్యమైన సమాచారం, సేవలు, ప్రభుత్వ కార్యక్రమాల వివరాలను నేరుగా వాట్సాప్ ద్వారా పొందనున్నారు. విద్యా పురోగతి, పరీక్షల సమాచారం, విద్యా సామగ్రి పంపిణీ, స్కాలర్‌షిప్‌లు, పాఠశాల కార్యక్రమాలు, ఆరోగ్య, సంక్షేమ కార్యక్రమాల వంటి అంశాలపై సకాలంలో సమాచారం అందుబాటులోకి రానుంది. ప్లాట్‌ఫారమ్‌ను ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు నేతృత్వంలో తెలంగాణ ప్రభుత్వ సమాచార సాంకేతిక, ఎలక్ట్రానిక్స్ / కమ్యూనికేషన్స్ (ఎ÷ఇ/అ) శాఖకు చెందిన ఎలక్ట్రానిక్ సర్వీస్ డెలివరీ-మీసేవ విభాగం, పాఠశాల విద్యా శాఖతో కలిసి అభివృద్ధి చేసింది. విద్యార్థులు, తల్లిదండ్రులకు పారదర్శకంగా, సులభమైన రీతిలో వేగవంతమైన సేవలను అందించడమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యం. ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా లక్షలాది మంది ఈ డిజిటల్ సేవలను వినియోగించు కుంటున్నారు. వాట్సాప్ ద్వారా మీసేవ ప్రస్తుతం అందిస్తున్న ప్రధాన సేవలు ఇలా ఉన్నాయి. విద్యార్థుల ప్రోగ్రెస్ రిపోర్టులు,హాల్ టికెట్ల డౌన్‌లోడ్,మార్కుల మెమోలు,పరీక్షా ఫలితాలు,ఎస్ఎస్‌సీ మెమోలు, బోనెఫైడ్ సర్టిఫికెట్లు,ట్రాన్స్ ఫర్ సర్టిఫికెట్లు,ఎస్ఎస్‌సీ మెమో సవరణల దరఖాస్తులు సేవల వల్ల విద్యార్థులు, తల్లిదండ్రులు కార్యాలయాలకు వెళ్లాల్సిన అవసరం తగ్గి, సమయంతో పాటు వ్యయం ఆదా అవుతోంది. త్వరలో అందుబాటులోకి రానున్న సేవలు తదుపరి దశలో క్రింది సేవలను కూడా వాట్సాప్ వేదికలో అందుబాటులోకి తీసుకురానున్నారు. యూనిఫాంలు, పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్స్ పంపిణీ వివరాలు,విద్యార్థుల హాజరు సమాచారం,ప్రీ-మెట్రిక్ స్కాలర్‌షిప్ దరఖాస్తులు,మధ్యాహ్న భోజన పథకం వివరాలు,ఆరోగ్య, సంక్షేమ కార్యక్రమాలు,క్రీడలు, సహపాఠ్య కార్యక్రమాల సమాచారం, రెసిడెన్షియల్ పాఠశాలల సంక్షేమ కార్యక్రమాల వివరాలు,విద్యార్థులు, తల్లిదండ్రుల అభిప్రాయ సేకరణ ఈ కార్యక్రమంలో ప్రత్యేక ఆకర్షణగా రాష్ట్ర పక్షి 'పాలపిట్ట'ను డిజిటల్ మస్కట్‌గా పరిచయం చేశారు. పాలపిట్ట యానిమేషన్ వీడియోల ద్వారా విద్యార్థులు, తల్లిదండ్రులకు ముఖ్యమైన సమాచారం, అవగాహన సందేశాలు, వీడియోలు వాట్సాప్‌లో పంపించబడతాయి. దీనివల్ల ప్రభుత్వ విద్యా సమాచార ప్రసారం మరింత సులభంగా, ఆకర్షణీయంగా, ప్రజలకు చేరువ అవుతుంది. సందర్భంగా ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, విద్యా రంగంలో సాంకేతికత వినియోగాన్ని మరింత విస్తరించి విద్యార్థుల అభ్యాస ఫలితాలను మెరుగుపరచడం, తల్లిదండ్రులతో ప్రభుత్వ అనుసంధానాన్ని బలోపేతం చేయడం రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. ప్రజలకు చేరువైన, సమర్థవంతమైన డిజిటల్ సేవల అందింపులో తెలంగాణ మరోసారి దేశానికి ఆదర్శంగా నిలుస్తోందని పేర్కొన్నారు. వాట్సాప్ ఆధారిత పాఠశాల విద్యా సేవల ప్రారంభం తెలంగాణ డిజిటల్ పరివర్తన ప్రయాణంలో మరో ముఖ్యమైన మైలురాయిగా నిలవనుంది.

# పాఠశాలల్లోనే దేశ భవిష్యత్



మొదటిపేజీ తరువాయి..

ఎంతోమంది త్యాగాలు చేశారు. దేశ భవిష్యత్తు తరగతి గదుల్లో ఉంది.. వాటిని పునరుద్ధరించాలన్నదే తన సంకల్పమని అన్నారు. విద్యాశాఖను గతంలో విధ్వంసం చేశారు. గత పాలకుల అరాచకంతో రాష్ట్రానికి వందేళ్ల నష్టం జరిగింది. తెలంగాణ ఎడ్యుకేషన్ పాలసీ రూపొందించి ప్రక్షాళన చేపట్టాం అని వివరించారు. విధ్వంసమైన విద్యాశాఖను వికాసం వైపు నడిపించాలని ప్రభుత్వం నిర్ణయించింది. దీనికోసం బడ్జెట్‌లో 8.5 శాతం నిధులు కేటాయించాం. వెనుకబడిన తరగతుల విద్యార్థుల కోసం రూ.26,600 కోట్లు ఖర్చు చేస్తున్నాం. వీటిని భావితరాల భవిష్యత్తును నిర్ణయించే పెట్టుబడులుగా భావిస్తున్నాం. ఆరుట్లలోని తెలంగాణ పబ్లిక్ స్కూల్‌లో నో అడ్మిషన్ బోర్డు పెట్టారు. ప్రభుత్వ స్కూళ్లలో ఇలా బోర్డు పెట్టే పరిస్థితి వస్తుందని ఎవరూ ఊహించి ఉండరని అన్నారు. ఉద్యోగులకు జీతాల మాదిరిగానే ప్రతినెలా ఒకటో తేదీన విద్యార్థులకు కాస్మోటిక్ ఛార్జీలు చెల్లిస్తున్నామని రేవంత్‌రెడ్డి అన్నారు. గతంలో హాస్టల్ విద్యార్థులకు ఈ ఛార్జీలు పెంచలేదని, తాము అధికారంలోకి వచ్చాక పెంచామని అన్నారు. ఈ కార్యక్రమంలో గవర్నర్‌తో పాటు మంత్రులు, ఎంపిలు, ఎమ్మెల్యేలు పాల్గొన్నారు.

## వీబీ జీరాంజీ జాబితా విడుదల

మొదటిపేజీ తరువాయి..

మార్గదర్శకాలను జారీ చేసి, నిధులను కేటాయించింది. ప్రస్తుతం నడుస్తున్న మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలోనూ వ్యవసాయ, అనుబంధ కార్యకలాపాలు, సహజ వనరుల నిర్వహణ, వ్యక్తిగత లబ్ధిదారుల పనులు, గ్రామీణ మౌలిక సదుపాయాలు వంటివి నాలుగు కేటగిరీల్లో 266 పనులు ఉండేవి. తాజాగా జీరాంజీలో మౌలిక సదుపాయాలు కాకుండా మిగిలిన మూడింటిని మార్చేశారు. జల సంరక్షణలో చెక్‌డ్యామ్‌లు, కాలువలు, గల్లీప్లగ్‌లు, భూగర్భ డైక్‌ల నిర్మాణం, వర్షపు నీటి కాలువల మరమ్మతులు, చెరువులు, నిర్వహణ, ఇంకుడు గుంతలు, రీఛార్జ్ షాఫ్టులు, బావులు, రీఛార్జి పిట్లు మొదలైన నీటి సంరక్షణ కట్టడాల నిర్మాణం లేదా పునరుద్ధరణ, సాగునీటి బావులు, సూక్ష్మ - సాగునీటి కాలువలు మరమ్మతులు, నిర్వహణ, స్ప్రింక్లర్ సాగునీటి వ్యవస్థ ఏర్పాటు, బంజరు భూముల్లో మొక్కల పెంపకం, అటవీకరణ, భవనాలపై వర్షపు నీటి సంరక్షణ పనులు.గ్రామీణ మౌలిక సదుపాయాల్లో గ్రామ పంచాయతీ భవనాలు, అంగన్‌వాడీ, సామాజిక భవనాలు, క్రీడా మైదానాలు, ఆరోగ్య కేంద్రాలు, పశు వైద్య కేంద్రాలు, మార్కెట్ యార్డులు, శ్మశాన వాటికలు, సంతలు, గ్రంథాలయాలు, కల్యాణ మండపాలు, పాఠశాలల అదనపు గదులు, ప్రయోగశాలలు, వ్యాయామశాలలు, ప్రజా శౌచాలయాలు, వంట గదులు, ఘన, ద్రవ వ్యర్థాల నిర్వహణ కేంద్రాలు, రోడ్లు, కల్వర్టుల నిర్మాణ పనులు, ప్రహరీలు. భూమి అభివృద్ధి, రాతిగట్లు, పండ్ల తోటల పెంపకం, సంరక్షణ పనులు, పశువులు, మేకలు, పట్టు పరిశ్రమ, చేపల చెరువులు, కల్లాలు, చేపలు ఎండబెట్టే ప్లాట్‌ఫారాలు, గిడ్డంగులు, కోల్డ్ స్టోరేజీలు, శుద్ధికేంద్రాలు, నైపుణ్యాభివృద్ధి, గ్రామీణ హస్తకళల శిక్షణ కేంద్రాలు, కుటీర పరిశ్రమ వసతుల నిర్మాణాల పనులు.విపత్తుల నిర్వహణలో భాగంగా వరద రక్షణ గోడలు, మరమ్మతులు, గట్ల నిర్మాణం, కొండ చరియలు, విరిగిపడకుండా నివారించే పనులు, విపత్తుల అనంతరం పునరావాస పనులు, నేల స్థిరీకరణ, గ్రామీణ రోడ్లు, సామాజిక ఆస్తుల పునరుద్ధరణ, అడవుల్లో మంటల నివారణ, మొక్కల పెంపకం, అగ్నిమాపక పరికరాల నిల్వ కేంద్రాల నిర్మాణం, అటవీ జంతువులు, పక్షుల సంరక్షణ కేంద్రాల పునరుద్ధరణ పనులు.'పంటల సీజన్‌లోనే రాష్ట్రంలో విస్తారంగా వర్షాలు కురుస్తాయని అదే సమయంలో వనమహోత్సవం, మొక్కలు నాటడం వంటి కార్యక్రమాలు ఉపాధి హామీ ద్వారా చేపడతాం. 60 రోజుల విరామంతో మొక్కలు నాటే ప్రక్రియ నిలిచిపోతోంది. అది కేంద్రం చేపట్టిన హరితభారత లక్ష్యానికి విరుద్ధం. ఈ విరామం వల్ల ఆదివాసీలు, కొండ ప్రాంతాల్లో నివసించే వారి ఉపాధి అవకాశాలు దెబ్బతింటాయి.' అని సీతక్క తెలిపారు.

## ఫాల్కన్ ఇన్వాయిస్ కేసులో కీలక పరిణామం

మొదటిపేజీ తరువాయి..

ఇప్పటికే ఫాల్కన్ గ్రూప్ ఎండీ అమర్‌దీప్ కుమార్‌తో పాటు పలువురు కీలక నిందితులు అరెస్టయ్యారు. తాజాగా ముంబైకి చెందిన ఈ కీలక నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. నిందితులు ఫాల్కన్ ఇన్వాయిస్ డిస్కౌంటింగ్ అప్లికేషన్, వెబ్‌సైట్ ద్వారా దేశవ్యాప్తంగా 7,056 మంది నుంచి పెట్టుబడుల రూపంలో నగదు సేకరించినట్లు సీఐడీ అధికారులు గుర్తించారు. అధిక లాభాల ఆశ చూపి డిపాజిటర్ల నుంచి ఏకంగా రూ.4,215 కోట్లు తీసుకున్నట్లు తేల్చారు. వీరిలో 4,065 మందిని క్యాపిటల్ ప్రొటెక్షన్ ఫోర్స్ ప్రైవేట్ లిమిటెడ్ ద్వారా రూ.792 కోట్ల మేర మోసం చేసినట్లు తెలిపారు. కాగా, అమర్‌దీప్ కుమార్‌తో షేక్ మొహిదీన్ కుమ్మక్కై పేమెంట్ గేట్‌వే సేవల ద్వారా డిపాజిట్లు సేకరించేందుకు సహకరించినట్లు సీఐడీ అధికారులు తేల్చారు. దీంతో ఈ కంపెనీతో సుమారు రూ.7.5 కోట్ల లావాదేవీలు జరిగినట్లు సీఐడీ అధికారులు గుర్తించారు. ఈ మేరకు నిందితుడు షేక్ మొహిదీన్‌ను అరెస్టు చేసిన సీఐడీ అధికారులు రిమాండ్‌కు తరలించారు.

# నీట్ రీ ఎగ్జామ్‌కు లైన్ క్లియర్

మొదటిపేజీ తరువాయి..

పిటిషన్లను ఈ మేరకు సుప్రీంకోర్టు కొట్టివేసింది విద్యార్థులు, నీట్-యూజీ అభ్యర్థులు దాఖలు చేసిన ఒక ప్రత్యేక పిటిషన్‌పై తక్షణమే విచారణ చేపట్టాలని న్యాయవాది అదీల్ అహ్మద్ కోరారు. అభ్యర్థుల విజ్ఞప్తులను పరిగణనలోకి తీసుకుని జూన్ 21న పరీక్ష నిర్వహించే సాధ్యాసాధ్యాలను పునఃపరిశీలించాలని ఈ మేరకు కేంద్రాన్ని ఆదేశించాలని పిటిషన్‌లో పేర్కొన్నారు. "మానసిక క్షోభ, తీవ్ర ఆందోళన, పరీక్ష రద్దు కావడం వల్ల తలెత్తిన అనిశ్చితి, తగినంత సన్నద్ధత సమయం లేకపోవడం, పరీక్ష సమగ్రతపై అనుమానాలు, ఇతర పరీక్షలతో తేదీలు ఒకేలా ఉండటం, నిర్వహణాపరమైన ఇబ్బందులు, మానసిక ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావాలు వంటి అంశాల నేపథ్యంలో ఈ విజ్ఞప్తులు వస్తున్నాయి." అని పిటిషన్‌లో పేర్కొన్నారు.

కాగా.. జూన్ 21న (ఆదివారం) నీట్ (యూజీ) రీ ఎగ్జామ్ జరగనుంది. ఈసారి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కేంద్రం చర్యలు తీసుకుంటోంది. ఇందుకోసం పరీక్ష నిర్వహణ సంస్థ నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ భారీ స్థాయిలో ఏర్పాట్లు చేస్తోంది. పరీక్షను పూర్తి పారదర్శకంగా నిర్వహించేందుకు జూన్ 20న దేశవ్యాప్తంగా మాక్ డ్రిల్ నిర్వహించనుంది. అంతకుముందు ప్రశ్నా పత్రాల లీకేజీ ఆరోపణలు, భద్రతా ఆందోళనల నేపథ్యంలో ఈసారి ఎలాంటి లోపాలకు అవకాశం లేకుండా పటిష్ట భద్రతా వ్యవస్థను అమలు చేస్తున్నట్లు ఎన్‌టీఏ స్పష్టం చేసింది. ఇందులో భాగంగానే పరీక్ష రోజు మాదిరిగానే నిర్వహణలో ఎలాంటి లోపాలు తలెత్తకుండా, ప్రశ్నాపత్రాల రవాణా నుంచి మొదలుకొని అభ్యర్థుల తనిఖీ వరకు అన్ని వ్యవస్థలు సజావుగా పనిచేస్తున్నాయో లేదో చూసేందుకు ముందస్తుగా ఈ మాక్ డ్రిల్‌ను నిర్వహిస్తున్నారు. ఇందుకోసం పకడ్బందీ ఏర్పాట్లు చేస్తుండటం విశేషం. దేశవ్యాప్తంగా 551 నగరాలు, విదేశాల్లోని 14 నగరాల్లో పెన్ అండ్ పేపర్ మోడ్‌లో నీట్ రీ ఎగ్జామ్ నిర్వహించనున్నారు. ఈ పరీక్షకు 22.79 లక్షల మందికిపైగా అభ్యర్థులు హాజరుకానున్నారు. మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5.15 గంటల వరకు నీట్ టెస్ట్ జరగనుంది. దివ్యాంగ అభ్యర్థులకు అదనంగా సమయం కేటాయిస్తారు. వారికి సాయంత్రం 6.20 గంటల వరకు అవకాశం ఉంటుంది. నీట్ రీ ఎగ్జామ్ నేపథ్యంలో జిల్లా యంత్రాంగం సహా పోలీసులు, ప్రత్యేక భద్రతా బృందాలు, పరీక్ష నిర్వాహకులతో కలిపి మొత్తం 2 లక్షల మందికిపైగా సిబ్బందిని మోహరించినట్లు ఎన్‌టీఏ తెలిపింది. గతంలో నీట్ ఎగ్జామ్‌కు సంబంధించి ఆరోపణలు రాగా ఈసారి ఎన్‌టీఏ మరింత కఠినమైన భద్రతా ప్రమాణాలు అమలు చేస్తోంది. ఇక్కడ జీఎస్టీ ట్రాకింగ్ ఉన్న వాహనాల్లో ప్రశ్నపత్రాల రవాణా, పోలీస్ ఎస్కార్ట్‌లతో భద్రత, అన్ని కేంద్రాల్లోనూ సీసీటీవీ నిఘా వ్యవస్థ, ఢిల్లీలోని సెంట్రల్ కంట్రోల్ రూం నుంచి పరీక్షా కేంద్రాల్లోని సీసీటీవీ కెమెరాల్ని రియల్ టైమ్ మానిటరింగ్ చేయనున్నారు. దీని వల్ల ప్రతి టెస్ట్ సెంటర్‌ను అధికారులు లైవ్‌లో పర్యవేక్షించే వీలుంటుంది. ఆధార్ ఆధారిత బయోమెట్రిక్ ధ్రువీకరణ, హై సెన్సిటివిటీ మెటల్ డిటెక్టర్లతో తనిఖీలు నిర్వహించనున్నారు. ఒకవేళ వేలిముద్రలు సరిగా పడకపోయినా, సాంకేతిక సమస్యలు లేదా యూఐడీఏఐ కనెక్టివిటీ లోపాలతో బయోమెట్రిక్ వెరిఫికేషన్ జరగకపోయినా విద్యార్థుల్ని పరీక్షకు అనుమతిస్తామని ఎన్‌టీఏ స్పష్టం చేసింది. అలాంటి విద్యార్థులు సెంటర్ సూపరింటెండెంట్ ముందు రిట్టెన్ అండర్ టేకింగ్‌పై (లిఖితపూర్వక హామీ పత్రం) సంతకం చేసి, మాన్యువల్ ఐడెంటిటీ వెరిఫికేషన్ (ఇతర గుర్తింపు కార్డు) అనంతరం పరీక్ష రాయొచ్చు. విద్యార్థుల్ని పరీక్ష కేంద్రాలకు ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 1.30 గంటలలోపు చేరుకోవాలని సూచించారు అధికారులు. ఆ తర్వాత అసలు ప్రవేశం ఉండదని స్పష్టం చేశారు. ఇక విద్యార్థులు తప్పనిసరిగా పరీక్ష కేంద్రాలకు అడ్మిట్ కార్డ్ ప్రింట్ కాపీ, రెండు పాస్ పోర్ట్ సైజ్ ఫొటోలు, ఒరిజినల్ ఫొటో ఐడీ తీసుకెళ్లాలి. పరీక్ష కేంద్రంలోకి విద్యార్థులు ట్రాన్స్‌పరెంట్ వాటర్ బాటిల్ తీసుకెళ్లొచ్చు.

## పశ్చిమాసియాలో మరోసారి
# ఉద్రిక్త పరిస్థితులు

మొదటిపేజీ తరువాయి..

అమెరికా-ఇరాన్ మధ్య జెనీవాలో శుక్రవారం జరగాల్సిన చర్చలు వాయిదాపడినట్లుగా భావిస్తున్నారు. ఫలితంగా పశ్చిమాసియాలో మరోసారి ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. "హిజ్బుల్లా ఉగ్రవాద సంస్థ కాల్పుల విరమణను పదేపదే ఉల్లంఘిస్తోంది. ముఖ్యంగా ఐడీఎఫ్ దళాలకు వ్యతిరేకంగా ఉగ్రవాద కుట్రలను అమలు చేస్తున్నందుకు ప్రతిస్పందనగా బెకా లోయలోని హిజ్బుల్లా ఉగ్రవాద సంస్థ మౌలిక సదుపాయాలపై వైమానిక దళం దాడి చేసింది." అని ఇజ్రాయెల్ వైమానిక దళం తెలిపింది. దక్షిణ లెబనాన్‌లో జరిగిన ఒక అనుమానిత డ్రోన్ దాడిలో ఐడీఎఫ్ ట్యాంక్ బెటాలియన్ కమాండర్‌తో పాటు మరో ముగ్గురు సైనికులు మరణించారని హిజ్బుల్లా కాల్పుల విరమణను ఉల్లంఘించిందని ఇజ్రాయెల్ దళాలు ఆరోపిస్తున్నాయి. మరణించిన అధికారిని లెఫ్టినెంట్ కల్నల్ డోర్ గెడాలియా బెన్ సిమోన్ (32)గా గుర్తించారు. అంతకుముందు గురువారం రాత్రి జరిగిన మరో హిజ్బుల్లా దాడిలో ఐదుగురు సైనికులు గాయపడ్డారని, వారిలో ఒకరి పరిస్థితి విషమంగా ఉందని పేర్కొంది. మరోవైపు ఈ దాడులపై ఇజ్రాయెల్ జాతీయ భద్రతా మంత్రి ఇటామర్ బెన్ గ్విర్ స్పందించారు. లెబనాన్ మొత్తం తగలబడిపోవాలని వ్యాఖ్యానించారు. తాము సంయమనంతో గెలవలేమని, ఇదే విషయాన్ని ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహుకు తెలిపామని చెప్పారు. "ఇజ్రాయెల్ తల్లి ప్రతి కన్నీటికి, వెయ్యి మంది లెబనాన్ తల్లులు ఏడవాలి. లెబనాన్ అంతా తగలపడిపోవాలి! అమెరికన్ల పట్ల గౌరవంతో మా పౌరుల భద్రతను వదులుకోలేదని స్పష్టం చేయాలి." అని అన్నారు. అమెరికా- ఇరాన్ మధ్య కుదిరిన శాంతి ఒప్పందంలో లెబనాన్ అంశాన్ని కూడా చేర్చింది. లెబనాన్‌లో ఇజ్రాయెల్ సైనిక ఆపరేషన్లను తక్షణమే ముగించి ఆ ప్రాంతాన్ని వీడాలని ఒప్పందంలో ప్రస్తావించారు. అయితే, దీన్ని ఇజ్రాయెల్ ముందునుంచీ తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. హెజ్‌బొల్లా నుంచి తమకు పొంచి ఉన్న ముప్పు పూర్తిగా తొలగిపోయేంతవరకు దక్షిణ లెబనాన్ నుంచి వెనక్కి వెళ్లబోమని ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు ఇప్పటికే తేల్చి చెప్పారు. సరిహద్దు నుంచి 10 కిలోమీటర్ల వరకూ ఆక్రమించుకున్న ప్రాంతం నుంచి వైదొలగబోమని స్పష్టం చేశారు. ఈ ప్రకటన చేసిన కొద్ది గంటలకే ఇజ్రాయెల్ దళాలు దాడులను ముమ్మరం చేయడంతో మళ్లీ ఉద్రిక్తతలు రాజుకున్నాయి. అయితే, ఈ పరిణామాలపై ఇరాన్, అమెరికా ఇంకా స్పందించలేదు.

## సింగరేణి సమస్యలు పరిష్కరించాలి

పెద్దపల్లి,జూన్19(ప్రజాజ్యోతి): 'బాయి బాట' కార్యక్రమం చేపడితే రాజకీయంగా తమను అడ్డుకోవాలని మంత్రి శ్రీధర్‌బాబు పోలీసులను ఏర్పాటు చేశారని తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కవిత ఆరోపించారు. ఎంత అడ్డుకుంటే అంత బలంగా ముందుకు సాగుతామన్నారు. బాయిబాట కార్యక్రమంలో భాగంగా పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం అడ్రియాల లాంగ్‌వాల్ ప్రాజెక్టును కవిత సందర్శించారు. కార్మికులతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. అడ్రియాల లాంగ్‌వాల్ ప్రాజెక్టులో ఉద్యోగులకు సౌకర్యాలు, సరైన యంత్రాలు, పనిముట్లు ఏర్పాటు చేయాలని కోరారు. సింగరేణి కార్మికులకు ఎన్నికల్లో కాంగ్రెస్‌పార్టీ ఇచ్చిన హామీలన్నీ వెంటనే నెరవేర్చాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సింగరేణిలో క్వాలిటీ యంత్రాలు లేవు.. వారి భద్రతను కాంగ్రెస్ ప్రభుత్వం



పట్టించుకోవడం లేదని కల్వకుంట్ల కవిత అన్నారు. సింగరేణి కార్మికుల సమస్యలు, స్థానిక మంత్రి శ్రీధర్ బాబు వైఖరిని ఎండగడుతూ ఆమె వ్యాఖ్యలు చేశారు. అదే సమయంలో మాజీ మంత్రి తన్నీరు హరీశ్ రావుపై ఆమె చేసిన వ్యాఖ్యలు అందరినీ ఆశ్చర్యానికి గురిచేస్తున్నాయి. సింగరేణి కార్మికుల క్షేమమే తమకు ముఖ్యమని స్పష్టం చేసిన కవిత.. ప్రస్తుతం సింగరేణిలో కార్మికులకు కనీస నాణ్యత కలిగిన యంత్రాలు అందుబాటులో లేవని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రాణాలను పణంగా పెట్టి పనిచేసే బొగ్గు గని కార్మికుల భద్రతను ప్రస్తుత ప్రభుత్వం గాలికొదిలేసిందని మండిపడ్డారు. ఎన్నికల సమయంలో సింగరేణి కార్మికులకు ఇచ్చిన ప్రతి హామీని కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేశారు. సీఎం రేవంత్ రెడ్డిని హరీష్ రావే కాపాడుతున్నారు సంచలన వ్యాఖ్యలు చేశారు. అంతేకాదు.. స్థానిక మంత్రి శ్రీధర్ బాబు వైఖరిని తీవ్రంగా తప్పుబట్టారు. తాము సింగరేణి ప్రాంతాల్లో పర్యటిస్తుంటే మంత్రి శ్రీధర్ బాబు కావాలనే తమ పర్యటనలను అడ్డుకుంటున్నారని ఆరోపించారు. కార్మికుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లకుండా అడ్డుకుంటూ, ఈ వ్యవహారం ద్వారా శ్రీధర్ బాబు రాజకీయంగా లబ్ధి పొందాలని చూస్తున్నారని విమర్శించారు.

## హైదరాబాద్‌లో జనసేన పార్టీ కార్యాలయం

మొదటిపేజీ తరువాయి..

ఆవిష్కరించి కార్యాలయంలోకి అడుగుపెట్టారు. ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం తెలంగాణ తల్లి చిత్రపటానికి నమస్కరించి, రాష్ట్ర నాయకులతో ముచ్చటించారు. రాబోయే గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (ఉఊఓఅ) ఎన్నికల్లో జనసేన పార్టీ బరిలోకి దిగుతుందని పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఇప్పటికే స్పష్టం చేశారు. ఒంటరిగానైనా సరే జీహెచ్ఎంసీ ఎన్నికల్లో పోటీ చేస్తామని, క్షేత్రస్థాయిలో పార్టీకి బలం పెంచేందుకు త్వరలోనే తానే స్వయంగా తెలంగాణవ్యాప్తంగా పర్యటిస్తానని ఆయన ప్రకటించారు. ఈ క్రమంలోనే గ్రేటర్ ఎన్నికలను ఒక సవాల్‌గా తీసుకుని క్యాడర్‌ను సమాయత్తం చేసేందుకు ఈ నూతన కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఆంధ్రప్రదేశ్ కూటమి ప్రభుత్వంలో కీలక భాగస్వామిగా మారిన జనసేన పార్టీ.. తెలంగాణపై తన రాజకీయ దృష్టిని కేంద్రీకరించింది. రాష్ట్రంలో పార్టీ విస్తరణ, సంస్థాగత బలోపేతమే లక్ష్యంగా సరికొత్త వ్యూహాలతో దూకుడు పెంచింది. హైదరాబాద్‌లో ఇప్పటికే జనసేన పార్టీకి కార్యాలయం ఉన్నప్పటికీ.. తెలంగాణలో పార్టీ ఉనికిని మరింత బలంగా చాటేందుకు ఈ కొత్త ఆఫీస్‌ను అందుబాటులోకి తెచ్చారు. రాష్ట్రంలో పార్టీ చేరికలను ప్రోత్సహించేందుకు వీలుగా త్వరలోనే ఒక ప్రత్యేక 'జాయినింగ్స్ కమిటీ'ని కూడా ఏర్పాటు చేయనున్నారు. ఈ కార్యాలయం కేంద్రంగానే తెలంగాణలో సంస్థాగత నిర్మాణం, కమిటీల ఏర్పాటు, ఇతర రాజకీయ వ్యూహాలపై జనసేన నాయకత్వం దృష్టి సారించనుంది.ఇటీవలి కాలంలో పవన్ కళ్యాణ్ హైదరాబాద్‌లో ప్రెస్‌మీట్ పెట్టడం, ఢిల్లీ వేదికగా జరిగిన 'సేన ప్రస్థానం' కార్యక్రమంలో తెలంగాణ రాజకీయాల గురించి ప్రస్తావించడం, అలాగే హనుమకొండలో తన అభిమాని నిరంజన్‌ను కలవడం వంటి వరుస పరిణామాలు జనసైనికుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపాయి. ఆంధ్రప్రదేశ్‌లో సాధించిన విజయ ఉత్సాహంతో తెలంగాణలోనూ జనసేనను ఒక బలమైన ప్రత్యామ్నాయ శక్తిగా నిలబెట్టాలని పవన్ భావిస్తున్నారు.

## భూధార్ సర్వేను పకడ్బందీగా నిర్వహించాలి

- రాష్ట్ర రెవెన్యూ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ లోకేష్ కుమార్





**నిర్మల్ జిల్లా ప్రతినిధి, జూన్ 19, (ప్రజాజ్యోతి) :** భూధార్ సర్వేను పకడ్బందీగా నిర్వహించి, భూ సంబంధిత దరఖాస్తుల పరిష్కారంలో జాప్యం లేకుండా చర్యలు చేపట్టాలని రాష్ట్ర రెవెన్యూ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ లోకేష్ కుమార్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం హైదరాబాద్ నుంచి జిల్లాల కలెక్టర్లు, అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన ఆయన, జిల్లాల్లో భూధార్ సర్వే చేపట్టేందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని, సర్వేయర్లను ఈ ప్రక్రియలో భాగస్వామ్యం చేయాలని సూచించారు. పెండింగ్‌లో ఉన్న సాదాబైనామా దరఖాస్తులను తక్షణమే పరిష్కరించాలని, అలాగే భూభారతి దరఖాస్తులను నిర్ణీత 60 రోజుల గడువులోగా పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కలెక్టరేట్ సమావేశ మందిరం నుంచి వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా పాల్గొన్నారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, భూధార్ సర్వే నిర్వహణకు అధికారులు సమన్వయంతో చర్యలు చేపట్టాలని, సాదాబైనామా దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని, భూభారతి దరఖాస్తుల పరిష్కారంలో ఎలాంటి ఆలస్యం జరగకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, డీఆర్వో రాథోడ్ రమేష్, ఏడి ల్యాండ్ సర్వేయర్ నరసింహమూర్తి, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఆసిఫాబాద్లో ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

- ప్రజాస్వామ్య పరిరక్షణలో రాహుల్ గాంధీ పాత్ర ప్రశంసనీయం
- కాంగ్రెస్ శ్రేణుల ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు
- భారత్ జోడో యాత్రతో దేశ ప్రజలను ఏకం చేసిన నేత: శామ్ నాయక్
- రాహుల్ గాంధీ అడుగుజాడల్లో నడుద్దాం: కాంగ్రెస్ నాయకులు



**ఆసిఫాబాద్ జూన్ 20 ప్రజా జ్యోతి :** కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను శుక్రవారం ఆసిఫాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఆసిఫాబాద్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి అజ్మీరా శామ్ నాయక్, డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క కేక్ కట్ చేసి రాహుల్ గాంధీకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో ప్రేమ, సౌభ్రాతృత్వం, సామాజిక న్యాయం, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం రాహుల్ గాంధీ నిరంతరం కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. భారత్ జోడో యాత్ర ద్వారా దేశ ప్రజలను ఏకం చేస్తూ యువత, రైతులు, కార్మికులు, మహిళల సమస్యలను జాతీయ స్థాయిలో ప్రస్తావించారని కొనియాడారు. ప్రజల మధ్యకు వెళ్లి వారి సమస్యలను తెలుసుకుంటూ ప్రజానాయకుడిగా ప్రత్యేక గుర్తింపు పొందారని అన్నారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అనిల్‌కుమార్, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ ఇరుకుల మంగ, వైస్ చైర్మన్ గాజుల రవీందర్, డీసీసీ ఉపాధ్యక్షుడు తరుఖ్, నాయకులు గాద వేణి మల్లేష్, సోమయ్య, నాంపెల్లి శంకర్, అబ్దుల్లా భాయ్, జాడి వినోద్, మారుతి పటేల్, విశ్వనాథ్, జక్కన్న, దీపక్ తదితరులు పాల్గొన్నారు.

## సికిల్ సెల్ వ్యాధి అంటువ్యాధి కాదని, తల్లిదండ్రుల నుంచి పిల్లలకు వారసత్వంగా సంక్రమించే వ్యాధి మాత్రమే

- ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ సుధాకర్ నాయక్, ఆసుపత్రి ఆర్ఎంఓ డాక్టర్ శ్రీధర్
- మంచిర్యాల పట్టణంలో ప్రపంచ సికిల్ సెల్ దినోత్సవం సందర్భంగా భారీ అవగాహన ర్యాలీ





**మంచిర్యాల, 19, జూన్ (ప్రజాజ్యోతి) :**
ప్రపంచ సికిల్ సెల్ అవగాహన దినోత్సవం సందర్భంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైద్య ఆరోగ్యశాఖ ఆదేశాల మేరకు సికిల్ సెల్ వంశపారంపర్య పరీక్షలపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రత్యేక అవగాహన ర్యాలీ, అవగాహన కార్యక్రమంను నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ సుధాకర్ నాయక్, ఆసుపత్రి ఆర్ఎంఓ డాక్టర్ శ్రీధర్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు, వైద్య సిబ్బంది, విద్యార్థులు, సికిల్ సెల్ మరియు థలసేమియా వెల్ఫేర్ సొసైటీ సభ్యులు, ప్రజాప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం జూన్ 19న ప్రపంచ సికిల్ సెల్ అవగాహన దినోత్సవాన్ని నిర్వహించడం ద్వారా ప్రజల్లో సికిల్ సెల్ అనీమియా అనే వంశపారంపర్య రక్త వ్యాధిపై అవగాహన పెంపొందించడం, ముందస్తు పరీక్షల ప్రాధాన్యతను తెలియజేయడం, అపోహలను తొలగించడం ప్రధాన ఉద్దేశ్యమని తెలిపారు. సికిల్ సెల్ అనీమియా అనేది జన్యుపరంగా వచ్చే రక్త సంబంధిత వ్యాధి అని, ఇందులో ఎర్ర రక్త కణాలు సాధారణ ఆకారంలో కాకుండా కొడవలి ఆకారంలోకి మారడం వల్ల శరీరానికి తగినంత ఆక్సిజన్ అందక అనేక ఆరోగ్య సమస్యలు ఎదురవుతాయని వివరించారు. ఈ వ్యాధి అంటువ్యాధి కాదని, తల్లిదండ్రుల నుంచి పిల్లలకు వారసత్వంగా సంక్రమించే వ్యాధి మాత్రమేనని తెలిపారు. వివాహానికి ముందు సికిల్ సెల్ స్క్రీనింగ్ పరీక్షలు చేయించుకోవడం, ఇద్దరూ క్యారియర్లు అయితే జన్యుపరమైన సలహాలు తీసుకోవడం ద్వారా భావితరాల్లో ఈ వ్యాధి వచ్చే అవకాశాన్ని తగ్గించవచ్చని సూచించారు. అలాగే సికిల్ సెల్ వ్యాధి లక్షణాలైన తరచూ రక్తహీనత, ఎముకలు మరియు కీళ్ల నొప్పులు, అలసట, చేతులు కాళ్లు వాపు, తరచూ జ్వరాలు, ఎదుగుదల ఆలస్యం వంటి సమస్యలను వివరించారు. సమయానికి నిర్ధారణ మరియు సరైన చికిత్సతో సాధారణ జీవితం గడపవచ్చని తెలిపారు . సందర్భంగా ప్రజలకు వివాహానికి ముందు పరీక్షలు చేయించుకోవడం, గర్భిణులు ప్రభుత్వ ఆసుపత్రుల్లో క్రమం తప్పకుండా పరీక్షలు చేయించుకోవడం, పుట్టిన శిశువులకు అవసరమైన స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించడం, వైద్యుల సూచనలు పాటించడం అవసరమని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్, అల్లాడి శ్రీనివాస్, శ్రీ నామదేవ్, కాకినాడ వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, పుట్ట సత్తయ్యతో పాటు పలువురు వైద్యులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు. జిల్లాలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో కూడా సికిల్ సెల్‌పై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజలకు వ్యాధి నివారణ చర్యలు, ముందస్తు పరీక్షల ప్రాముఖ్యతపై అవగాహన కల్పిస్తున్నట్లు అధికారులు తెలిపారు.

"తెలుసుకుందాం -- పరీక్షించుకుందాం -- నివారిద్దాం", "సికిల్ సెల్‌పై అవగాహనే ఆరోగ్యవంతమైన భావితరాలకు తొలి అడుగు" అనే నినాదాలతో కార్యక్రమం కొనసాగింది. అలాగే ఈ కార్యక్రమంలో సికిల్ సెల్ కలిసిమియా జిల్లా కార్యవర్గ సభ్యులు కాసర్ల శ్రీనివాస్, థలసేమియా వెల్ఫేర్ సొసైటీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, చుంచు శంకర వర్మ జిల్లా అధ్యక్షుడు, అవినాష్ జిల్లా ప్రధాన కార్యదర్శి, బొజ్జ వెంకటయ్య ఆర్గనైజింగ్ సెక్రటరీ, పెరుగు పోషణ జాయింట్ సెక్రటరీ, కార్యవర్గ సభ్యులు పెరుగు సుమలత, వెంకటస్వామి, అక్కపెల్లి లక్ష్మి, గాండ్ల స్వాతి, దుర్గం ప్రవీణ్ మరియు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా చైర్మన్ కంకణాల భాస్కర్ రెడ్డి పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య, వసతుల కల్పనే లక్ష్యం

- దిలవార్‌పూర్ కేజీబీవీలో ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్
- విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం - మెనూ ప్రకారం భోజనం అందించాలని ఆదేశం









**నిర్మల్ జిల్లా ప్రతినిధి, జూన్ 19, (ప్రజాజ్యోతి) :** ప్రభుత్వ విద్యాసంస్థల్లో చదువుతున్న విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మౌలిక సదుపాయాలను మెరుగ్గా అందించడమే ప్రభుత్వ లక్ష్యమని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అన్నారు. శుక్రవారం దిలవార్‌పూర్ మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం (కేజీబీవీ)ను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వసతి గృహంలో విద్యార్థులకు అందుతున్న వసతులు, సౌకర్యాలను పరిశీలించి, పాఠశాల హాజరు పట్టికను తనిఖీ చేశారు. ఉపాధ్యాయులు, సిబ్బంది సంఖ్యకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం తరగతి గదులను సందర్శించి విద్యార్థులతో ముచ్చటించారు. పలు సబ్జెక్టులపై ప్రశ్నలు అడిగి వారి విద్యా నైపుణ్యాలను పరీక్షించారు. పుస్తక జ్ఞానంతో పాటు సామాజిక అంశాలపై అవగాహన పెంపొందించుకోవాలని, ప్రతి విషయాన్ని శ్రద్ధగా నేర్చుకోవాలని విద్యార్థులకు సూచించారు.

వసతి గృహంలోని స్టోర్ రూమ్‌ను పరిశీలించిన కలెక్టర్, నిల్వ ఉంచిన కూరగాయలు, వంట సరుకుల నాణ్యతను తనిఖీ చేశారు. సరుకులు వచ్చిన వెంటనే వాటి నాణ్యతను పరిశీలించి, నాణ్యమైన సరుకులను మాత్రమే వినియోగించాలని సంబంధిత సిబ్బందిని ఆదేశించారు. ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారమే ప్రతిరోజూ రుచికరమైన, పోషకాహార భోజనాన్ని విద్యార్థులకు అందించాలని సూచించారు.

తనిఖీలో భాగంగా విద్యార్థులతో కలిసి కలెక్టర్ మధ్యాహ్న భోజనం చేశారు. భోజనం రుచి, నాణ్యతపై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో ఏవైనా సమస్యలు ఎదురైతే వెంటనే ఉపాధ్యాయుల దృష్టికి తీసుకురావాలని విద్యార్థులకు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి భోజన్న, మండల ప్రత్యేక అధికారి (డిఆర్‌ఓ) రాథోడ్ రమేష్, తహసీల్దార్ ఎజాజ్ అహ్మద్, అధికారులు, ఉపాధ్యాయులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## వ్యసనాలతో బంగారు భవిష్యత్తును పాడు చేసుకోవద్దు





- ఐసిపిఎస్ సోషల్ వర్కర్ రవికాంత్

**నేరడిగొండ జూన్ 19 ( ప్రజాజ్యోతి) :** మండల పరిధిలోని వాంకిడి గ్రామంలో గల ప్రాథమిక ఉన్నత పాఠశాల ఆవరణలో 'నషా ముక్తి భారత్' కార్యక్రమంలో భాగంగా గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులకు, పాఠశాల విద్యార్థులకు మత్తు పదార్థాల వల్ల జరిగే అనర్థాలపై విస్తృత అవగాహన కల్పించారు. ఈ సభలో పంచాయతీ కార్యదర్శి రాఘవేంద్రరావు మాట్లాడుతూ..

గ్రామంలో మత్తు పదార్థాల విక్రయాల పట్ల ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని కోరారు. మత్తు పదార్థాల అమ్మకాలను పూర్తిగా నిషేధించాలని, గంజాయి లాంటి పదార్థాలను విక్రయించడం, సేవించడం చట్టరీత్యా నేరమని హెచ్చరించారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు వివేకానంద కుమార్ మాట్లాడుతూ..

విద్యార్థులు చిన్న వయసులోనే మత్తు పదార్థాలకు అలవాటు పడి తమ బంగారు భవిష్యత్తును పాడుచేసుకోవద్దని హితవు పలికారు. విద్యార్థులంతా కష్టపడి చదువుకొని ఉన్నత స్థానాలకు చేరుకోవాలని, ఇలాంటి వ్యసనాలకు, పానీయాలకు దూరంగా ఉండాలని పిలుపునిచ్చారు.

ఐసిపిఎస్ సోషల్ వర్కర్ రవికాంత్ మాట్లాడుతూ.. నిబంధనల ప్రకారం పాఠశాలలకు 200 మీటర్ల పరిధిలో ఎలాంటి మత్తు పదార్థాల దుకాణాలు ఉండరాదని స్పష్టం చేశారు. వ్యసనాల వల్ల ఎన్నో కుటుంబాలు విచ్ఛిన్నమవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. మత్తు వల్ల వచ్చే ఆరోగ్య సమస్యలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని, వాంకిడిని మత్తు రహిత గ్రామంగా తీర్చిదిద్దేందుకు అందరూ సహకరించాలని కోరారు. కార్క్రమంలో భాగంగా మత్తు పదార్థాలకు దూరంగా ఉంటామంటూ విద్యార్థులు, గ్రామస్తులతో కలిసి ప్రతిజ్ఞ చేయించారు. ఈ అవగాహన సదస్సులో సర్పంచ్ జ్యోతి భోజన, మాజీ సర్పంచ్ రాజు, అంగన్‌వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు, గ్రామ పెద్దలు, యువకులు, గ్రామస్తులు మరియు పాఠశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఐఆర్ ప్రక్రియను పకడ్బందీగా చేపట్టాలి








- రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి సుదర్శన్ రెడ్డి

**నిర్మల్ జిల్లా ప్రతినిధి, జూన్ 19, (ప్రజాజ్యోతి) :** స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలని రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి సుదర్శన్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఎస్ఐఆర్ ప్రక్రియ నిర్వహణపై రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి సుదర్శన్ రెడ్డి, అన్ని జిల్లాల కలెక్టర్లు, అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమావేశం నిర్వహించారు. ఈ వీసీ లో భాగంగా ఆయన మాట్లాడుతూ, అన్ని జిల్లాలలో ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగంగా ఎన్యూమరేషన్ ఫారంల పంపిణీ, తిరిగి స్వీకరణ, తదితర అంశాలను పకడ్బందీగా చేపట్టాలన్నారు. బూత్ లెవెల్ అధికారులకు తప్పనిసరిగా అన్ని అంశాలపై అవగాహన ముఖ్యమన్నారు. జిల్లాల వారిగా ఎస్ఐఆర్ ప్రక్రియ నిర్వహణకు చేపట్టిన చర్యలు, రాజకీయ పార్టీల ప్రతినిధుల సమావేశాల వివరాలు కలెక్టర్ల ద్వారా తెలుసుకున్నారు. ప్రక్రియను మొత్తం కలెక్టర్లు, ఉన్నతాధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షించాలని తెలిపారు. ఈ వీసీలో భాగంగా జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా మాట్లాడుతూ, ఎస్ఐఆర్ ప్రక్రియను మొత్తం పకడ్బందీగా నిర్వహిస్తామన్నారు. ఇప్పటికే ప్రక్రియకు సంబంధించి వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించినట్లు వివరించారు. ఎస్ఐఆర్ ప్రక్రియను నిరంతరం క్షేత్రస్థాయిలో పర్యవేక్షిస్తామని వివరించారు. ఈ వీసీలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, డిఆర్‌ఓ రాథోడ్ రమేష్, ఆర్డీఓ దేవీదాస్, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు స్వాతి, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## రాహుల్ గాంధీ దేశంలో సామాజిక న్యాయం, యువత అభివృద్ధి, ప్రజాస్వామ్య విలువల పరిరక్షణ కోసం నిరంతరం కృషి చేస్తున్నారు

కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు





**మంచిర్యాల, 19, జూన్ (ప్రజాజ్యోతి) :** కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ జన్మదినాన్ని పురస్కరించుకుని మంచిర్యాల నియోజకవర్గంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. మంచిర్యాల శాసన సభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు, మాజీ జిల్లా అధ్యక్షురాలు శ్రీమతి సురేఖమ్మల ఆదేశాల మేరకు మంచిర్యాల ఎమ్మెల్యే నివాసంలో మంచిర్యాల మున్సిపల్ కార్పొరే షన్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కార్యక్రమంను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు కేక్ కట్ చేసి రాహుల్ గాంధీకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, రాహుల్ గాంధీ దేశంలో సామాజిక న్యాయం, యువత అభివృద్ధి, ప్రజాస్వామ్య విలు వల పరిరక్షణ కోసం నిరంతరం కృషి చేస్తున్న నాయకుడని పేర్కొన్నారు. ప్రజల సమస్యలపై ఎల్లప్పుడూ స్పందిస్తూ, దేశ అభివృద్ధి కోసం అంకితభావంతో పనిచేస్తున్నారని కొనియాడారు. దేశ ప్రజల సంక్షేమం, యువతకు మెరుగైన అవకాశాలు కల్పించడం, ప్రజా సమస్యల పరిష్కారమే తన లక్ష్యమని రాహుల్ గాంధీ ఎప్పటికప్పుడు చెబుతున్న సందేశాన్ని నాయకులు ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో దేవాపూర్ ఆదాని సిమెంట్ కంపెనీ యూనియన్ అధ్యక్షులు కొక్కిరాల సత్యపాల్ రావు, మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ ధర్ని మధుకర్, మంచిర్యాల నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తూముల నరేష్, కార్పొరేటర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళా నాయకులు, ఎన్ఎస్‌యూఐ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్‌పై నస్పూర్ మండల అవగాహన సదస్సు

**మంచిర్యాల, 19, జూన్ (ప్రజాజ్యోతి) :** సింగరేణి గెస్ట్ హౌస్‌లోని కాన్ఫరెన్స్ హాల్లో నస్పూర్ మండల పరిధిలో ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ (స్పెషల్ ఇంటెన్సివ్ రెవిజన్-ఎస్ఐఆర్)పై అవగాహన సదస్సును శుక్రవారం నిర్వహించారు. నస్పూర్ మండల తహసీల్దార్ సంఘర్ష సంతోష్ కుమార్ గారి అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మేయర్ శ్రీ ధరణి మధుకర్ గారు, మంచిర్యాల నియోజకవర్గ మాస్టర్ ట్రైనర్ మరియు నాయబ్ తహసీల్దార్ గడియారం శ్రీహరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయబ్ తహసీల్దార్ గడియారం శ్రీహరి మండల పరిధిలోని బీఎల్ఓలు, బీఎల్ఏలు మరియు సూపర్వైజర్లకు ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమాన్ని ఎలా సమర్థవంతంగా నిర్వహించాలో అవగాహన కల్పించారు. జూన్ 25 నుంచి జూలై 24 వరకు ప్రతి బీఎల్ఓ ఇంటింటికి వెళ్లి ఓటరు వివరాలను పరిశీలించి, ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమాన్ని 100 శాతం పూర్తి చేయాలని సూచించారు.





అలాగే, ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమానికి సంబంధించిన కిట్ బ్యాగులను తహసీల్దార్ సంఘర్ష సంతోష్ కుమార్ గారి చేతుల మీదుగా బీఎల్ఓలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయబ్ తహసీల్దార్ హరిత, గిర్దవర్ ప్రశాంత్ చందర్, ఎన్నికల విభాగ సీనియర్ సహాయకులు సంజీవ్, మండల పరిధిలోని బీఎల్ఓలు, బీఎల్ఏలు, సూపర్వైజర్లు మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.

## సోనాల మండల కేంద్రంలో రాహుల్ గాంధీ పుట్టినరోజు వేడుకలు



**సోనాల, జూన్ 19 (ప్రజాజ్యోతి) :** సోనాల మండలం లోని స్థానిక కొమురం భీం చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా రాహుల్ గాంధీ పుట్టినరోజు వేడుకలు నిర్వ హించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాయకులు మాట్లాడుతూ... భారత్ జోడో యాత్ర ద్వారా, జై బాబు, జై భీమ్, జై సవిధాన్... నినాదంతో కోట్లాదిమందిని ఏకం చేసి భారతదేశ ఐక్యతను ప్రపంచానికి చాటిన మహా వ్యక్తి, కాబోయే ప్రధాని అని, గొప్ప మనసున్న వ్యక్తి అని, ఈ సందర్భం గుర్తు చేశారు.

ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ డిసిసి కార్యదర్శి లోలపు పోశెట్టి, సోనాల మండల కన్వీనర్ గాజుల పోతన్న, బోథ్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు గుడాల అనిష్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు మునేశ్వర్ సోమన్న, జుంగల భోజన్న, సీనియర్ నాయకులు బాశెట్టి సుదర్శన్, కేసిరే పోతన్న, అమృత్ రావు పాటిల్, షేక్ మహిముద్, భీంరావు పాటిల్, శ్రీనివాస్, చంద్రకాంత్, శ్రీనివాస్, రాజేశ్వర్, పరశురాం, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## నేరడిగొండలో ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు



**నేరడిగొండ, జూన్ 19 (ప్రజాజ్యోతి):** నేరడిగొండ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను మండల కాంగ్రెస్ శ్రేణులు శుక్రవారం అత్యంత ఘనంగా నిర్వహించాయి. ఈ సందర్భంగా మండల కేంద్రంలో నాయకులు, కార్యకర్తలు కేక్ కట్ చేసి ఒకరికొకరు మిఠాయిలు తినిపించుకుంటూ రాహుల్ గాంధీకి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. దేశ ప్రజల కోసం, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం రాహుల్ గాంధీ చేస్తున్న పోరాటం అభినందనీయమని ఈ సందర్భంగా నాయకులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల కన్వీనర్ ఏలేటి రాజశేఖర్ రెడ్డి, ఆదిలాబాద్ జిల్లా జనరల్ సెక్రెటరీ వసంత్, జిల్లా సెక్రెటరీ అగ్గు రమేష్, రాథోడ్ వసంత్, కుమారి గ్రామ మాజీ ఉపసర్పంచ్ నరేష్ రెడ్డి, కాంగ్రెస్ ముఖ్య నాయకులు రామ్ లక్ష్మణ్ గౌడ్, చంద్రశేఖర్, అంజయ్య, నారాయణ రెడ్డి, యువ నాయకుడు మనోజ్ మరియు పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## ఘనంగా రాహుల్ గాంధీ బర్త్డే వేడుకలు



**రామకృష్ణాపూర్,జూన్ 19 (ప్రజాజ్యోతి):** రామకృష్ణాపూర్ పట్టణ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక పార్టీ కార్యాలయంలో లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ 56వ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ శ్రేణులు వృద్ధులు, వికలాంగులతో కలిసి కేక్ కట్ చేసి, వారికి పండ్లు, బిస్కట్లు పంపిణీ చేశారు. పట్టణ అధ్యక్షుడు వొడ్నాల శ్రీనివాస్ మాట్లాడుతూ, దేశంలో ప్రేమ, సామరస్యం, రాజ్యాంగ విలువల పరిరక్షణ కోసం రాహుల్ గాంధీ నిరంతరం పోరాడుతున్నారన్నారు. కేంద్ర ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలపై కాంగ్రెస్ పోరాటం కొనసాగుతుందని, రాహుల్ గాంధీని ప్రధానిగా చూడడమే కార్యకర్తల లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పల్లె రాజు, కూతురు ప్రభాకర్, గుర్రం శ్రీనివాస్, గోపతి బానేష్, కాసర్ల ప్రకాష్, మంద సృజన, మేకల సురేందర్, మాదాసు రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్యానికి మరో ముందడుగు

రాజంపేటలో కమ్యూనిటీ సోక్ పిట్ మార్కింగ్
ప్రజల సహకారంతో యు అభివృద్ధి: సర్పంచ్



**ఆసిఫాబాద్ జూన్ 20 ప్రజా జ్యోతి :**
ఆసిఫాబాద్ మండలం లోని రాజంపేట గ్రామ పంచాయతీ పరిధిలోని డీఎల్‌పీఓ కార్యాలయం వద్ద కమ్యూనిటీ సోక్ పిట్ మార్కింగ్ కార్యక్రమాన్ని బుధవారం చేపట్టారు. గ్రామంలో పారిశుద్ధ్య నిర్వహణ మెరుగు, మురుగునీటి సమస్యల నివారణే లక్ష్యంగా పనులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డీపీఓ, డీఎల్‌పీఓ, సర్పంచ్ బుర్స పోచయ్య, ఉప సర్పంచ్, పంచాయతీ కార్యదర్శి, వార్డు సభ్యుడు గులాం జావిద్, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు. గ్రామాభివృద్ధి, పారిశుద్ధ్య పరిరక్షణకు తాము కట్టుబడి ఉన్నామని, ప్రజల సహకారంతో మరిన్ని కార్యక్రమాలు చేపడతామని సర్పంచ్ ఈ సందర్భంగా తెలిపారు.

# రాహుల్ గాంధీ యువతకు ఆదర్శం

- కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

వనపర్తి, జూన్ 19 (ప్రజాజ్యోతి):
లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు, కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ భారత యువతకు ఆదర్శమని, ఆయన స్ఫూర్తితో యువత ముందుకు సాగాలని వనపర్తి డీసీసీ చీఫ్, రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ చైర్మన్ శివసేన రెడ్డి అన్నారు. శుక్రవారం రాహుల్ గాంధీ జన్మదినాన్ని పురస్కరించుకుని కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో డీసీసీ చీఫ్ శివసేన రెడ్డి అధ్యక్షతన ఘనంగా వేడుకలు నిర్వహించారు. కాంగ్రెస్ శ్రేణుల సమక్షంలో కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా శివసేన రెడ్డి మాట్లాడుతూ, దేశ ప్రజల సంక్షేమం, సామాజిక న్యాయం, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం రాహుల్ గాంధీ నిరంతరం కృషి చేస్తున్నారని అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఆయన చేపడుతున్న పోరాటాలు



యువతకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో, ప్రజా శ్రేయస్సు కోసం నిరంతరం పనిచేస్తున్న నాయకుడిగా రాహుల్ గాంధీ నిలిచారని కొనియాడారు. భావితరాల భవిష్యత్తు కోసం కృషి చేస్తున్న నాయకుడిగా ఆయనను అభివర్ణించారు. అనంతరం ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో రోగులు, వారి సహాయకులు, అభాగ్యులకు పండ్లు, బ్రెడ్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పీసీసీ డెలిగేట్ తైలం శంకర్ ప్రసాద్, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు తిరుపతయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి బ్రహ్మచారి, మున్సిపల్ చైర్‌పర్సన్ మాధవి, వైస్ చైర్మన్ మధుసూదన్, మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు కదిరే రాములు, అధికార ప్రతినిధులు కోళ్ల వెంకటేష్, శరవంద, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సహదేవ్, బి. కృష్ణ, చీర్ల జనార్ధన్ సాగర్, కౌన్సిలర్లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రెవెన్యూ సదస్సుల దరఖాస్తులు నెలాఖరులోగా పరిష్కరించాలి

- భూభారతి, సాదా బైనామా ఫైళ్లపై కలెక్టర్ సమీక్ష

వనపర్తి ప్రతినిధి, జూన్ 19 (ప్రజాజ్యోతి):
జిల్లాలో రెవెన్యూ సదస్సుల్లో ప్రజల నుంచి స్వీకరించిన ప్రతి దరఖాస్తును పెండింగ్ లేకుండా ఈ నెలాఖరులోగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్‌లో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వినోద్ కుమార్‌తో కలిసి భూభారతి పెండింగ్ దరఖాస్తులు, సాదా బైనామా దరఖాస్తుల పరిష్కారంపై అన్ని మండలాల తహసీల్దార్లు, రెవెన్యూ అధికారులతో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రెవెన్యూ సదస్సుల్లో స్వీకరించిన భూభారతి పెండింగ్ దరఖాస్తులను ఈ నెలాఖరులోగా తప్పనిసరిగా పరిష్కరించాలని ఆదేశించారు. భూభారతి పెండింగ్ ఫైళ్లను కలెక్టర్ లాగిన్‌కు పంపడంతో పాటు సంబంధిత భౌతిక (ఫిజికల్) ఫైళ్లను కూడా సమర్పించాలని సూచించారు. సాదా బైనామా




దరఖాస్తులను నిబంధనల మేరకు పరిశీలించి పరిష్కరించాలని తెలిపారు. ఆరు నెలలకు పైగా పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను ప్రథమ ప్రాధాన్యతతో పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ నెల 25వ తేదీ నుంచి ప్రారంభమయ్యే స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమంలో భాగంగా బీఎల్‌వోలకు శిక్షణ కార్యక్రమాలను వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు. 25వ తేదీ నుంచి ఎన్యుమరేషన్ ప్రారంభం కానున్న నేపథ్యంలో ముందస్తు సన్నాహక చర్యలను పూర్తి చేయాలని పేర్కొన్నారు. సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి సూర్యప్రకాశ్, ఆర్డీవో సుబ్రహ్మణ్యం, అన్ని మండలాల తహసీల్దార్లు, ఇతర రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

# మాదక ద్రవ్యాల నిర్మూలనకు యువత ముందుండాలి

- ప్రభుత్వ మెడికల్ కళాశాలలో నషా ముక్త్ సప్తాహ్ సందర్భంగా చర్చా పోటీలు

మహబూబ్‌నగర్, జూన్ 19 ( ప్రజా జ్యోతి బ్యూరో ) :
భారత ప్రభుత్వం, తెలంగాణ ప్రభుత్వం సంయుక్తంగా నిర్వహిస్తున్న "నషా ముక్త్ సప్తాహ్" కార్యక్రమంలో భాగంగా జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం ప్రభుత్వ మెడికల్ కళాశాల, మహబూబ్ నగర్‌లో మాదక ద్రవ్యాల నిర్మూలనపై చర్చా పోటీలను నిర్వహించారు. "నషా ముక్త్ భారత్ అభియాన్ – వికసిత్ భారత్ కి పహచాన్" అనే నినాదంతో జూన్ 17 నుంచి 26 వరకు ఈ కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా ప్రభుత్వ మెడికల్ కళాశాల విద్యార్థుల మధ్య మాదక ద్రవ్యాల దుష్ప్రభావాలపై చర్చా పోటీ నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా సంక్షేమ అధికారి ఎస్. జరీనా బేగం మాట్లాడుతూ విద్యార్థి దశ జీవితంలో అత్యంత కీలకమైనదని, ఈ సమయంలో సామాజిక వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండి తమ లక్ష్యాల సాధన దిశగా పయనించాలని సూచించారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. ఎ. శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థులు ఒత్తిడిని అధిగమిస్తూ చదువుపై పూర్తి దృష్టి సారించాలని సూచించారు. ఎక్సైజ్ సీఐ వీరారెడ్డి మాట్లాడుతూ మాదక ద్రవ్యాల వినియోగం, అక్రమ రవాణా వంటి నేరాలకు పాల్పడిన వారు చట్టం నుంచి తప్పించుకోలేరని హెచ్చరించారు. అసిస్టెంట్ ప్రొఫెసర్ డా. పావని మాట్లాడుతూ మాదక ద్రవ్యాలను వినియోగించడం మాత్రమే కాకుండా, వాటిని వినియోగిస్తున్న వారి గురించి అధికారులకు సమాచారం ఇవ్వకపోవడం కూడా నేరమేనని పేర్కొన్నారు. యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండి ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని అలవర్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డా. సుదాకర్, డా. ప్రియాంక, డా. జిషాన్, ఎం. నెహ్రూ, డా. అనుషా, ఎక్సైజ్ ఎస్ఐ సుష్మ, సీడీపీఓ రాధిక, జిల్లా సంక్షేమ శాఖ సిబ్బంది, ప్రభుత్వ మెడికల్ కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# అభ్యర్థులు సకాలంలో పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలి:కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

నీట్–2026 పునఃపరీక్షకు పకడ్బందీ ఏర్పాట్లు

గద్వాల జూన్ 19(ప్రజా జ్యోతి ప్రతినిధి):
ఈ నెల 21వ తేదీన నిర్వహించనున్న నీట్–2026 పునఃపరీక్షకు అన్ని ఏర్పాట్లు పూర్తిచేశామని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.గతంలో నిర్వహించిన నీట్ పరీక్షలో జరిగిన అవకతవకల నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం ఈ నెల 21న పరీక్షను తిరిగి నిర్వహిస్తున్నట్లు తెలిపారు.మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5.15 గంటల వరకు జరిగే ఈ పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని చర్యలు తీసుకున్నామని చెప్పారు.జిల్లాలో మొత్తం నాలుగు పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ వెల్లడించారు.పరీక్ష నిర్వహణ కోసం ఒక కో–ఆర్డినేటర్, నలుగురు చీఫ్ సూపరింటెండెంట్లు,నలుగురు డిప్యూటీ చీఫ్ సూపరింటెండెంట్లు, నలుగురు అబ్జర్వర్లు, 80 మంది ఇన్విజిలేటర్లను నియమించినట్లు తెలిపారు.అదేవిధంగా ప్రతి పరీక్షా కేంద్రానికి ఒక తహసీల్దార్‌ను లైజన్ అధికారిగా నియమించామని పేర్కొన్నారు.భద్రతా చర్యల్లో భాగంగా ప్రతి కేంద్రం వద్ద ఒక ఎస్సై,ఇద్దరు పురుష కానిస్టేబుళ్లు,ఇద్దరు మహిళా కానిస్టేబుళ్లను విధుల్లో నియమించినట్లు తెలిపారు.అభ్యర్థులను ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 1.30 గంటల వరకు మాత్రమే పరీక్షా కేంద్రాల్లోకి అనుమతిస్తారని,నిర్ణీత సమయం దాటిన తర్వాత ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రవేశానికి అనుమతి ఉండదని స్పష్టం చేశారు.అభ్యర్థులు హాల్ టికెట్‌తో పాటు రెండు పాస్‌పోర్ట్ సైజ్ ఫొటోలు,ఒక పోస్టుకార్డ్ సైజ్ ఫొటో తీసుకురావాలని సూచించారు.అలాగే ఆధార్ కార్డు,పాన్ కార్డు,డ్రైవింగ్ లైసెన్స్,ఓటర్ ఐడీ,పాస్‌పోర్ట్ తదితర ప్రభుత్వం గుర్తించిన ఏదైనా ఒరిజినల్ గుర్తింపు కార్డును తప్పనిసరిగా వెంట తీసుకురావాలన్నారు.దివ్యాంగ అభ్యర్థులు తమ వైకల్య ధ్రువీకరణ పత్రాలను సమర్పించాలని తెలిపారు.పరీక్ష హాల్‌లోకి ప్రవేశించే ముందు బయోమెట్రిక్ హాజరు,రిజిస్ట్రేషన్,భద్రతా తనిఖీలు నిర్వహించాల్సి ఉన్నందున అభ్యర్థులు ముందుగానే కేంద్రాలకు చేరుకోవాలని సూచించారు.మొబైల్ ఫోన్లు,డిజిటల్ వాచీలు,బ్లూటూత్ పరికరాలు,ఆభరణాలు తదితర ఎలక్ట్రానిక్ వస్తువులను పరీక్షా కేంద్రాల్లోకి అనుమతించబోమని స్పష్టం చేశారు.నీట్ పరీక్షకు సంబంధించిన సమాచారం లేదా సందేహాల నివృత్తి కోసం జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి కార్యాలయంలో ప్రత్యేక హెల్ప్‌లైన్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు.అభ్యర్థులు 7702697697,8309470647,9848897759 నంబర్లను సంప్రదించి అవసరమైన సమాచారాన్ని పొందవచ్చన్నారు.ప్రతి పరీక్షా కేంద్రంలో సీసీ



కెమెరాలు ఏర్పాటు చేసి,పకడ్బందీ నిఘా మధ్య పరీక్షను సజావుగా నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకున్నామని కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ తెలిపారు.

# మహిళల భద్రతకు భరోసా కేంద్రం

- ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేక పోలీస్ స్టేషన్
- ట్రాఫిక్ పోలీస్ స్టేషన్, భరోసా కేంద్ర నిర్మాణానికి స్థల పరిశీలించిన
- కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ ఎస్పీ సంగ్రామ్ సింగ్ జీ

నాగర్ కర్నూల్ జూన్ 19 (ప్రజాజ్యోతి జిల్లా ప్రతినిధి)
నాగర్ కర్నూల్ పట్టణంలో ట్రాఫిక్ నియంత్రణను మరింత పటిష్టం చేయడంతో పాటు మహిళలు, చిన్నారుల భద్రతకు సంబంధించిన సేవలను విస్తరించే, లక్ష్యంతో ప్రభుత్వం కొత్తగా మంజూరు చేసిన ట్రాఫిక్ పోలీస్ స్టేషన్, భరోసా కేంద్రం నిర్మాణానికి అనువైన స్థలాన్ని గుర్తించే ప్రక్రియను జిల్లా యంత్రాంగం వేగవంతం చేసింది. ఈ నేపథ్యంలో నాగర్ కర్నూల్ మున్సిపల్ పరిధిలోని కొల్లాపూర్ చౌరస్తా సమీపంలో ఉన్న ప్రభుత్వ భూమిని జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్, జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్ శుక్రవారం సంయుక్తంగా పరిశీలించారు. ప్రతిపాదిత స్థలంలోని భౌగోళిక పరిస్థితులు, రహదారి అనుసంధానం, భూమి విస్తీర్ణం, ప్రజలకు అందుబాటు వంటి అంశాలను వారు క్షుణ్ణంగా పరిశీలించారు.
ట్రాఫిక్ పోలీస్ స్టేషన్, భరోసా కేంద్రం నిర్మాణానికి అవసరమైన భూమి విస్తీర్ణంపై అధికారులతో చర్చించిన కలెక్టర్, స్థలానికి సంబంధించిన పూర్తి వివరాలను సమర్పించాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. సర్వే నంబర్లు, ప్రభుత్వ యాజమాన్య హక్కులు, మొత్తం భూమి విస్తీర్ణం, హద్దులు, సరిహద్దుల వివరాలను త్వరితగతిన అందించాలని సూచించారు. అలాగే నిర్మాణాలకు అవసరమైన మేర ప్రభుత్వ భూమిని గుర్తించి వెంటనే ప్రతిపాదనలు సిద్ధం చేసి పంపించాలని రెవెన్యూ శాఖ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంగా అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో పట్టణంలో వాహనాల సంఖ్య గణనీయంగా పెరుగుతోందని కలెక్టర్ తెలిపారు.
ప్రధాన కూడళ్ల వద్ద ట్రాఫిక్ రద్దీ రోజురోజుకూ అధికమవుతున్న నేపథ్యంలో ప్రత్యేక ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఏర్పాటు ద్వారా ట్రాఫిక్ నియంత్రణను మరింత సమర్థవంతంగా నిర్వహించవచ్చని పేర్కొన్నారు. రహదారి భద్రతా చర్యలు, ట్రాఫిక్ నిర్వహణ వ్యవస్థను బలోపేతం చేయడంలో ఈ పోలీస్ స్టేషన్ కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు. ఇక భరోసా కేంద్రం ఏర్పాటు ద్వారా మహిళలు, చిన్నారులు, లైంగిక వేధింపులు, గృహహింస వంటి సమస్యలను ఎదుర్కొంటున్న బాధితులకు ఒకేచోట సమగ్ర సహాయ సేవలు అందుబాటులోకి రానున్నాయి. కౌన్సెలింగ్, న్యాయ సహాయం, వైద్య సేవలు, పోలీసు సహకారం వంటి సేవలను సమన్వయంతో అందించేలా కేంద్రం పనిచేయనుందని అధికారులు వెల్లడించారు. భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకుని నిర్మాణాలకు



తగినంత స్థలం కేటాయించాలని, అవసరమైన మౌలిక వసతుల కల్పనకు అనుకూలమైన ప్రాంతాన్ని ఎంపిక చేయాలని కలెక్టర్ సూచించారు. ఎలాంటి న్యాయపరమైన సమస్యలు తలెత్తకుండా ప్రభుత్వ భూమిని పూర్తిస్థాయిలో పరిశీలించి నిర్మాణ పనులకు అవసరమైన ప్రతిపాదనలు త్వరితగతిన సిద్ధం చేయాలని ఆదేశించారు. ప్రజా భద్రత, మహిళా సంక్షేమానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని జిల్లా ఎస్పీ పేర్కొన్నారు. నాగర్ కర్నూల్ పట్టణంలో ట్రాఫిక్ పోలీస్ స్టేషన్, భరోసా కేంద్రం ఏర్పాటు ద్వారా పోలీసు సేవలు మరింత ప్రజలకు చేరువ కానున్నాయని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ స్థల పరిశీలన కార్యక్రమంలో జిల్లా అటవీ శాఖ అధికారి రేవంత్ చంద్ర ,రెవెన్యూ అదనపు కలెక్టర్ అమరేందర్, అదనపు ఎస్పీ వెంకటేశ్వర్లు ,
నాగర్ కర్నూల్ ఆర్ డి ఓ సురేష్ బాబు, తహసిల్దార్ తబితా రాణి, రెవిన్యూ శాఖ అధికారులు, పోలీసు శాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఓటరు జాబితా సమగ్ర సవరణకు ప్రత్యేక చర్యలు:కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

ఎస్ఐఆర్ ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలి

గద్వాల జూన్ 19(ప్రజా జ్యోతి ప్రతినిధి):
ఓటరు జాబితాలో ఎలాంటి తప్పిదాలకు తావులేకుండా సమగ్రంగా రూపొందించేందుకు చేపట్టిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు.ఓటరు జాబితా సమగ్ర సవరణ కార్యక్రమంపై శుక్రవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి సంబంధిత ఉన్నతాధికారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,బూత్ లెవెల్ అధికారులకు (బీఎల్‌ఓలు),బూత్ లెవెల్ ఏజెంట్లకు (బీఎల్ఏలు)ఈ నెల 24వ తేదీలోగా శిక్షణ కార్యక్రమాలు పూర్తి చేయాలని సూచించారు.కేంద్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ ప్రకారం ఈ నెల 25వ,తేదీ నుంచి బీఎల్‌ఓలు తమ పరిధిలోని ఓటర్ల ఇళ్లకు వెళ్లి ఎన్యుమరేషన్ ఫారాలను పంపిణీ చేయాలని తెలిపారు.అక్టోబర్ 1వ,తేదీన తుది ఓటరు జాబితా ప్రకటించే వరకు ఎన్నికల సంఘం నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం అన్ని కార్యక్రమాలను సజావుగా నిర్వహించాలని ఆదేశించారు.స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) ప్రక్రియపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించేందుకు ప్రచార కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు.గద్వాల ఐడీఓసీ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి సంబంధిత జిల్లా అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ మాట్లాడుతూ,జిల్లాలో ఎస్ఐఆర్ ప్రక్రియను షెడ్యూల్ ప్రకారం నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు.బూత్ లెవెల్ అధికారులకు అవసరమైన శిక్షణ కార్యక్రమాలు పూర్తయ్యాయని,వారికి మ్యాపింగ్ చేయని డేటాను అందజేస్తున్నామని వెల్లడించారు.ఈ సమావేశంలో ఆర్డీవో శ్రీనివాసరావు,ట్రైనీ డిప్యూటీ కలెక్టర్లు మనోజ్‌కుమార్ రెడ్డి,రాజ్‌కుమార్,ఎన్నికల విభాగం అధికారులు మంజుల,సురేష్ తదితరులు పాల్గొన్నారు.






# ధాన్యం తూకాల్లో అక్రమాలు.. రైతుల ఫిర్యాదుతో అధికారుల చర్యలు.!

- 9 క్వింటాళ్ల వ్యత్యాసం గుర్తింపు.. బకాయిల చెల్లింపుల వరకు కమిషన్‌లో 30 శాతం నిలిపివేత
- ధాన్యం కొనుగోలు కేంద్రంలో తూకాల అక్రమాలపై విచారణకు ఆదేశాలు

వనపర్తి, జూన్ 19 (ప్రజాజ్యోతి):
మండల పరిధిలోని జగత్‌పల్లి గ్రామ ధాన్యం కొనుగోలు కేంద్రంలో తూకాల విషయంలో



అక్రమాలు జరిగాయంటూ పలువురు రైతులు చేసిన ఫిర్యాదుపై అధికారులు స్పందించారు. గ్రామంలోని కొనుగోలు కేంద్రంలో ధాన్యం విక్రయించిన ఐదుగురు రైతుల ధాన్యానికి సంబంధించి సుమారు తొమ్మిది క్వింటాళ్ల మేర వ్యత్యాసం వచ్చినట్లు రైతులు గుర్తించారు. ఈ విషయమై సెంటర్ ఇన్‌చార్జిని ప్రశ్నించగా పొంతనలేని సమాధానాలు ఇచ్చారని రైతులు ఆరోపించారు. దీంతో రైతులు ఈ వ్యవహారాన్ని జిల్లా అదనపు కలెక్టర్ వినోద్ దృష్టికి తీసుకెళ్లారు. ఆయన ఆదేశాల మేరకు జిల్లా పౌరసరఫరాల శాఖ కార్పొరేషన్ మేనేజర్ ఆంజనేయులు వెంటనే స్పందించి, పెద్దమందడి సింగిల్ విండో సీఈవో సుధాకర్‌తో ఫోన్‌లో మాట్లాడారు. రైతులకు న్యాయం జరిగేలా తక్షణ చర్యలు తీసుకోవాలని సూచించడంతో పాటు, సంబంధిత సెంటర్ ఇన్‌చార్జిపై తగిన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. రైతులకు పూర్తిస్థాయిలో బకాయిలు చెల్లించే వరకు కేంద్ర నిర్వాహకులకు ఇవ్వాల్సిన కమిషన్‌లో 30 శాతం మొత్తాన్ని నిలిపివేయాలని సూచించినట్లు రైతులు తెలిపారు. రైతులకు రావలసిన మొత్తాలు పూర్తిగా చెల్లించిన అనంతరం మాత్రమే నిలిపివేసిన కమిషన్‌ను విడుదల చేయాలని అధికారులు స్పష్టం చేసినట్లు పేర్కొన్నారు. ఈ ఘటనపై సమగ్ర విచారణ చేపట్టి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు. అధికారులను కలిసిన వారిలో ముంత తిరుపతి యాదవ్, బోడి వెంకటన్న యాదవ్, చెవ్వ వెంకటస్వామి, ఆత్మకూర్ చెన్నారెడ్డి తదితరులు ఉన్నారు.

# ప్రభుత్వ పథకాల ప్రచారంలో మీడియా పాత్ర కీలకం

- పీఐబీ వార్తాలాప్ వర్క్‌షాప్‌లో డీపీఆర్వో పి. శ్రీనివాస్

మహబూబ్‌నగర్, జూన్ 19 ( ప్రజా జ్యోతి బ్యూరో ) :
ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలపై ప్రజల్లో అవగాహన పెంపొందించడంలో జర్నలిస్టులు కీలక పాత్ర పోషించాలని జిల్లా పౌర సంబంధాల అధికారి పి. శ్రీనివాస్ అన్నారు. కేంద్ర ప్రభుత్వ పాలనలో 12 ఏళ్ల విశ్వాసం, వికాసం, ప్రజా సంక్షేమం అంశంపై దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న ప్రచార కార్యక్రమాల్లో భాగంగా పత్రికా సమాచార కార్యాలయం (పీఐబీ) హైదరాబాద్ విభాగం ఆధ్వర్యంలో శుక్రవారం మహబూబ్‌నగర్‌లో ప్రత్యేక 'వార్తాలాప్' మీడియా వర్క్‌షాప్ నిర్వహించింది. కార్యక్రమాన్ని ప్రారంభించిన డీపీఆర్వో పి. శ్రీనివాస్ మాట్లాడుతూ, కృత్రిమ మేధ (ఏఐ), డిజిటల్ సమాచార యుగంలో వాస్తవ నిర్ధారణకు అత్యంత ప్రాధాన్యం ఉందన్నారు. సమాచారాన్ని ప్రచురించే ముందు దాని నిజానిజాలను ధ్రువీకరించుకోవడం జర్నలిస్టుల బాధ్యత అని పేర్కొన్నారు. నైతిక విలువలతో కూడిన పాత్రికేయం సమాజంలో చైతన్యం పెంపొందించేందుకు దోహదపడుతుందని తెలిపారు. పీఐబీ హైదరాబాద్ విభాగం మీడియా, కమ్యూనికేషన్ అధికారి వర్గంటి గాయత్రి మాట్లాడుతూ, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల సమాచారాన్ని ప్రజలకు చేరవేయడంలో వార్తాలాప్ కార్యక్రమం ముఖ్య వేదికగా నిలుస్తోందన్నారు. ప్రభుత్వ కార్యక్రమాలు, ప్రజల మధ్య సమాచార అంతరాన్ని తగ్గించడంలో పీఐబీ కీలక పాత్ర పోషిస్తోందని



పేర్కొన్నారు. వర్క్‌షాప్‌లో ప్రముఖ పాత్రికేయుడు ముద్దం నరసింహస్వామి కేంద్ర ప్రభుత్వం గత 12 ఏళ్లలో సాధించిన పురోగతి, అమలు చేస్తున్న ప్రధాన సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు, పాలనా సంస్కరణలపై సమగ్ర ప్రజెంటేషన్ అందించారు. వివిధ రంగాల్లో చోటుచేసుకున్న మార్పులను వివరించి పాత్రికేయులకు అవగాహన కల్పించారు. డిజిటల్ యుగంలో ఫ్యాక్ట్ చెకింగ్, తప్పుడు సమాచారాన్ని గుర్తించడం, విశ్వసనీయ వర్గాల ద్వారా సమాచారాన్ని ధ్రువీకరించుకోవడం వంటి అంశాలపై ఫ్యాక్ట్ చెక్ శిక్షకురాలు బీఎన్ సత్యప్రియ ప్రత్యేకంగా వివరించారు. అసత్య ప్రచారాన్ని అడ్డుకోవడంలో మీడియా బాధ్యతను గుర్తు చేస్తూ, విశ్వసనీయతకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. సుమారు 140 మంది జర్నలిస్టులు పాల్గొన్న ఈ వర్క్‌షాప్‌లో డిజిటల్ మీడియా, సమాచార ప్రసారం, పాత్రికేయ నైతిక విలువలు, ఆధునిక జర్నలిజం సవాళ్లపై నిపుణులతో చర్చలు జరిగాయి. పాత్రికేయుల సందేహాలకు నిపుణులు సమాధానాలు ఇచ్చారు. కార్యక్రమం ముగింపులో డీపీఆర్వో పి. శ్రీనివాస్ మాట్లాడుతూ, ప్రజలకు కచ్చితమైన, విశ్వసనీయ సమాచారాన్ని సకాలంలో అందించడంలో మీడియా పాత్రను మరింత బలోపేతం చేసేందుకు ఇటువంటి వర్క్‌షాప్‌లు ఉపయోగపడతాయని తెలిపారు.

# పండగ సాయన్న విగ్రహ ప్రతిష్టకు భూమి పూజ వైద్యులు పగిడాల శ్రీనివాస్

కొల్లాపూర్ జూన్ 20 ప్రజా జ్యోతి
పెద్దకొత్తపల్లి మండల కేంద్రంలో పండగ సాయన్న విగ్రహ ప్రతిష్టకు భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్న ప్రజా వైద్యులు డాక్టర్ పగిడాల శ్రీనివాస్ పండగ సాయన్న విగ్రహ ప్రతిష్ట నిర్మాణానికి సంబంధించిన భూమి పూజ కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన ప్రజా వైద్యులు డాక్టర్ పగిడాల శ్రీనివాస్.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పండగ సాయన్న ఆశయాలను స్మరించుకుంటూ ఆయన సేవలను కొనియాడారు.గ్రామ ప్రజలందరూ ఐక్యంగా ముందుకు సాగాలని, విగ్రహ ప్రతిష్ట నిర్మాణ కార్యక్రమం విజయవంతంగా పూర్తికావాలని ఆకాంక్షించారు పండగ సాయన్న ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని కోరుకున్న.ప్రజా వైద్యులు డాక్టర్ పగిడాల శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు.కార్యక్రమంలో పెద్దకొత్తపల్లి మండల స్థానిక నాయకులు,గ్రామ పెద్దలు,తదితరులు పాల్గొన్నారు.



## పిడుగు పాటుకు రెండు ఆవులు మృతి

**– సుమారు రూ.1.50 లక్షల ఆర్థిక నష్టం**





**దేవరుప్పుల జూన్ 19 (ప్రజాజ్యోతి) :** పిడుగుపాటుకు రెండు ఆవులు మృతి చెందిన ఘటన దేవరుప్పుల మండలం లకావత్ తండా (తూర్పు) గ్రామంలో గురువారం రాత్రి చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. రోజు మాదిరిగానే సాయంత్రం ఆవులను దొడ్డిలో కట్టేసి వెళ్లగా రాత్రి వర్షం పడుతున్న సమయంలో పిడుగు పడటంతో రెండు ఆవులు అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిపారు. బాధిత రైతు లకవత్ లచ్చిరాం సుమారు రూ.1.50 లక్షల విలువగల ఆవులు మృతి చెందాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలని కోరారు. సమాచారం అందుకున్న మండల పశు వైద్యాధికారి డా.ఏ.స్వర్ణ శిల్ప, జీపీఓ వెంకటేష్, గ్రామ సెక్రటరీ సంఘటన స్థలాన్ని పరిశీలించి ఆవుల మృతికి పిడుగు పాటే కారణమని ప్రాథమికంగా నిర్ధారించారు. సంబంధిత వివరాలను నమోదు చేసి ఉన్నతాధికారులకు నివేదించనున్నట్లు తెలిపారు. కాగా బాధిత రైతుకు ప్రభుత్వ నిబంధనల ప్రకారం పరిహారం అందేలా చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు కోరారు.

## కొడకండ్ల కేజీబీవీ, మోడల్ స్కూల్, బాలికల వసతి గృహాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

**– విద్యార్థులకు నాణ్యమైన విద్య, మెరుగైన సౌకర్యాలు కల్పించాలి**
**– గణిత బోధనపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచన**



**జనగామ జిల్లా ప్రతినిది, జూన్ 19 (ప్రజాజ్యోతి) :** విద్యాసంస్థల్లో విద్యా ప్రమాణాలు, పారిశుద్ధ్య నిర్వహణ, విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలపై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అధికారులను ఆదేశించారు. శుక్రవారం, కొడకండ్లలో గల కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం, మోడల్ స్కూల్, బాలికల వసతి గృహాన్ని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా తరగతి గదులను సందర్శించి, విద్యార్థులతో మాట్లాడారు. ముఖ్యంగా గణిత బోధనపై ఆరా తీసి, విద్యార్థులకు ప్రశ్నలు అడిగి, వారు నేర్చుకునే సామర్థ్యాన్ని పరిశీలించారు. గణిత విషయంపై ప్రత్యేక దృష్టి పెట్టి, విద్యార్థుల్లో నైపుణ్యాలు పెంపొందించాలని ఉపాధ్యాయులకు సూచించారు. అనంతరం మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి, ఆహారం నాణ్యత, రుచి, మెనూ అమలుపై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు పోషకాహారం అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వసతి గృహంలోని గదులు, వంట శాల, భోజన శాల, పరిసరాలను పరిశీలించిన కలెక్టర్ పారిశుద్ధ్య నిర్వహణ సక్రమంగా ఉండాలని సూచించారు. మరుగుదొడ్లను తనిఖీ చేసి, వాటిని ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచాలని ఆదేశించారు. స్కావెంజర్ అందుబాటులో ఉన్నారా లేదా? అనే విషయాన్ని ఆరా తీశారు. విద్యార్థులందరికీ పాఠ్యపుస్తకాలు అందాయా, లేదా? అని తెలుసుకొని, విద్యార్థులందరికీ పుస్తకాలు అందించాలని సూచించారు. విద్యార్థులకు ఏవైనా సమస్యలు ఎదురైతే నేరుగా తనను సంప్రదించాలని తెలిపారు. ఇందుకోసం తన ఫోన్ నంబర్‌ను పాఠశాల, వసతి గృహ ప్రాంగణాల్లో స్పష్టంగా ప్రదర్శించాలని ఆదేశించారు. ఈ క్రమంలో మోడల్ స్కూల్ ఆవరణలో మొక్కను నాటి పచ్చదనం పెంపొందించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. కేజీబీవీ,మాడల్ స్కూల్ లో అన్అకాడమీ తరగతులను కలెక్టర్ ప్రారంభించి, విద్యార్థులకి స్వయంగా తానే గణితంపై బోధన చేశారు. ప్రతి అంశాన్ని నిశితంగా వివరించారు. విద్యార్థులకు పుస్తకాలు, దుప్పట్లు, తదితర వస్తువులను కలెక్టర్ పంపిణీ చేశారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు పరిశుభ్రమైన, సురక్షితమైన వాతావరణం కల్పించడం ప్రభుత్వ ప్రాధాన్యత అని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ పరిశీలనలో జీసీడీఓ గౌసియా బేగం, ఇతర సంబంధిత అధికారులు, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా రాహుల్ గాంధీ 56వ జన్మదిన వేడుకలు



**నర్సంపేట జూన్ 19 (ప్రజా జ్యోతి) :** నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి ఆదేశానుసారం కాంగ్రెస్,పార్టీఅగ్రనాయకులు,భారత దేశానికి కాబోయే ప్రధాని,లోక్ సభ ప్రతిపక్షనేత రాహుల్ గాంధీజన్మదినాన్ని పురస్కరించుకుని. నర్సంపేట పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పంబి వంశీకృష్ణ ఆధ్వర్యంలో నర్సంపేట పట్టణ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలనుఘనంగానిర్వహిచిచడం జరిగింది. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి రాహుల్ గాంధీ కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ దేశ ప్రజలకు మరింత సేవ చేసే శక్తి ఆయుర్వేద్యాలు ప్రసాదించాలని ఆకాంక్షించారు. ప్రజాస్వామ్య పరిరక్షణ సామాజిక న్యాయం పేదల సంక్షేమం కోసం రాహుల్ గాంధీ చేస్తున్న పోరాటం దేశ యువతకు ఆదర్శమని కొనియాడారు.

ఈ కార్యక్రమంలో ఓబీసీ చైర్మన్ ఓర్సు తిరుపతి, మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్య గౌడ్, మాజీ మార్కెట్ చైర్మన్ ఎర్ర యాకుబ్ రెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్స్ మాదాసి రవి, ఎండి అయూబ్ ఖాన్, పొన్నాల నరసింహ, ఎలకంటి విజయ్ కుమార్, బాణాల ప్రసన్న శ్రీనివాస్, పొన్నాల మనిషా ప్రకాష్, మాజీ ఎంపీపీ, పట్టణ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చింతల సాంబ రెడ్డి, అసెంబ్లీ యూత్ ప్రెసిడెంట్ తుమ్మలపెల్లి సందీప్,పట్టణ ప్రధాన కార్యదర్శి బైరి మురళి, పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు బీరం భాస్కర్ రెడ్డి,లక్కర్స్ రమేష్,మహేందర్ రెడ్డి, పిన్నింటి కిరణ్ కుమార్, పట్టణ కాంగ్రెస్ పార్టీ యూత్ నాయకులు మెర్గుకిరణ్, ములకల, మనీష్, ఉప్పల శాలూమ్, భూక్యా గణేష్, జన్ను, మురళి, వేదాంత్, చీకటి శివమణి, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు..





**హనుమకొండ జిల్లా ప్రతినిధి జూన్ 19 (ప్రజాజ్యోతి) :** హనుమకొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ 56వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు ఇనగాల వెంకట్రామ్ రెడ్డి ఆధ్వర్యంలో కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఇనగాల వెంకట్రామ్ రెడ్డి మాట్లాడుతూ.. దేశంలో ప్రజాస్వామ్య పరిరక్షణ, సామాజిక న్యాయం, బలహీన వర్గాల హక్కుల కోసం నిరంతరం పోరాడుతున్న నాయకుడు రాహుల్ గాంధీ అని కొనియాడారు. కన్యాకుమారి నుంచి కాశ్మీర్ వరకు చేపట్టిన భారత్ జోడో యాత్ర దేశ రాజకీయాల్లో కొత్త చైతన్యాన్ని తీసుకువచ్చిందని పేర్కొన్నారు. దేశ ప్రజల ఐక్యత, సౌభ్రాతృత్వం కోసం ఆయన చేసిన కృషి ప్రశంసనీయమని అన్నారు. భవిష్యత్తులో రాహుల్ గాంధీ మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించి దేశ ప్రజలకు సేవ చేయాలని ఆకాంక్షించారు. ఆయన నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ తెలంగాణతో పాటు దేశవ్యాప్తంగా మరింత బలోపేతం అవుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పీసీసీ సభ్యులు బొద్దిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఇ.వి. శ్రీనివాస్ రావు, వరంగల్ మార్కెట్ కమిటీ చైర్మన్ పులి ప్రియాంక, జిల్లా కాంగ్రెస్ కమిటీ నాయకులు, అనుబంధ సంఘాల ప్రతినిధులు, మహిళా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# గ్రామీణ నిరుపేదలను పక్కనబెడితే ప్రజాగ్రహం తప్పదు..!

**– రెండవ విడత ఇందిరమ్మ ఇండ్లు మా మండలానికే కేటాయించాలి**
**– అధికార, ప్రతిపక్షాలు ఒక్కటై డిమాండ్.. లబ్ధిదారుల ఆవేదన**

**పర్వతగిరి, జూన్ 19 (ప్రజాజ్యోతి) :** ఇందిరమ్మ ఇళ్ల పథకం పేరుతో పేదలకు ఆశలు చూపించి, చివరికి గ్రామీణ ప్రాంతాలను విస్మరించడం ఎంతవరకు సమంజసమని పర్వతగిరి మండల ప్రజలు ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నారు. వర్ధన్నపేట నియోజకవర్గ పరిధిలోని పర్వతగిరి, వర్ధన్నపేట, ఐనవోలు, హసన్‌పర్తి మండలాల్లో వేలాది మంది నిరుపేదలు సొంతింటి కలతో ఎదురు చూస్తుంటే, రెండవ విడత ఇళ్లను కేవలం వరంగల్, హన్మకొండ పట్టణ ప్రాంతాలకే పరిమితం చేయాలనే ప్రచారం తీవ్ర ఆందోళనకు గురిచేస్తోంది. మొదటి విడతలోనే అనేక అవకతవకలు, అధికారుల నిర్లక్ష్యంతో నిజమైన అర్హులు జాబితాలకు దూరమయ్యారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. అలాంటి పరిస్థితుల్లో రెండవ విడతలోనైనా గ్రామీణ పేదలకు న్యాయం జరుగుతుందని ఆశించిన ప్రజలకు మరోసారి నిరాశ మిగల్చే ప్రయత్నాలు జరుగుతున్నాయనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. పర్వతగిరి మండలంలోని అనేక కుటుంబాలు ఇప్పటికీ కూలిపోతున్న గుడిసెల్లో, అద్దె ఇళ్లలో, వర్షం వస్తే తడుస్తూ.. ఎండ వస్తే ఉక్కిరిబిక్కిరవుతూ జీవనం సాగిస్తున్నాయి. ఇలాంటి కుటుంబాలను విస్మరించి పట్టణ ప్రాంతాలకే ప్రాధాన్యత ఇవ్వడం పేదల పట్ల వివక్ష కాదా అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.



**ఓట్లప్పుడు గ్రామాలు కావాలి... ఇళ్లప్పుడు పట్టణాలేనా..? :** ఎన్నికల సమయంలో గ్రామీణ ప్రాంతాల చుట్టూ తిరిగి ఓట్లు అడిగే నాయకులు, ఇప్పుడు ఇళ్ల కేటాయింపుల విషయంలో గ్రామాలను ఎందుకు మర్చిపోతున్నారని ప్రజలు నిలదీస్తున్నారు. రాబోయే ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని రాజకీయ లబ్ధి కోసం పట్టణ ప్రాంతాలకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నారనే అనుమానాలు రోజురోజుకూ బలపడుతున్నాయని మండల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

గ్రామీణ పేదల కన్నీళ్లు కనిపించకపోతే ప్రజా తీర్పు తప్పదు. పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమైతే పట్టణాలు,గ్రామాలు అనే భేదం లేకుండా అర్హులైన ప్రతి కుటుంబానికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. రెండవ విడతలో పర్వతగిరి మండలానికి తగిన కోటా కేటాయించి వేలాది మంది నిరుపేదల గృహ కలను నెరవేర్చాలని, లేకపోతే గ్రామీణ ప్రజల ఆగ్రహాన్ని ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరిస్తున్నారు.

# ప్రభుత్వ వైఫల్యంతోనే భూపోరాటాలు..

**– అర్హులైన పేదలందరికీ పట్టాలు ఇవ్వాలి.. – సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు..**



**హనుమకొండ జిల్లా ప్రతినిధి జూన్ 19 (ప్రజాజ్యోతి) :** ఇండ్ల స్థలాల పంపిణీలో ప్రభుత్వ వైఫల్యంతోనే పేదలు భూపోరాటాలు నిర్వహిస్తున్నారని సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు అన్నారు. అర్హులైన నిరుపేదలందరికీ ఇండ్ల స్థలాల పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ హనుమకొండ కలెక్టరేట్ ఎదుట శుక్రవారం సిపిఐ, సిపిఎం ఆధ్వర్యంలో భారీ ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ ధర్నా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాస్ రావు హాజరై మాట్లాడుతూ.. భూపోరాటాల ద్వారా ప్రభుత్వ స్థలాలలో గుడిసెలు వేసుకుని దశాబ్దాలుగా నివాసముంటున్న, నిరుపేదలైన ప్రజలకు ఇండ్ల స్థలాల పట్టాలు ఇవ్వడంలో ప్రభుత్వం తీవ్రంగా విఫలమైందని ఆయన మండిపడ్డారు. ప్రభుత్వం తక్షణ మే స్పందించి హనుమకొండ జిల్లాలోని అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఇండ్ల స్థలాల పట్టాలు పంపిణీ చేయాలని, లేనిపక్షంలో వామపక్షాల ఆధ్వర్యంలో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. స్వాతంత్రం వచ్చి దశాబ్దాలు గడుస్తున్నా పేదలు, బడుగు బలహీన వర్గాలు నివసించేందుకు స్థలం లేక, పక్కా ఇల్లు లేక, దుర్భర జీవితం గడుపుతున్నారని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజలకు ఇళ్లస్థలంతో పాటు పక్కా ఇల్లు నిర్మిస్తామని హామీ ఇవ్వడం జరిగిందని, కానీ ఇంకా రాష్ట్ర ప్రభుత్వం దీనిని అమలు చేయడంలో నిర్లక్ష్యం చేస్తున్నదని అన్నారు. పేదలకు, ప్రభుత్వ భూములలో గుడిసెలు వేసుకుని నివసిస్తున్న వారికి ఇండ్ల స్థలాలు ఇచ్చి ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి మద్దెల ఎల్లేష్, సిపిఎం జిల్లా నాయకులు ఎం. చుక్కయ్య, సిపిఐ, సిపిఎం జిల్లా కార్యదర్శులు,కర్రె బిక్షపతి, జి.ప్రభాకర్ రెడ్డి,సిపిఐ రాష్ట్ర సమితి సభ్యురాలు మండ సదాలక్ష్మి, జిల్లా సహాయ కార్యదర్శి తోట బిక్షపతి, మండల కార్యదర్శి ఎన్. అశోక్ స్టాలిన్, కార్యవర్గ సభ్యులు ఉట్కూరి రాములు, కర్రె లక్ష్మణ్, మునిగాల బిక్షపతి, జక్కు రాజు గౌడ్,నేదునూరి రాజమౌళి, వేల్పుల సారంగపాణి, బత్తిని సదానందం, రాసమల్ల దీన, సిపిఎం జిల్లా నాయకులు బొట్ల చక్రపాణి, వీరన్న, మంద సంపత్, గౌడుగు వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం..







**– ధర్మారెడ్డి కాంట్రాక్టర్ ముసుగులో దోచుకున్నాడు..**
**– పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి..**

**పరకాల, జూన్ 19 (ప్రజాజ్యోతి) :** గ్రామాల అభివృద్ధి, ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు. శుక్రవారం నడికూడ మండలంలోని ధర్మారం, రామకృష్ణాపురం, కంటాత్మకూర్, సర్వాపురం, కౌకొండ, నర్సక్కపల్లి రాయపర్తి, పులిగిల్ల, వరికోల్, చౌటుపర్తి వెంకటేశ్వర్ల పల్లి నార్లపూర్ చర్లపల్లి ముస్యాలపల్లి, గ్రామాల్లో ఎంజీఎన్ఆర్ఈజీఎస్ నిధులతో చేపట్టనున్న సీసీ రోడ్ల నిర్మాణ పనులకు అదేవిదంగా మహిళ సమైక్య భవనంకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు డీజేలు, కోలాటాలు, డప్పు చప్పుళ్ల మధ్య ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు. అనంతరం నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ,, గత ప్రభుత్వంలో అభివృద్ధి పనులు నాయకులు, కాంట్రాక్టర్లకు అనుకూలంగా జరిగాయని, కానీ కాంగ్రెస్ ప్రభుత్వం పార్టీలకు అతీతంగా అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తోందని పేర్కొన్నారు. గతంలో నిర్లక్ష్యానికి గురైన గ్రామాలకు ఇప్పుడు మౌలిక సదుపాయాల కల్పనకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నామని, ప్రతి వార్డులో ప్రజల కనీస అవసరాలు తీర్చేందుకు ప్రభుత్వం ప్రత్యేక నిధులు కేటాయిస్తోందని తెలిపారు. అదే సమయంలో బీఆర్ఎస్ నాయకత్వంపై విమర్శలు చేసిన ఎమ్మెల్యే, ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేసిన వారు ఇప్పుడు కుట్టు మిషన్ల పంపిణీ ద్వారా ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ నేతలపై కూడా ఆయన విమర్శలు గుప్పించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి ప్రస్తావిస్తూ, సన్న బియ్యం పంపిణీ, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రూ.500 గ్యాస్ సిలిండర్, రూ.2 లక్షల వరకు రైతు రుణమాఫీ, ఇందిరమ్మ ఇళ్లు, సన్న వడ్లకు రూ.500 బోనస్, గురుకుల విద్యార్థుల డైట్ ఛార్జీల పెంపు, ఇందిరమ్మ చీరలు, వడ్డీ లేని రుణాలు, ఆత్మీయ భరోసా వంటి పథకాలను పార్టీలకు అతీతంగా అందిస్తున్నామని తెలిపారు. ప్రజల సంక్షేమం, గ్రామీణాభివృద్ధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి స్పష్టం చేశారు.

# చల్లా, పోచంపల్లిలపై రేవూరి వ్యాఖ్యలు సరికాదు..

**– బీఆర్ఎస్ యువ నేత రాకేష్ రావు**



**పరకాల, జూన్ 19 (ప్రజాజ్యోతి) :** రాజకీయాల్లో 40 ఏళ్ల సీనియారిటీ ఉందని చెప్పుకునే ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతున్న తీరు ఆయన రాజకీయ సంస్కారానికి అద్దం పడుతోందని బీఆర్ఎస్ నాయకుడు కొక్కిరాల రాకేష్ రావు విమర్శించారు. వరంగల్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి నిర్వహిస్తున్న సామాజిక సేవా కార్యక్రమాలపై ఎమ్మెల్యే చేసిన వ్యాఖ్యలను ఆయన తీవ్రంగా ఖండించారు. శుక్రవారం విడుదల చేసిన ప్రకటనలో రాకేష్ రావు మాట్లాడుతూ, నాలుగు దశాబ్దాల రాజకీయ అనుభవం ఉన్న నాయకుడు ఇలాంటి వ్యాఖ్యలు చేయడం తగదన్నారు. సీనియారిటీ కేవలం మాటలకే పరిమితమా, చేతల్లో కూడా కనిపించాలంటూ ప్రశ్నించారు. మహిళలు ఆర్థికంగా స్వావలంబన సాధించి తమ కాళ్లపై తాము నిలబడాలనే లక్ష్యంతో ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు. పోచంపల్లి ఫౌండేషన్ ఆధ్వర్యంలో మహిళలకు ఉచిత కుట్టు మిషన్ శిక్షణతో పాటు ఉచితంగా కుట్టు మిషన్లు అందజేస్తూ వారి జీవనోపాధికి మార్గం చూపుతున్నారని పేర్కొన్నారు. అధికారంలో ఉండి కూడా మహిళల కోసం ఇలాంటి కార్యక్రమాలు చేపట్టలేని వారు, స్వచ్ఛందంగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న వారిపై విమర్శలు చేయడం సరికాదన్నారు. ప్రజల్లో పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డికి పెరుగుతున్న ఆదరణను చూసి ఓర్వలేకనే ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి ఇలాంటి వ్యాఖ్యలు చేస్తున్నారని ఆరోపించారు. ఇకనైనా వ్యక్తిగత విమర్శలు, బురదజల్లే రాజకీయాలకు స్వస్తి చెప్పి మహిళల అభ్యున్నతి కోసం ఏం చేయాలనే దానిపై దృష్టి సారించాలని రాకేష్ రావు హితవు పలికారు.

## రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు



**పర్వతగిరి, జూన్ 19 (ప్రజాజ్యోతి) :** లోక్‌సభ ప్రతిపక్ష నాయకులు రాహుల్ గాంధీ 56వ జన్మదినోత్సవాన్ని పురస్క రించుకుని పర్వతగిరి మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో విద్యార్థులకు నోట్‌బుక్స్, పలకలు, పెన్సిళ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కందికట్ల అనిల్, మండల అధ్యక్షుడు గొడుగు వినయ్ మాట్లాడుతూ రాహుల్ గాంధీ ప్రజాస్వామ్య విలువల పరిరక్షణకు, ప్రజల హక్కుల సాధనకు కృషి చేస్తున్న నాయకుడని కొనియాడారు.
కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నాయకులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## రాహుల్ గాంధీ జన్మదిన వేడుకల్లో ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి..



**పరకాల, జూన్ 19 (ప్రజాజ్యోతి) :** కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు పరకాల పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ పావుశెట్టి సునీల్ కుమార్ పాల్గొని కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ, ప్రజల సమస్యలపై నిరంతరం పోరాడుతూ, యువతకు ఆదర్శంగా నిలుస్తున్న రాహుల్ గాంధీకి ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు కలగాలని ఆకాంక్షించారు. దేశ యువతకు స్ఫూర్తిగా నిలుస్తూ సామాజిక న్యాయం, ప్రజాస్వామ్య విలువల పరిరక్షణ కోసం కృషి చేస్తున్న ఆయనకు భగవంతుడు మరింత శక్తి, విజయాలను ప్రసాదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ, మండల కాంగ్రెస్ అధ్యక్షులు, మున్సిపల్ కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి మాదిగ- ఉపకులాల పల్లెలో విద్యాభ్యసన అక్షరాస్యతపై చైతన్య,సదస్సులు

**– వంగూరి ఆనందరావు మాదిగ ఎమ్మార్పీఎస్ ఎంఎస్పీ జాతీయ నాయకులు**



**నర్సంపేట జూన్19 (ప్రజా జ్యోతి) :** నర్సంపేట ప్రతి మాదిగ పల్లెలో మాదిగ బస్తీల్లో ఉపకులాల పల్లెలో బస్తీల్లో అక్షరాభ్యాసేత విద్య అభ్యసనపై చైతన్య సదస్సులు నిర్వహించడం జరుగుతుందని ఎమ్మార్పీఎస్ ఎంఎస్పీ జాతీయ నాయకులు వరంగల్ జిల్లా ఇన్చార్జి వంగూరి ఆనందరావు మాదిగ స్పష్టం చేసినారు. వరంగల్ జిల్లా నర్సంపేట మండల పరిధిలోని నకినపల్లి మహేశ్వరం గ్రామాలలో విద్యాభ్యాసన అక్షరాస్యతపై బారపాక నవీన్ మాదిగ అధ్యక్షతన జరిగిన చైతన్య సదస్సులో ఆనందరావు మాదిగ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడినారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో సగౌరవంగా సామాజికంగా ఆర్థికంగా అన్ని విధాల మనిషి ఎదగాలంటే అది కేవలం విద్యతోనే సాధ్యమవుతుందని అక్షరాస్యత విద్యాభ్యసన ఇందుకు ఎంతో ప్రాధాన్యతను సంతరించుకుంటుందని ఆయన తెలియజేసినారు దేశంలో 30 సంవత్సరాలుగా పైబడి ఎస్సీ వర్గీకరణ చట్టబద్ధత కోసం పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ నాయకత్వంలో అలుపెరుగని పోరాటాలు నిర్వహించి మాదిగ మాదిగ ఉప కులాల ప్రజలు పోరాడి సాధించుకున్న ఎస్సీ వర్గీకరణ ఫలాలను ఈ తరాల భవిష్యత్తులో రాబోయే తరాల మాదిగ మాదిగ ఉపకులాల విద్యార్థిని విద్యార్థులు ద అందిపుచ్చుకోవాలంటే అందుకు ఏకైక మార్గం చదువు ఒక్కటేనని దీనిని గమనించి మాదిగ విద్యార్థిని విద్యార్థుల మాదిగ ఉప కులాల విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులు వారి పిల్లలపై వారి చదువులపై ప్రత్యేక శ్రద్ధ వహించి బడికి సక్రమంగా పోయే విధంగా చూడాలని అదేవిధంగా బడి మధ్యలో మానేసిన పిల్లలను గాని మధ్యలో చదువుల ను ఆపిన పిల్లలను గాని వారు మరల ప్రోత్సహించి బడిబాట పట్టే విధంగా ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని ఆయన కోరినారు. ఎస్సీ వర్గీకరణ సాధననే అంశం సామాన్యమైనది కాదని ఆషామాషీగా ఆ వర్గీకరణ సాధన సాధ్యం కాలేదని ఎంతోమంది మాదిగ యువతీ యువకులు ఉద్యమకారుల ప్రాణ త్యాగాలు చేసి జైలపాలై అనేక పోరాటాలు నిర్వహించి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల మీద అలుపెరగని ఉద్యమాలు నిర్వహించటం కారణంగానే ఈ వర్గీకరణ చట్టబద్ధత సాధన అనేది సాధ్యమైందని అటువంటి వర్గీకరణ సాధన ఫలాలను మాదిగ విద్యార్థిని విద్యార్థులు ఉపకులాల విద్యార్థిని విద్యార్థులు గమనించి వాటి ఫలాలను అందుకోవటంలో చదువులను కొనసాగించి ఆ ఫలాలను అందిపుచ్చుకోవాలని ఆయన కోరినారు. ఈ గ్రామాల్లో జరిగిన చైతన్య సదస్సులలో మాదిగ విద్యార్థి సమైక్య వరంగల్ జిల్లా అధ్యక్షులు చింతం సిద్ధు మాదిగ మరియు సుద్దాల రాజు మాదిగ మంద బిక్షపతి మంద అశోక్ నల్లబెల్లి నివాస్ బారపాక సునీల్ వారపాక సురేష్ పారపాక మహేష్ నల్లవెల్లి బసక్ జన్ను రాజేష్ మంద విజయ్ బారపాక సలేష్ నామిండ్ల రాజు నామిండ్ల సాంబయ్య మంద రాజేష్ వారపాక దా మీద రు నామిండ్ల అజయ్ బారపాక సుధాకర్ మాదిగలు పాల్గొన్నారు.

## ఎస్ఐఆర్ కార్యక్రమంపై బూత్ లెవెల్ ఏజెంట్లకు అవగాహన సదస్సు

మునగాల, జూన్ 19 (ప్రజాజ్యోతి):
మునగాల మండల కేంద్రంలోని రైతు వేదికలో ఈ నెల 25వ తేదీ నుంచి ప్రారంభం కానున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) కార్యక్రమం విజయవంతంగా నిర్వహించేందుకు బూత్ లెవెల్ ఏజెంట్లకు శుక్రవారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల తహసీల్దార్ సరిత



అధ్యక్షత వహించి, ఎస్ఐఆర్ నిర్వహణ విధానం, ఓటరు జాబితా సవరణ ప్రక్రియ, ఇంటింటి సర్వే నిర్వహణ, అర్హులైన ఓటర్ల వివరాల నమోదు, తప్పుల సవరణ వంటి అంశాలపై సమగ్రంగా వివరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ఎన్నికల సంఘం నిర్దేశించిన మార్గదర్శకాల మేరకు బూత్ లెవెల్ ఏజెంట్లు బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని సూచించారు. ఓటరు జాబితాలో ఎలాంటి పొరపాట్లు లేకుండా ప్రతి ఇంటిని సందర్శించి అర్హులైన ఓటర్ల వివరాలను సేకరించాలని, ప్రజలకు ఎస్ఐఆర్ కార్యక్రమంపై అవగాహన కల్పించాలని తెలిపారు. ఓటర్ల నమోదు, మార్పులు, చేర్పులు, తొలగింపుల విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. డిప్యూటీ తహసీల్దార్ సత్యనారాయణ మాట్లాడుతూ, ఎస్ఐఆర్ కార్యక్రమం ద్వారా ఓటరు జాబితాను మరింత పారదర్శకంగా, ఖచ్చితంగా రూపొందించడమే లక్ష్యమని చెప్పారు. అధికారులు, బూత్ లెవెల్ ఏజెంట్లు సమన్వయంతో పనిచేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ అవగాహన సదస్సులో డిప్యూటీ తహసీల్దార్ సత్యనారాయణ, బూత్ లెవెల్ ఏజెంట్లు, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మళ్లీ మోగిన బడి గంట - రేగులగడ్డ తండాలో విద్యకు కొత్త ఊపు

గరిడేపల్లి,జూన్ 19(ప్రజా జ్యోతి):
ఒకప్పుడు విద్యార్థుల కొరతతో మూతపడిన సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం రేగులగడ్డ తండా పాఠశాల మళ్లీ విద్యార్థుల సందడితో కళకళలాడింది.పాఠశాల పునఃప్రారంభం నేపథ్యంలో శుక్రవారం నిర్వహించిన అక్షరాభ్యాస కార్యక్రమం గ్రామంలో విద్యాపట్ల కొత్త ఆశలను రేకెత్తించింది.



మండల విద్యాధికారి పానుగోతు చత్రు నాయక్ విద్యార్థులకు అక్షరాభ్యాసం చేయించి,ఉచిత పాఠ్యపుస్తకాలను పంపిణీ చేశారు.చిన్నారులు విద్యా బాటలో ముందుకు సాగాలని ఆకాంక్షిస్తూ వారి భవిష్యత్తుకు శుభాకాంక్షలు తెలిపారు.గ్రామీణ ప్రాంతాల్లో విద్యాభివృద్ధికి పాఠశాలల పునరుద్ధరణ ఎంతో కీలకమని పేర్కొన్నారు.అనంతరం తాళ్ల మల్కాపురం ప్రాథమికోన్నత పాఠశాలను సందర్శించిన ఎంఈఓ మధ్యాహ్న భోజన పథకం అమలును పరిశీలించి,విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలపై ఆరా తీశారు.పాఠశాల రికార్డులను తనిఖీ చేసి విద్యా ప్రమాణాల మెరుగుదలకు అవసరమైన సూచనలు చేశారు.మూతపడిన పాఠశాల మళ్లీ తెరుచుకోవడంతో గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ, చిన్నారులందరూ పాఠశాలలో చేరి విద్యను అభ్యసించాలని పిలుపు నిచ్చారు.రేగులగడ్డ తండా సర్పంచ్ బానోతు సరోజ,ప్రధానోపాధ్యాయులు ఎన్.సైదిరెడ్డి,ఎస్.రాజశేఖర్, ఉపాధ్యాయులు పి.వీరారెడ్డి,కె. రంగయ్య,పంచాయతీ కార్యదర్శి వి. సాయిబాబా,గ్రామ పెద్దలు,తల్లిదండ్రులు,గ్రామస్తులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## డీసీసీ ప్రధాన కార్యదర్శి ఆధ్వర్యంలో ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

### ముఖ్య అతిథిగా హాజరైన మాజీ మున్సిపాల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేష్

భువనగిరి, జూన్ 19(ప్రజా జ్యోతి):
కాబోయే భావి,భారత ప్రధాన మంత్రి, ఏఐసీసీ అధ్యక్షులు రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను,యాదాద్రి జిల్లా డీసీసీ ప్రధాన,కార్యదర్శి ఎండీ మజహర్,ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించి జిల్లా కేంద్రం లోని ప్రభుత్వ,



ఆసుపత్రి లో,రోగులకు,పండ్లు బ్రెడ్ పంపిణి చేయడం జరిగింది.ఈ సందర్భంగా ముఖ్య అతిధిగా హాజరైన పోతంశెట్టి వెంకటేష్వర్లు మాజీ మున్సిపాలిటీ చైర్మన్ మాట్లాడుతూ పేద బడుగు బలహీన వర్గాల మరియు భారత దేశ ప్రజల ఆశ జ్యోతి సోనియా గాంధీ కొడుకు రాహుల్ గాంధీ ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో సదా వర్ధిల్లాలని అన్నారుఅలాగే రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు ప్రజలు,అందరూ కలిసి కేంద్రం లో బీజేపీ ని ఓడగొట్టి నిరుపేదలకు అండగా ఉండే రాహుల్ గాంధీని ప్రధాని చేయాలనీ పిలుపుని చ్చారు.ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

## ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

మునగాల, జూన్ 19 (ప్రజా జ్యోతి):
భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను



మునగాల మండల కేంద్రంలోనీ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. రాహుల్ గాంధీ దేశ ప్రజల సంక్షేమం కోసం నిరంతరం పోరాడుతున్న నాయకుడని కొనియాడుతూ, ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ డైరెక్టర్ కాసర్ల కోటేశ్వరరావు మాట్లాడుతూ, రాహుల్ గాంధీ భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడిగా, భారత యువజన కాంగ్రెస్ మరియు భారత జాతీయ విద్యార్థి సంఘం (ఎన్ఎస్‌యూఐ)లకు చైర్మన్‌గా, అలాగే అఖిల భారత కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శిగా సేవలందించిన విషయాన్ని గుర్తు చేశారు. అమేథీ నియోజకవర్గం నుంచి పలుమార్లు లోక్‌సభ సభ్యునిగా ప్రాతినిధ్యం వహించిన ఆయన, ప్రస్తుతం ప్రజల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడుతున్న ప్రజానాయకుడిగా దేశవ్యాప్తంగా గుర్తింపు పొందారని పేర్కొన్నారు.
రాహుల్ గాంధీ జన్మదినాన్ని పురస్కరించుకుని నాయకులు కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ, దేశ ప్రజల సంక్షేమం కోసం మరింత సేవ చేయాలని ఆకాంక్షించారు.
ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ కాసర్ల కోటేశ్వరరావు, గ్రామ ఉపసర్పంచ్ కాసర్ల వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఉప్పల జానకిరెడ్డి, నల్లపాటి శ్రీనివాస్, సోషల్ మీడియా కోఆర్డినేటర్ మండవ శ్రీనివాస్ (ఆర్ఎంపీ), మండవ శ్రీనివాస్ (గాలిమిషన్), చిన్న,యువ నాయకుడు పసుపులేటి గోపి, సాగర్ల వీరస్వామి, అక్కినపల్లి రవి, పనస విజయ్, ఎస్‌కే గౌస్, శెట్టి గిరి,తదితరులు పాల్గొన్నారు.

## ఉప సర్పంచ్ – చలో హైదరాబాద్ పోస్టర్ ఆవిష్కరణ..

భువనగిరి,జూన్ 19(ప్రజాజ్యోతి):
యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో గురువారం,హలో ఉప,సర్పంచ్ చలో హైదరా బాద్,కార్యక్రమానికి సంబం





ధించిన పోస్టర్‌ను జిల్లా నాయకులు ఘనంగా ఆవిష్కరించారు.ఈ నెల 25న,హైదరాబాద్‌లోని ఇందిరాపార్క్,వద్ద తెలంగాణ రాష్ట్ర ఉప సర్పంచ్‌ల ఫోరం ఆధ్వర్యంలో నిర్వహించ నున్న భారీ ధర్నా కార్యక్ర మాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.
ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్‌కు ఉప సర్పంచ్‌ల సమస్యలు,డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని సమర్పించారు.అనంతరం భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించి,పోస్టర్‌ను ఆవిష్కరించారు.ఈసందర్భంగా జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ ఉప సర్పంచ్‌లకు తగిన అధికారాలు,గౌరవ వేతనం సంక్షేమ పథకాలు,బీమా సౌకర్యాలు కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.గ్రామ పంచాయతీల అభివృద్ధిలో,ఉప సర్పంచ్‌ల పాత్ర ఎంతో కీలకమైనప్పటికీ, వారికి తగిన గుర్తింపు, అధికా రాలు లేకపోవడం బాధాక రమని పేర్కొన్నారు.ఉప సర్పంచ్‌ల న్యాయమైన డిమాండ్ల సాధన కోసం రాష్ట్రవ్యాప్తంగా ఐక్యంగా ఉద్యమించాలని పిలుపు నిచ్చారు.తెలంగాణ రాష్ట్రంలోని ఉప సర్పంచ్‌లం దరు ఈ నెల 25న ఇందిరా పార్క్‌లో జరిగే ధర్నాకు భారీ సంఖ్యలో హాజరై విజయవం తం చేయాలని నాయకులు కోరారు.ఈ కార్యక్రమం లో రాష్ట్ర కమిటీ సభ్యులు మజ్జిగ నరేష్ చిన్నం బాలరాజు జిల్లా కమిటీ సభ్యులు దీరవత్ రవి నాయక్,నగేష్.స్వామి యాదవ్,స్వాతి వేంకటేష్ యాట పరుశురాం,జయ పాండు,మండల ఫోరం అధ్యక్షులు,వెంకటేష్ నాయక్ సత్యం,కీషోర్ కుమార్ జిల్లా వ్యాప్తంగా వివిధ గ్రామ ఉపసర్పంచ్ లు పాల్గొన్నారు.

## ఈనెల 25న కాకతీయ సేవా సమితి కళ్యాణమండపం ప్రారంభం

కోదాడ టౌన్, జూన్ 19 ( ప్రజా జ్యోతి):
ఈనెల 25న కోదాడ సమీపంలోని దుర్గాపురం బైపాస్ రోడ్డు వై జంక్షన్ వద్ద కాకతీయ సేవాసమితి ఆధ్వర్యంలో నిర్మించిన కళ్యాణ మండపం ను ప్రారంభించనున్నట్లు



సేవాసమితి సభ్యులు తెలిపారు. శుక్రవారం కళ్యాణమండపం ప్రాంగణంలో ప్రారంభోత్సవానికి సంబంధించిన కరపత్రమును సేవా సమితి సభ్యులు ఆవిష్కరించి మాట్లాడారు. భారత మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్య నాయుడు ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించనున్నట్లు తెలిపారు. కోదాడ ప్రాంత ప్రజల సౌకర్యార్థం తక్కువ ఖర్చుతో వివాహ శుభకార్యాలు జరుపుకునేందుకు ఎంతోమంది దాతల సహకారం 14 కోట్లతో 3 అంతస్తులతో నిర్మించామని నియోజకవర్గం వ్యాప్తంగా ఉన్న కమ్మ సోదరీ, సోదరీమణులు కుటుంబ సమేతంగా హాజరై ప్రారంభోత్సవ వేడుకల్లో పాల్గొని విజయవంతం చేయవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో రావిళ్ళ సీతారామయ్య, ముత్తవరపు పాండురంగారావు,సేవాసమితి అధ్యక్ష, కార్యదర్శులు,పెదనటి వెంకటేశ్వరరావు,వేమూరి సురేష్,పోటు రంగారావు,మూర్తి మాధవరావు,కనగాల నాగేశ్వర రావు, కొత్త బ్రహ్మయ్య,జస్తి సుబ్బారావు,గంటా సత్యనారాయణ, మల్లెల సుబ్బారావు, కాకర్ల వెంకటేశ్వరరావు, నల్లూరి సుబ్బారావు, కొత్త రాంబాబు, మందారపు అనంతరామయ్య, నాదెళ్ల బాలకృష్ణ, వీరేపల్లి నాగేంద్రప్రసాద్, కొల్లు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## సమస్యలు పరిష్కారించాలంటూ సీఐటీయూ ఆధ్వర్యంలో మున్సిపాలిటీ ఎదుట ధర్నా

మిర్యాలగూడ, జూన్ 19,( ప్రజాజ్యోతి ):
మిర్యాలగూడ మున్సిపాలిటీలో పనిచేస్తున్న కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్, ఎన్ఎంఆర్, ఎఫ్ఎస్‌పీ తదితర మున్సిపల్ కార్మికుల న్యాయమైన సమస్యలను వెంటనే పరిష్కరించా



లని డిమాండ్ చేస్తూ శుక్రవారం సీఐటీయూ ఆధ్వర్యంలో మిర్యాలగూడ మున్సిపాలిటీ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ నాయకులు మల్లు గౌతమరెడ్డి, రవినాయక్ లు మాట్లాడుతూ, మున్సిపల్ కార్మికులకు రెండో పీఆర్సీ ప్రకారం నెలకు రూ.26,000 వేతనం అమలు చేయాలని, రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న మున్సిపల్ కార్మికుల 8 గంటల పని విధానాన్ని అమలు చేయాలని, కార్మికులకు రెయిన్‌కోట్లు, సేఫ్టీ షూస్, గ్లౌజులు, మాస్కులు, బెల్టులు తదితర రక్షణ సామగ్రిని అందించాలని డిమాండ్ చేశారు.అదేవిధంగా కార్మికులందరికీ ఈఎస్ఐ, ఈపీఎఫ్ సౌకర్యాలు కల్పించాలని, కార్మికుల మరణించిన సందర్భంలో ఖర్చుల నిమిత్తం రూ.30,000 ఆర్థిక సహాయం అందించాలనికోరారు. అనారోగ్యానికి గురైన లేదా పని సమయంలో ప్రమాదాలకు గురైన కార్మికుల కుటుంబాలకు తగిన భద్రత, పరిహారం కల్పించాలని కోరారు. వేతనాలు ప్రతి నెలా సమయానికిచెల్లించాలని, బకాయి వేతనాలను వెంటనే విడుదల చేయాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, కార్మికులపై వేధింపులు, వివక్షనునిలిపివేయాలని, డ్రైవర్లు, పారిశుద్ధ్య కార్మికులు తదితర సిబ్బందికి న్యాయమైన హక్కులు అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. మున్సిపల్ కార్మికులు ప్రజారోగ్య పరిరక్షణలో కీలక పాత్ర పోషిస్తున్నప్పటికీ వారి సమస్యలు సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్నాయని, ప్రభుత్వం మరియు మున్సిపల్ అధికారులు వెంటనే స్పందించి సమస్యలను పరిష్కరించాలని సీఐటీయూ నాయకులు కోరారు. లేనిపక్షంలో ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వీరేపల్లి వెంకటేశ్వర్లు, ఈ ధర్నాలో మున్సిపల్ కార్మికులు, మోహన్ నాయక్, కళావతి, అబ్రహం, ఐశ్వారమ్మ, వెంకన్న, మధు,లాలు, దశ్రు, సేవ,వెంకటి తదితరులు పాల్గొన్నారు.

## రోగులకు పండ్లు పంపిణీ

మోత్కూరు, జూన్ 19 (ప్రజా జ్యోతి):
ఏఐసీసీ అగ్రనేత, లోక్ సభ ప్రతినేత రాహుల్ గాంధీ పుట్టినరోజు సందర్భంగా శుక్రవారం మోత్కూరు మున్సిపల్ చైర్పర్సన్ గడ్డం స్వప్న సోమనర్సయ్య ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ పేలపూడి వెంకటేశ్వర్లు చౌదరి, యూత్ కాంగ్రెస్ జిల్లా మాజీ కార్యదర్శి మందుల సురేష్, మాజీ వార్డు సభ్యులు జినుకల కనకయ్య, ఎడ్ల శ్రీనివాస్ ,యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు సుంకిశాల అనిల్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కూరెళ్ళ శ్రీరాములు, మెంట యాదగిరి, సోషల్ మీడియా కన్వీనర్ పాలోజు శేఖర చారి, పల్లె బిక్షం, కళ్ళెం కృష్ణ, జంగా సురేష్, నవీన్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.



## టీబీ రహిత తెలంగాణ లక్ష్యంగా నవభారత్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యూట్రిషన్ కిట్ల పంపిణీ

భువనగిరి,జూన్ 19(ప్రజాజ్యోతి):
టీబీ ముక్త్ భారత్ అభియాన్‌లో భాగంగా,నిర్వహిస్తున్న వంద రోజుల కార్యక్రమంలో నవభారత్ యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు సరగడ కరుణ్ జన్మదినాన్ని పురస్కరించుకుని జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో టీబీ వ్యాధిగ్రస్తులకు న్యూట్రిషన్ కిట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి మెడికల్ కాలేజీ,సూపరిం




టెండెంట్ డా. అరుణ కుమారి,ఆర్ఎంఓ డా. జయలక్ష్మి , టీబీ ప్రోగ్రామ్ ఆఫీసర్ డా.వంశీకృష్ణ,డా. రాజేందర్ నాయక్, నవభారత్ యూత్ సభ్యులు వినయ్,గోపి తదితరులు హాజరయ్యారు.ఈ సందర్భంగా సూపరిం టెండెంట్ డా.అరుణ కుమారి మాట్లాడుతూ, యువత సేవా దృక్పథంతో టీబీ వ్యాధిగ్రస్తులకు పోషకాహార కిట్లు అందించడం అభినంద నీయమని పేర్కొన్నారు. సమాజంలో సేవాభావంతో ముందుకు,వస్తున్న యువత ఇతరులకు ఆదర్శంగా నిలుస్తుందని అన్నారు. నవభారత్ యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు సరగడ కరుణ్ మాట్లాడుతూ, జిల్లాలో వివిధ సేవా, అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని తెలిపారు.తన జన్మదినం సందర్భంగా టీబీ వ్యాధిగ్రస్తులకు న్యూట్రిషన్ కిట్లు పంపిణీ చేయడం ఎంతో సంతోషంగా ఉందని, ప్రతి ఒక్కరూ టీబీ రహిత తెలంగాణ సాధనకు తమ వంతు సహకారం అందించాలని కోరారు.

## వార్డుల్లో నీటి సమస్యను పరిష్కరించాలని వినతి

భువనగిరి,జూన్ 19(ప్రజాజ్యోతి):
భువనగిరి పట్టణంలోని హనుమాన్ వాడ,సంజీవ్ నగర్, బంజారాహిల్స్,కుమ్మరివాడ,శ్రుతి నగర్,పలు వార్డుల్లో నెలకొన్న తాగునీటి సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కోరుతూ భారతీయ జనతా పార్టీ నాయకులు,మునిసిపల్ కమిషనర్ కి వినతి పత్రాన్ని సమర్పించారు.ఈసందర్భంగా



బిజెపి పట్టణ అధ్యక్షులు రత్నపురం బలరామ్ మాట్లాడుతూ,పట్టణంలోని అనేక వార్డుల్లో తాగునీటి సరఫరా సక్రమంగా లేకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ముఖ్యంగా వేసవి కాలంలో నీటి కొరత మరింత తీవ్రమైందని,ప్రజలకు తగిన మోతాదులో స్వచ్ఛమైన తాగునీటిని అందించేందుకు మునిసిపల్ అధికారులు వెంటనే చర్యలు చేపట్టాలని కోరారు.అలాగే,దెబ్బతిన్న పైప్‌లైన్ల మరమ్మతులు, తాగునీటి పంపిణీ వ్యవస్థలో ఉన్న లోపాల సవరణ, అవసరమైన ప్రాంతాల్లో అదనపు నీటి ట్యాంకర్ల ఏర్పాటు,వంటి చర్యలను చేపట్టాలని వినతి పత్రంలో పేర్కొన్నారు.ప్రజల ప్రాథమిక అవసరమైన తాగునీటి సమస్యను పరిష్క రించడంలో అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని, సమస్యలు పరిష్కారం అయ్యే వరకు బీజేపీ ప్రజల తరపున పోరాటం కొనసాగి స్తుందని నాయకులు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ వంగేటి సుచరిత,బండారు స్వర్ణలత,యాట వెంకటేష్,తుమ్మల నగేష్, గాయపాక పృథ్వీ రాజ్, గున్నల తిరుమలేష్, కారుపాటి రాజు,కానుకుంట్ల రమేష్ కోటి,బండారు శివ శంకర్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మోత్కూరు మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడిగా పైళ్ల నర్సిరెడ్డి నియామకం

మోత్కూరు, జూన్ 19 (ప్రజా జ్యోతి):
మోత్కూరు మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడిగా పైళ్ల నర్సిరెడ్డిని నియమిస్తూ తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్ శుక్రవారం నియామక ఉత్తర్వులు అందజేశారు. మోత్కూరు



మండలంలోని సర్పంచ్‌ల అభిప్రాయాలు, సూచనల మేరకు పైళ్ల నర్సిరెడ్డిని మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడిగా నియమించినట్లు ఎమ్మెల్యే మందుల సామెల్ తెలిపారు. ఈ సందర్భంగా పైళ్ల నర్సిరెడ్డి మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి మోత్కూరు మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడిగా నియమించిన ఎమ్మెల్యే మందుల సామెల్ కి, భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డికి, మండలంలోని అన్ని గ్రామాల సర్పంచ్‌లకు హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలిపారు. సర్పంచ్‌ల సమస్యల పరిష్కారం, గ్రామాల అభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం సమన్వయంతో పని చేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల, జిల్లా స్థాయి కాంగ్రెస్ నాయకులు, ప్రజా ప్రతినిధులు, సర్పంచ్‌లు, పార్టీ కార్యకర్తలు పాల్గొని పైళ్ల నర్సిరెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు.

## జీకే తండా ప్రభుత్వ పాఠశాలలో
# సర్పంచ్ పిల్లల ప్రవేశం ప్రభుత్వ బలోపేతానికి పిలుపు



**ఇందల్వాయి ( ప్రజా జ్యోతి) జూన్.19**
ఇందల్వాయి మండల కేంద్రంలోని జీకే తాండ గ్రామపంచాయతీ పరిధిలో గ్రామ సర్పంచ్ శిరీష మహిపాల్ తన ఇద్దరు పిల్లలను ఈరోజు స్థానిక ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య మెరుగైన సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. జీకే తాండ గ్రామంలోని ప్రతి తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పించి విద్యాభ్యాసం చేయించాలని కోరారు. ప్రభుత్వ బడులను మరింత బలోపేతం చేయాలంటే గ్రామ ప్రజల సహకారం అవసరమని ఆమె పేర్కొన్నారు ప్రైవేట్ పాఠశాలల కంటే ప్రభుత్వ పాఠశాలల్లో కూడా ఉత్తమ విద్య అందుతుందని అందువల్ల గ్రామంలోని ప్రతి విద్యార్థి ప్రభుత్వ పాఠశాలలోనే చేరేలా తల్లిదండ్రులు ముందుకు రావాలని విజ్ఞప్తి చేశారు. సర్పంచ్ తన సొంత పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించడం గ్రామ ప్రజల్లో ప్రభుత్వ విద్య వ్యవస్థ పై విశ్వాసాన్ని పెంపొందించే చర్యగా పలువురు అభిప్రాయపడ్డారు. గ్రామ పెద్దలు తల్లిదండ్రులు స్థానిక ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## భారత వైమానిక దళంలో (అగ్నివీర్‌వాయు)
# ఎంపికైన సత్యశోధక్ పాఠశాల పూర్వ విద్యార్థి
### - సత్కరించిన ప్రిన్సిపాల్ ఆర్ నర్సయ్య



**సిరికొండ( ప్రజా జ్యోతి )జూన్ 19**
భారత వైమానిక దళంలో అగ్నివీర్‌వాయు గా సత్యశోధక్ పాఠశాల పూర్వ విద్యార్థి రావుట్ల జగదీష్ ఎంపిక కావడం పాఠశాలకు గర్వకారణమని తెలియజేయడానికి సంతోషిస్తున్నాము. దేశ రక్షణలో కీలకమైన వైమానిక దళంలో సేవలందించే అవకాశాన్ని పొందిన ఆయన విజయాన్ని పురస్కరించుకుని శుక్రవారం పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఆర్. నర్సయ్య ప్రత్యేక జ్ఞాపిక అందజేసి ఘనంగా సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతానికి చెందిన విద్యార్థి తన కృషి, క్రమశిక్షణ, అంకితభావంతో భారత వైమానిక దళంలో స్థానం సంపాదించడం ఎంతో అభినందనీయమని పేర్కొన్నారు. యువత తమ లక్ష్యాల సాధనకు నిరంతర శ్రమ, పట్టుదల మరియు దేశభక్తిని అలవర్చుకుంటే ఉన్నత శిఖరాలను అధిరోహించగలరని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు మరియు సిబ్బంది పాల్గొని జగదీష్‌ను అభినందించడమైనది.

## వ్యవసాయ కమిషన్ సభ్యులు గడుగు గంగాధర్
# ఇంటిని పరిశీలించిన ఎమ్మెల్యే
### - షార్ట్ సర్క్యూట్‌తో వ్యవసాయ కమిషన్ సభ్యుడి ఇంట్లో అగ్నిప్రమాదం
### - ప్రమాద స్థలాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే



**నిజామాబాద్ రూరల్ ప్రజా జ్యోతి)జూన్ 19**
రాష్ట్ర వ్యవసాయ కమిషన్ సభ్యులు గడుగు గంగాధర్ ఇంట్లో గత రాత్రి షార్ట్ సర్క్యూట్ కారణంగా అగ్నిప్రమాదం సంభవించింది. ఈ విషయం తెలుసుకున్న నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డా. ఆర్. భూపతి రెడ్డి శుక్రవారం జిల్లా కేంద్రంలోని ఆదర్శ నగర్ లో గల వారి ఇంటికి వెళ్లి పరామర్శించారు. ఈ సందర్భంగా ప్రమాదానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. ప్రమాదం



జరిగిన స్థలాన్ని పరిశీలించారు. ఎటువంటి ప్రాణ నష్టం జరగకపోవడం అదృష్టంగా భావిస్తున్నామన్నారు. కాగా గత అర్ధరాత్రి షార్ట్ సర్క్యూట్ కారణంగా ఇంట్లో అగ్నిప్రమాదం చోటుచేసుకోగా.. ఇంట్లోనే ఫర్నీచర్ సామగ్రి దగ్ధమైంది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట ఏఎంసి చైర్మన్ ముప్ప గంగారెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు భాస్కర్ రెడ్డి, అమృతాపూర్ గంగాధర్,పొలసాని శ్రీనివాస్, బాల్ రాజు, శ్యాంసన్, ధర్మాగౌడ్, తదితరులు పాల్గొన్నారు.



## విద్యారంగ సమస్యలు
# పరిష్కరించాలని పిడిఎస్‌యూ వినతి




**నిజామాబాదు ప్రజాజ్యోతి జూన్ 19:**
ప్రభుత్వ మరియు ప్రైవేటు పాఠశాలల్లో నెలకొన్న పలు సమస్యలను పరిష్కరించాలని కోరుతూ పి డి ఎస్ యూ నగర కమిటీ ఆధ్వర్యంలో రూరల్ ఎం ఈ ఓ గారికి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా పి డి ఎస్ యూ నగర అధ్యక్ష కార్యదర్శులు ఎండి. నసీర్, ఆల్గోట్ సృజన్ లు మాట్లాడుతూ,నాయకులు మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరత, మౌలిక వసతుల లేమి, తాగునీరు, మరుగుదొడ్లు, ఫర్నిచర్ వంటి సౌకర్యాల కొరత విద్యార్థుల విద్యాభ్యాసంపై ప్రతికూల ప్రభావం చూపుతున్నాయని తెలిపారు. వెంటనే ఖాళీ ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేసి, అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలను కల్పించాలని డిమాండ్ చేశారు. అలాగే ప్రైవేటు పాఠశాలలు ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనలను పాటిస్తూ పారదర్శకంగా వ్యవహరించాలని, అధిక ఫీజుల వసూళ్లు, పుస్తకాలు, యూనిఫార్ములు, ఇతర వస్తువులను బలవంతంగా కొనుగోలు చేయించే విధానాలను అరికట్టాలని కోరారు. విద్యా హక్కు చట్టం ను కచ్చితంగా అమలు చేసి విద్యార్థుల హక్కులను పరిరక్షించాలని విజ్ఞప్తి చేశారు. విద్యను వ్యాపారంగా కాకుండా సామాజిక బాధ్యతగా చూడాలని, విద్యార్థులకు నాణ్యమైన విద్య అందేలా ప్రభుత్వం తగిన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పి డి ఎస్ యూ నగర నాయకులు నితిన్, మణితేజ, శ్రీశాంత్,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అన్నారం గ్రామంలో ఘనంగా
# సామూహిక అక్షరాభ్యాసం: పాఠ్యపుస్తకాల పంపిణీ

**బీర్కూర్, జూన్ 19 (ప్రజాజ్యోతి):** బీర్కూర్ మండలం అన్నారం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కొత్తగా పాఠశాలలో చేరిన చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించి, విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ కవితా పండరి, ఉప సర్పంచ్ నీరడి సాయిలు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, జీపీఓ హనుమాన్లు పాల్గొని విద్యార్థులకు పాఠ్యపుస్తకాలను అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల హెచ్‌ఎం గోపాల్ మాట్లాడుతూ, ప్రతి విద్యార్థి విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, తల్లిదండ్రులు పిల్లలను క్రమం తప్పకుండా పాఠశాలకు పంపించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కృష్ణ రెడ్డి, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు, తల్లిదండ్రులు, గ్రామస్థులు పాల్గొన్నారు.





## కోటగిరి అయ్యప్ప స్వామి ఆలయంలో ఉండి చోరీ విషయం
# కేసు విషయమై కోటగిరి పోలీస్ స్టేషన్లో ప్రెస్‌మీట్
### - బోధన్ ఏసిపి శ్రీనివాస్ వివరాలు

**కోటగిరి, జూన్ 19, ప్రజాజ్యోతి.**
కోటగిరి పోలీస్ స్టేషన్ పరిధిలో శ్రీ సాయి అయ్యప్ప ఆలయంలోఈనెల 17వ తారీఖున రాత్రి జరిగిన హుండీ దొంగతనం కేసు స్థానికంగా చర్చనీయాంశంగా మారిన విషయం అందరికీ తెలిసిందే. అయ్యప్ప ఆలయంలో హుండీ దొంగతనం కేసులో కోటగిరి పోలీసులు చాకచక్యంగా వ్యవహరించి రెండు రోజుల్లోనే దొంగలను పట్టుకున్నట్లు బోధన్ ఏసిపి శ్రీనివాస్ తెలిపారు. ఈ మేరకు శుక్రవారం కోటగిరి పోలీస్ స్టేషన్ లో ప్రెస్ మీట్ నిర్వహించిన ఏసిపి శ్రీనివాస్ దొంగతనం జరిగిన తీరును, దొంగను పట్టుకున్న వివరాలను వెల్లడించారు. ఈ సందర్భంగా ఏసీపీ శ్రీనివాస్ మాట్లాడుతూ. అయ్యప్ప ఆలయంలో జరిగిన దొంగతనంలో అనుమానితులను గుర్తించి సిసి ఫుటేజ్ ఆధారంగా పోలీసులతో రెండు బృందాలను ఏర్పాటు చేసి గాలింపు చేపట్టినట్లు చెప్పారు. శుక్రవారం కోటగిరి మండల కేంద్రంలో ఎస్సై శ్రీనివాస్,, హెడ్ కానిస్టేబుల్ బస్వంత్ రావు, కానిస్టేబుల్ యాదగిరిలు, కొల్లూరు రమేష్ ఇంటి వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా ఓ వ్యక్తి అనుమానాస్పదంగా కనిపించారు. అతని విచారించే క్రమంలో పారిపోతుండగా పట్టుకుని అయ్యప్ప ఆలయంలో సిసి ఫుటేజ్ లో రికార్డు అయిన వ్యక్తిగా గుర్తించి అతడిని ఆధీనంలోకి తీసుకుని స్టేషన్ కు తీసుకొచ్చి విచారించగా అయ్యప్ప ఆలయంలో దొంగతనం చేసిన ఇద్దరు వ్యక్తుల్లో ఒక వ్యక్తిగా గుర్తించారు. బోధన్ మండలం బెల్లాల్ కు చెందిన రాజు గా అతనిని గుర్తించిన పోలీసులు బీర్కూర్ మండలం మల్లాపూర్ కు చెందిన ఏడుకొండలు అనే మరో వ్యక్తితో కలిసి ఈ దొంగతనానికి పాల్పడినట్లు నిర్ధారించారు. హుండీలో ఉన్న 62 వేల రూపాయలను రాజు, ఏడుకొండలు చెరిసగం పంచుకోగా రాజు వద్ద నుండి 21,660 రూపాయల నగదును,ఓ స్కూటీని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. త్వరలోనే పరారీలో ఉన్న ఏడుకొండలు అనే వ్యక్తిని పట్టుకుంటామని ఏసిపి తెలిపారు. ఈ కేసులో దొంగలను పట్టుకునేందుకు చాకచక్యంగా వ్యవహరించిన ఎస్సై శ్రీనివాస్,, హెడ్ కానిస్టేబుల్ బస్వంత్ రావును, కానిస్టేబుల్ యాదగిరిని ఏసిపి ప్రత్యేకంగా అభినందించారు. ప్రతి ఒక్కరూ సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకుంటే నేరాల నియంత్రణ సాధ్యమవుతుందని అన్నారు. అనుకోకుండా ఏవైనా నేరాలు జరిగితే సీసీ కెమెరాల ఆధారంగా వెంటనే వాటిని ఛేదించే ఆస్కారం ఉంటుందని చెప్పారు. ఈ ప్రెస్ మీట్ లో కోటగిరి ఎస్సై శ్రీనివాస్ యాదవ్, హెడ్ కానిస్టేబుల్ బస్వంత్ రావు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



# నందిపేటలో విషాదం..
# అప్పుల భారంతో హార్డ్‌వేర్ వ్యాపారి బలవన్మరణం
### - కస్టమర్లు బాకీలు చెల్లించకపోవడంతో తీవ్ర ఆర్థిక ఇబ్బందులు - గడ్డిమందు తాగి చికిత్స పొందుతూ మృతి

**నందిపేట, ప్రజాజ్యోతి:**
నందిపేట మండల కేంద్రంలో ఓ విషాదకర ఘటన చోటుచేసుకుంది. ఆర్థిక ఇబ్బందులు, అప్పుల భారాన్ని తట్టుకోలేక స్థానిక హార్డ్‌వేర్ వ్యాపారి ఎర్రం పవన్ కుమార్ (45) బలవన్మరణానికి పాల్పడగా, ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఈ ఘటన కుటుంబ సభ్యులతో పాటు స్థానిక వ్యాపార వర్గాలను తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది. పోలీసులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. నందిపేటకు చెందిన ఎర్రం పవన్ కుమార్ చాలా సంవత్సరాలుగా మండల కేంద్రంలో 'రాజేష్ హార్డ్‌వేర్' పేరుతో దుకాణం నిర్వహిస్తూ జీవనం సాగిస్తున్నారు. వ్యాపారాన్ని విస్తరించేందుకు వివిధ మార్గాల్లో అప్పులు చేసి హార్డ్‌వేర్ సామగ్రిని కొనుగోలు చేశారు. అయితే దుకాణం నుంచి మెటీరియల్ తీసుకెళ్లిన పలువురు కస్టమర్లు నెలలు గడిచినా బాకీలు చెల్లించకపోవడంతో ఆయన ఆర్థిక పరిస్థితి క్రమంగా దిగజారింది. ఒకవైపు మార్కెట్‌లో చేసిన అప్పులు, మరోవైపు వాటిపై పెరుగుతున్న వడ్డీలు, రావాల్సిన బకాయిలు అందకపోవడం వల్ల పవన్ కుమార్ తీవ్ర ఆర్థిక ఒత్తిడికి గురయ్యారు. వ్యాపారం ఆశించిన స్థాయిలో సాగకపోవడంతో పాటు అప్పుల ఒత్తిడి రోజురోజుకూ పెరుగుతుండటంతో ఆయన మానసికంగా కుంగిపోయినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఇటీవల కాలంలో తరచూ ఆందోళనకు గురవుతూ కుటుంబ సభ్యులతో తన సమస్యలను పంచుకునేవారని పేర్కొన్నారు. ఈ క్రమంలో ఈ నెల 17వ తేదీన లక్కంపల్లి శివారు ప్రాంతానికి వెళ్లిన పవన్ కుమార్ గడ్డిమందు (క్రిమిసంహారక మందు) తాగి అపస్మారక స్థితిలో పడిపోయారు. విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు, స్థానికులు వెంటనే ఆయనను జిల్లా కేంద్రంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. అక్కడ వైద్యులు అత్యవసర చికిత్స అందించినప్పటికీ ఆరోగ్య పరిస్థితి విషమించి గురువారం సాయంత్రం మృతి చెందినట్లు వైద్య వర్గాలు తెలిపాయి. మృతుడి భార్య హారిక ఇచ్చిన ఫిర్యాదు మేరకు నందిపేట పోలీసులు కేసు నమోదు చేశారు. మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించి కుటుంబ సభ్యులకు అప్పగించారు. ఘటనపై అన్ని కోణాల్లో దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు ఎస్ఐ వినయ్ తెలిపారు.



## గజ్యానాయక్
# తండాలో బాల గ్రామసభ



**మాచారెడ్డి జూన్ 19.(ప్రజాజ్యోతి)**
మాచారెడ్డి మండలం గజ్యానాయక్ తాండ లో సర్పంచ్ రావుల వినోద అధ్యక్షతన బాల గ్రామసభ నిర్వహించి పాఠశాల విద్యార్థుల సమస్యలపై చర్చించి వారికి కావాల్సిన మౌలిక సదుపాయాలు సమకూరుస్తామని అందుకు అనుగుణంగా గ్రామ అభివృద్ధి ప్రణాళిక తయారు చేయనున్నట్లు సర్పంచ్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి దర్శన్ ఉప సర్పంచ్ బిక్షపతి మరియు వార్డు సభ్యులు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు
## ఘనంగా నిర్వహించిన కాంగ్రెస్ నాయకులు





**మాచారెడ్డి జూన్ 19. (ప్రజాజ్యోతి)**
అఖిల భారత కాంగ్రెస్ పార్టీ అగ్రనేత లోక్ సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ జన్మదిన సందర్భంగా మాచారెడ్డి మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో మాచారెడ్డి మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు చెల్లాపురం రాజిరెడ్డి పండ్ల పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు యువకులు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది. మహమ్మద్ షాదుల్, శ్రీశైలం, రాకేష్, బన్నీ, సంతోష్ రెడ్డి, మల్లేష్, రవి, రాజ్ కుమార్, రమేష్, మహేష్, ప్రశాంత్, భాను, రవీందర్ తదితరులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది.

## స్వర్ణకారుల సమస్యల పరిష్కారానికి
# చర్యలు తీసుకోవాలి: మియాపూరం శశి కాంత్
### - బీర్కూర్ మండల స్వర్ణకార సంఘం ఆధ్వర్యంలో తహసీల్దార్‌కు వినతిపత్రం



**బాన్సువాడ ఆర్‌సి, జూన్ 19 (ప్రజా జ్యోతి):**
స్వర్ణకారుల సంక్షేమం కోసం ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయడంతో పాటు పలు డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని కోరుతూ బీర్కూర్ మండల స్వర్ణకార సంఘం ఆధ్వర్యంలో మండల తహసీల్దార్‌కు శుక్రవారం వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకుడు మియాపురం శశికాంత్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనలో విశ్వబ్రాహ్మణ స్వర్ణకారుల పాత్ర ఎంతో కీలకమైందని పేర్కొన్నారు. రాష్ట్రం ఏర్పడిన అనంతరం స్వర్ణకారుల జీవన పరిస్థితులు మెరుగుపడతాయని ఆశించినప్పటికీ, నానాటికీ వారి ఆర్థిక పరిస్థితి దిగజారుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. స్వర్ణకారుల అభివృద్ధి, సంక్షేమం కోసం ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని, 50 సంవత్సరాలు నిండిన ప్రతి స్వర్ణకారుడికి నెలకు రూ.5,000 పెన్షన్ మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. స్వర్ణకారుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి తగిన చర్యలు చేపట్టేలా చూడాలని తహసీల్దార్‌ను విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మండల స్వర్ణకార సంఘం అధ్యక్షుడు మియాపురం సూర్యప్రకాశ్, అవుసలి మరియు సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## అకాల మరణం చెందిన
# కుటుంబానికి రూ.20 వేల ఆర్థికసాయం



**బీర్కూర్ (ప్రజాజ్యోతి) జూన్ 19:** మండలంలోని గ్రామానికి చెందిన కమ్మరి పండరి ఇటీవల అకాల మరణం చెందడంతో ఆయన కుటుంబం తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో పడింది. కుటుంబ పరిస్థితిని గుర్తించిన గ్రామ యువకుడు మేరు భరత్ సామాజిక సేవకుడు సితలే రమేష్‌ను సంప్రదించగా, ఆయన తన వాట్సాప్ స్టేటస్ ద్వారా విరాళాల సేకరణ చేపట్టారు. గ్రామస్తులు, దాతల సహకారంతో రూ.20 వేల నగదును సమీకరించి మృతుడి కుటుంబ సభ్యులకు అందజేసి అండగా నిలిచారు. ఈ సందర్భంగా గ్రామ యువకులు ఇటువంటి క్లిష్ట సమయంలో బాధిత కుటుంబాలకు ప్రతి ఒక్కరూ తమ వంతు సహాయం అందించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సితలే రమేష్, మేరు భరత్, అబ్దుల్ నయీం, గంధ్యతం రమేష్, పెంకి రమేష్, నారం ప్రవీణ్, శ్రీకాంత్, పరచు ప్రవీణ్, మేకల మహేష్ తదితర గ్రామ యువకులు పాల్గొన్నారు.

# నాగిరెడ్డిపేట్ ఇంచార్జి ఏపీఎంగా కొమ్మ దత్తు
### - బాధ్యతలు స్వీకరణ



**నాగిరెడ్డి పేట్, జూన్19 (ప్రజాజ్యోతి);**
నాగిరెడ్డి పేట్ ఇంచార్జి ఏపీఎంగా కొమ్మ దత్తు శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటి వరకు ఇక్కడ ఎల్లారెడ్డి ఏపీఎం రాంనారాయణ గౌడ్ ఇంచార్జి ఏపీఎంగా కొనసాగారు. దింతో జిల్లా అధికారులు ధర్మారెడ్డిలో సీసీ గా విధులు నిర్వహిస్తున్న దత్తును ఇంచార్జి ఏపీఎంగా నియమించడంతో ఆయన మండల కేంద్రంలోని మహిళా సమాఖ్య కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. ఇంచార్జి ఏపీఎం గా బాధ్యతలు స్వీకరించిన దత్తును మహిళా సమాఖ్య అధ్యక్షురాలు బెస్త శాంత,సీసీలు, సమాఖ్య సిబ్బంది శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఏపీఎంలు నారాయణ,నజీర్, రషీద్,రవి,అకౌంటెంట్ రాజు, సిబ్బంది పాల్గొన్నారు.

## విధులకు గైర్హాజర్ అయితే చర్యలు తప్పవు

● హెచ్చరించిన జిల్లా విద్యాధికారి రాజు

**కొల్చారం (ప్రజాజ్యోతి ) జూన్ 19 :** విద్యను బోధించాల్సిన ఉపాధ్యాయులు పాఠశాలకు గైర్హాజర్ అయితే తప్పకుండా చర్యలు తీసుకుంటామని జిల్లా విద్యాధికారి రాజు హెచ్చరించారు. మండలంలోని పోతం శెట్టిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను శుక్రవారం జిల్లా విద్యాధికారి రాజు సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థుల విద్యా ప్రగతి, మౌలిక వసతులు, బోధన–అభ్యాస కార్యక్రమాలను పరిశీలించి ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. అనంతరం విద్యార్థినీ, విద్యార్థులకు నోట్‌బుక్స్ పాఠ్యపుస్తకాలను పంపిణీ చేశారు , విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకుని ఉన్నత లక్ష్యాలను సాధించాలని సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థులు, ఉపాధ్యాయులు జిల్లా




విద్యాధికారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు (ఎంఈఓ )కె. ఉమారాణి, ఉపాధ్యాయులు సంగయ్య, మధుకర్, సిద్ధిరాములు, పోచయ్య, తులసి, శ్రీనివాస్, సునీత మండల వనరుల కేంద్రం సిబ్బంది సంపత్ కుమార్, రాజశేఖర్, శ్రీనివాస్, రాములు ఉన్నారు.

## జర్నలిస్టుల సంక్షేమమే ధ్యేయం

● టీయుడబ్ల్యూ జె జిల్లా అధ్యక్షులు శంకర్ దయాల్ చారి

**కొల్చారం (ప్రజాజ్యోతి ) జూన్ 19 :** జర్నలిస్టుల సంక్షేమమే ధ్యేయంగా టియుడబ్ల్యూ జే యూనియన్ కృషి చేస్తుందని ఆ సంస్థ జిల్లా చైర్మన్ శంకర్ దయాల్ చారి స్పష్టం చేశారు. శుక్రవారం మెదక్ జిల్లా మండల కేంద్రమైన కొల్చారం లో ప్రసిద్ధ జైన ఆలయం వద్ద టియు డబ్ల్యూ జె యూనియన్ లో సభ్యత్వ నమోదు సమావేశం శుక్రవారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి శంకర్ దయాల్ చారితోపాటు, టీయూడబ్ల్యూజే నాయకులు తిమ్మన్నగారి శ్రీధర్, సంతోష్ హాజరయ్యారు. అనంతరం జిల్లా అధ్యక్షుడు శంకర్ దయల్ చారి మాట్లాడుతూ టియుడబ్ల్యూ జే పాత్రికేయుల సంక్షేమానికి, అభివృద్ధికి, సమస్యల పరిష్కారానికి విశేషంగా కృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల సీనియర్ నాయకులు చౌరి







గారి నాగభూషణం, రామకృష్ణ గౌడ్, అశోక్ గౌడ్, బిక్షపతి నేత, టి శ్రీధర్, రాజు ,రమేష్ ,భూపాల్ ,నవీన్, వంశీ ,శ్రీధర్ ,అనిల్ చారి,రవి భూమయ్య, ప్రవీణ్ , శ్రీశైలం, పురుషోత్తం ,యేసురత్నం, నర్సిములు,శ్రీను ,లక్ష్మీనారాయణ యాదగిరి ,గోపాల్ , సిద్దు తదితరులు పాల్గొన్నారు.

## ప్రాథమిక పాఠశాలలో సామూహిక అక్షరాభ్యాసం

**సిద్దిపేటఅర్బన్, జూన్19 (ప్రజాజ్యోతి):-** సిద్దిపేట అర్బన్ మండలం పొన్నాల గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో సామూహిక అక్షరాభ్యాసం నిర్వహించారు. ప్రధానోపాధ్యాయులు చిన్ని శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం ఒకటవ తరగతి విద్యార్థులకు పాఠశాల ఆవరణలోని సరస్వతీ విగ్రహం వద్ద వేదమంత్రాలతో సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గ్రామ సర్పంచ్ వెంకటయ్య, ఉప సర్పంచ్ సంపత్ లు హాజరై మాట్లాడుతూ విద్యార్థులను ఉన్నత విద్యావంతులుగా తీర్చిదిద్దాలని కోరుతూ, ప్రభుత్వ పాఠశాలలో రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని తల్లిదండ్రులను కోరారు. కార్యక్రమం అనంతరం పాఠశాలలోని విద్యార్థులందరికీ పాఠ్యపుస్తకాలు నోట్ బుక్ లు పంపిణీ చేశారు. ఈ



కార్యక్రమంలో పాఠశాల ఏఏపీసీ చైర్మన్ ఈశ్వరమ్మ, గ్రామ వార్డ్ మెంబర్ కనకయ్య, ఉపాధ్యాయులు వేణుగోపాల చారి, సౌజన్య సుధా, శ్రీవిద్య, రెడ్డి స్వప్న, శిరీష, మేఘమాల, పాఠశాల శ్రేయోభిలాషి నల్ల నాగుల శ్రీనివాస్, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

### మధ్యాహ్న భోజనాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన

## సర్పంచ్ ముచ్చమర్రి అనురాధ రమేష్

**దౌల్తాబాద్, జూన్ 19 : ( ప్రజా జ్యోతి)** జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన సర్పంచ్ ముచ్చమర్రి అనురాధ రమేష్ . శుక్రవారం మండల కేంద్రంలోని బాలుర ఉన్నంత పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి విద్యార్థులకు అందిస్తున్న భోజన నాణ్యత, పరిశుభ్రత, వంటశాల నిర్వహణ తదితర అంశాలను పరిశీలించారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత సిబ్బందికి సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని



మెనూ ప్రకారం అందజేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఆది బాలకృష్ణ, పంచాయతీ కార్యదర్శి రాజగోపాల్ ,పాఠశాల ఉపాధ్యాయులు అనిల్ అంగన్వాడి టీచర్ ఆశ వర్కర్లు తోపాటు తదితరులు పాల్గొన్నారు.

### ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు

## బ్యాగ్‌ల పంపిణీ అభినందనీయం

● సంజీవని మెడికల్ హాల్ ఆధ్వర్యంలో బ్యాగుల పంపిణీ

**సిద్దిపేట అర్బన్, జూన్19 (ప్రజాజ్యోతి):-** ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు బ్యాగ్‌లు పంపిణీ చేయడం అభినందనీయమని ఇమాంబాద్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు సురంపెల్లి రేఖఅన్నారు. శుక్రవారం సిద్దిపేట అర్బన్ మండలం ఇమాంబాద్ ప్రాథమికోన్నత పాఠశాల లో సిద్దిపేట సంజీవని మెడికల్ హాల్ ముత్యాల తిరుపతి 20000 రూపాయల విలువ గల స్కూల్ బ్యాగ్ లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశం లో ప్రధానోపాధ్యాయురాలు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు ముత్యాల తిరుపతి బ్యాగులను పంపిణీ చేయడం అభినందించదగ్గ విషయం అన్నారు. ప్రభుత్వ విద్యా సంస్థలలో చదివే విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని తెలిపారు. ప్రభుత్వ పాఠశాల లో చదివే విద్యార్థులకు నాణ్యత కూడిన మధ్యాహ్న భోజనం, వారానికి మూడు గుడ్లు రాగి జావా, ఉచితంగా పుస్తకాలు,నోట్ బుక్ లు అందజేయడం జరుగుతుందని అన్నారు . ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులను చేర్పించి ప్రభుత్వ విద్యను బలోపేతం చెయ్యాలని కోరారు. అనంతరం సంజీవని మెడికల్ హాల్ ముత్యాల తిరుపతి ని పాఠశాల సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు రాకేష్, రోజా, జంగిటి చందు విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



## చదువే భవిష్యత్‌కు బంగారు బాట

● ప్రతి చిన్నారి బడిబాట పట్టాలి ● ఎంఈఓ శంకర్
● సత్యసాయి ట్రస్ట్ ఆధ్వర్యంలో ఘనంగా సామూహిక అక్షరాభ్యాసం
● విద్యార్థులకు పలకలు, బలపాల పంపిణీ

**మెదక్ (ప్రజాజ్యోతి) జూన్ 19 :** చదువుతోనే సమాజంలో గుర్తింపు, గౌరవం, ఉన్నత స్థానం లభిస్తాయని మెదక్ ఎంఈఓ శంకర్ అన్నారు. మెదక్ పట్టణంలోని ఫతేనగర్ ప్రాథమికోన్నత పాఠశాలలో శ్రీ సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం విద్యా వేడుకగా మారింది. చిన్నారుల భవిష్యత్‌కు బలమైన పునాది వేయాలనే లక్ష్యంతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో విద్యార్థులకు పలకలు, బలపాలు పంపిణీ చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎంఈఓ శంకర్ మాట్లాడుతూ, విద్య అనేది వ్యక్తి జీవితాన్ని మాత్రమే కాకుండా కుటుంబం, సమాజం, దేశ అభివృద్ధిని కూడా ప్రభావితం చేసే శక్తివంతమైన సాధనమని పేర్కొన్నారు. ప్రతి తల్లిదండ్రి తమ పిల్లలను తప్పనిసరిగా పాఠశాలలో చేర్పించి నాణ్యమైన విద్య అందించాలని పిలుపునిచ్చారు. అక్షరాభ్యాసంతో ప్రారంభమయ్యే విద్యా ప్రయాణం ఉన్నత శిఖరాలకు చేర్చగలదని ఆయన అన్నారు. చిన్నారుల్లో విద్య పట్ల ఆసక్తి



పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు. శ్రీ సత్యసాయి సేవా సమితి ప్రతినిధులు మాట్లాడుతూ, విద్యార్థులకు అవసరమైన విద్యా సామగ్రి అందించడం ద్వారా







విద్యాభివృద్ధికి తమవంతు సహకారం అందిస్తున్నామని చెప్పారు. సమాజ సేవే లక్ష్యంగా ఇలాంటి కార్యక్రమాలను కొనసాగిస్తామని వెల్లడించారు. కార్యక్రమంలో విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. పాటలు, నృత్యాలు, దేశభక్తి ప్రదర్శనలతో చిన్నారులు తమ ప్రతిభను చాటుకున్నారు. తల్లిదండ్రులు,ఉపాధ్యాయులు,విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు రాజమణి, గౌస్ ఖురేషీ, ప్రధానోపాధ్యాయుడు దేవాజీ దేవాజీ అశోక్, ఉపాధ్యాయులు, సత్యసాయి సేవా సమితి సభ్యులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నీట్ (యూజీ)--2026 పరీక్ష నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి

● అభ్యర్థులు మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటించాలి ● జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్

**మెదక్ (ప్రజాజ్యోతి) జూన్ 19:** జిల్లాలో ఈ నెల 21న (ఆదివారం) మధ్యాహ్నం 2.00 గంటల నుండి సాయంత్రం 5.15 గంటల వరకు ప్రభుత్వ డిగ్రీ కళాశాల మెదక్ లో నిర్వహించనున్న నీట్ (యూజీ)--2026 పరీక్షను పారదర్శకంగా, ప్రశాం తంగా, సజావుగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. జిల్లా పరిధిలో ఏర్పాటు చేసిన 01 పరీక్షా కేంద్రం లో మొత్తం 481 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరుకానున్నారని ఆమె వెల్లడించారు. పరీక్షా నిర్వహణలో ఎలాంటి అవాంఛనీయ సంఘ టనలు చోటుచేసుకోకుండా సంబంధిత శాఖల అధికారులు సమన్వ యంతో పనిచేస్తున్నారని తెలిపారు. ఈ సందర్భంగా పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్‌టిఏ) జారీ చేసిన మార్గదర్శ కాలను తప్పనిసరిగా పాటించాలని కలెక్టర్ సూచించారు.

**అభ్యర్థులు వెంట తీసుకురావాల్సినవి**

ఎన్‌టిఏ వెబ్‌సైట్ నుంచి డౌన్‌లోడ్ చేసుకున్న అడ్మిట్ కార్డు
ఆధార్ కార్డు / పాన్ కార్డు / పాస్‌పోర్ట్ / స్టూడెంట్ ఐడీ వంటి ఒరిజినల్ ఫోటో గుర్తింపు కార్డు రెండు పాస్‌పోర్ట్ సైజ్ ఫోటోలు, ఒక పోస్ట్‌కార్డ్ సైజ్ ఫోటో
పారదర్శక (ట్రాన్స్‌పరెంట్) నీటి బాటిల్ మాత్రమే

**పాటించాల్సిన సూచనలు:**

అడ్మిట్ కార్డులో పేర్కొన్న గేట్ క్లోజింగ్ సమయం (మధ్యాహ్నం 1.30 గంటలు) కంటే ముందుగానే పరీక్షా కేంద్రానికి చేరుకోవాలి
ఇన్విజిలేటర్ సమక్షంలో ఓఎంఆర్ షీట్, హాజరు పట్టికపై సంతకాలు చేయాలి
పరీక్షా కేంద్రంలో ఎన్‌టిఏ అందించే బ్లాక్ బాల్ పాయింట్ పెన్ మాత్రమే ఉపయోగించాలి



**నిషేధిత వస్తువులు:**

స్వంత పెన్నులు, పెన్సిల్లు, రబ్బర్లు తీసుకురావద్దు ఓఎంఆర్ షీట్‌పై అనవసర గుర్తులు చేయరాదు అభ్యర్థులు పరీక్షా కేంద్రానికి రుమాలు, మొబైల్ ఫోన్, ఏ రకమైన గడియారం , బెల్ట్, ఆభరణాలు (ఉంగరాలు, గొలుసులు, చెవిపోగులు మొదలైనవి), ఎలక్ట్రానిక్ లేదా కమ్యూనికేషన్ పరికరాలు, పెన్సిల్, రబ్బరు, షార్పనర్, కరెక్షన్ ఫ్లూయిడ్ వంటి వస్తువులను తీసుకురావద్దు. పై పేర్కొన్న వస్తువులలో ఏదైనా అభ్యర్థి వద్ద ఉన్నట్లు గుర్తిస్తే, అతడిని/ఆమెను పరీక్షా కేంద్రంలోకి అనుమతించరు. పరీక్షా గదిలో మొబైల్ ఫోన్ లేదా ఇతర నిషేధిత వస్తువులు కలిగి ఉన్నట్లు తేలితే, అది తీవ్రమైన నిబంధనల ఉల్లంఘనగా పరిగణించబడుతుంది. అలాంటి సందర్భంలో అభ్యర్థి అభ్యర్థిత్వం (కాండిడేచర్ ) రద్దు చేయబడటంతో పాటు, భవిష్యత్తులో నిర్వహించే పరీక్షలకు కూడా అనర్హుడిగా ప్రకటించబడతారు. అభ్యర్థులు తమ పరీక్షా కేంద్రం చిరునామాను ముందుగానే ధృవీకరించుకుని, పరీక్షా రోజున సమయానికి కేంద్రానికి చేరుకునేలా తగిన ఏర్పాట్లు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. నీట్





(యూజీ)--2026 పరీక్షను విజయవంతంగా నిర్వహించేందుకు తల్లిదండ్రులు, అభ్యర్థులు పూర్తి సహకారం అందించాలని జిల్లా కలెక్టర్ కోరారు. అదనపు ఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ మాట్లాడుతూ నీట్ పరీక్ష కోసం పోలీస్ శాఖ నుండి బందోబస్తును ఏర్పాటు చేయడం జరిగిందని, పరీక్ష ప్రశాంతంగా నిర్వహించుకోవడానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జ్ అదనపు కలెక్టర్ అంబదాస్ రాజేశ్వర్, మెదక్ ఆర్డిఓ రమాదేవి, డీఎస్పీ ప్రసన్నకుమార్ సంబంధిత రెవిన్యూ, పోలీస్, వైద్య, తపాలా, విద్యుత్, ఆర్టీసీ, రవాణా, ఎడ్యుకేషన్, తదితరులు పాల్గొన్నారు.

### మిత్రుని కుటుంబానికి

## ఆర్థిక చేయూత అందించిన స్నేహితులు

**మిరుదొడ్డి, జూన్ 19, (ప్రజా జ్యోతి):** అక్బర్‌పేట భూంపల్లి మండల పరిధిలోని మోతే గ్రామానికి చెందిన పంజాల స్వామి గౌడ్ అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలుసుకున్న ఆయన స్నేహితులు మానవతా దృక్పథంతో ముందుకు వచ్చి శుక్రవారం కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అందించారు. 2002 పదవ తరగతి బ్యాచ్‌కు చెందిన మోతే, చిట్టపూర్ గ్రామాల స్నేహితులు కలిసి స్వామి గౌడ్ కుటుంబాన్ని పరామర్శించి తమ వంతు సహకారాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, కష్టకాలంలో కుటుంబానికి అండగా నిలుస్తామని, ఎలాంటి అవసరం వచ్చినా తమను సంప్రదించాలని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో చిట్టపూర్ సర్పంచ్ కరిపే దయాకర్, దావతు యాదగిరి, పప్పుల నరేష్ రెడ్డి, మడ్డి స్వామి గౌడ్, మదసు పరమేశ్వర్‌తో పాటు



2002 బ్యాచ్‌కు చెందిన పలువురు స్నేహితులు పాల్గొన్నారు. స్నేహితుల సహకారానికి స్వామి గౌడ్ కుటుంబ సభ్యులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. కష్టసమయంలో మిత్రులు అండగా నిలిచి సహాయం చేయడం సమాజానికి ఆదర్శంగా నిలుస్తుందని గ్రామస్థులు అభినందించారు.

## ఘనంగా డ్రైడే

● గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవాలి ● తిమ్మాపూర్ సర్పంచ్ గుర్రాల శ్రీనివాస్

**దుబ్బాక ప్రతినిధి, జూన్ 19 (ప్రజా జ్యోతి)** గ్రామాన్ని పరిశుభ్రంగా పచ్చదనంగా ఉంచినప్పుడే గ్రామం ఆదర్శ గ్రామంగా ఉంటుందని సర్పంచ్ గుర్రాల శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం రోజున దుబ్బాక మండలం తిమ్మాపురం గ్రామంలో ఫ్రైడే – డ్రైడే కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... గ్రామాన్ని పరిశుభ్రంగా ఆరోగ్యవంతంగా ఎందుకు ప్రతి ఒక్కరు తమవంతు బాధ్యతను నిర్వర్తించాలని పిలుపునిచ్చారు. గ్రామ అభివృద్ధికి సంబంధించిన అంశాలపై ప్రత్యేక దృష్టి సాధించారు. ప్రతి ఫ్రైడే రోజున నీటిని శుద్ధి చేసుకోవాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ విజయ్ కుమార్, కార్యదర్శి రంజిత్ కుమార్, అంగన్వాడీ టీచర్లు పీ మంజుల కేతార్, ఆశా వర్కర్లు అనిత , విజయ , గ్రామ ఫీల్డ్ అసిస్టెంట్ అంతయ్య గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా డ్రైడే - ఫ్రై డే

● పరిసరాల పరిశుభ్రత పై ప్రత్యేక శ్రద్ధ







**దౌల్తాబాద్, జూన్ 19: (ప్రజా జ్యోతి)** పరిసరాల పరిశుభ్రత పై ప్రత్యేక శ్రద్ధ వహించాలని డ్రైడే ఫ్రైడే కార్యక్రమాన్ని నిర్వహించిన సర్పంచులు ముచ్చమర్రి అనురాధ రమేష్, శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. శుక్రవారం దౌల్తాబాద్ మండల కేంద్రంతో పాటు కోనాయిపల్లి గ్రామంలో డ్రై డే -- ఫ్రై డే కార్యక్రమం నిర్వహించామన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలోని ప్రజలకు పరిసరాల పరిశుభ్రత, దోమల నివారణ, నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవడం వంటి అంశాలపై అవగాహన కల్పించారు. ఇంటి పరిసరాల్లో నీటి నిల్వలను తొలగించడం, శుభ్రత పాటించడం ద్వారా వ్యాధులను అరికట్టవచ్చని సూచించారు. గ్రామ ప్రజలు పరిశుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఆది బాలకృష్ణ, పంచాయతీ కార్యదర్శులు రాజగోపాల్, సునయన,ఏఎన్‌ఎం కరుణ, అంగన్వాడీ టీచర్లు గిరిజ, మంజుల, ఆశ వర్కర్లు బాలమణి, సౌజన్య ,తదితరులు పాల్గొన్నారు..

## నైట్ ఆల్ట్ బస్సు డ్రైవర్ కండక్టర్‌కు వసతి కల్పన - బుల్లెట్ శ్రీకాంత్





**బషీరాబాద్ జూన్ 19 ప్రజా జ్యోతి :** వికారాబాద్ జిల్లా బషీరాబాద్ మండలంలోని నీళ్లపల్లి గ్రామానికి తాండూర్ నుంచి నైట్ హాల్ట్ బస్సు సేవా అందుబాటులో ఉండడంతో బస్సు డ్రైవర్ కండక్టర్లులు రాత్రి సమయంలో విశ్రాంతి తీసుకునేందుకు ప్రత్యేక వసతి గదిని ఏర్పాటు చేశారు. నీలపల్లి గ్రామానికి చెందిన బుల్లెట్ శ్రీకాంత్ ఈ వసతి గదిని కల్పించగా డ్రైవర్ కండక్టర్లు ఆయనకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా నీళ్లపల్లి సర్పంచ్ వేణుగోపాల్ రెడ్డి, జలాల్పూర్ సర్పంచ్ జై వీర్లాల్ కండక్టర్ డ్రైవర్లను,బుల్లెట్ శ్రీకాంత్‌ను మాజీ సర్పంచ్‌లు గ్రామ పెద్దలు గ్రామస్తులు కలిసి వారిని శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ సువర్ణ ముకుద్, వెంకటప్ప, గ్రామ యువకులు గ్రామస్తులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## హయత్ నగర్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన చింత శంకరయ్య

ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తామని హామీ




**అబ్దుల్లాపూర్ మెట్టు జూన్19(ప్రజాజ్యోతి) :** హయత్ నగర్ పోలీస్ స్టేషన్ నూతన ఇన్స్పెక్టర్‌గా నియమితులైన చింత శంకరయ్య శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ సిబ్బంది ఆయనకు పుష్పగుచ్చాలు అందజేసి ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చట్టానికి విరుద్ధంగా వ్యవహరించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు కృషి చేస్తామని చెప్పారు. శాంతి భద్రతల పరిరక్షణకు ప్రాధాన్యత ఇస్తూ,నేరాల నియంత్రణకు ప్రత్యేక చర్యలు చేపడుతామని వెల్లడించారు. ప్రజలు పోలీసు శాఖకు సహకరించి అనుమానాస్పద వ్యక్తులు లేదా సంఘటనలపై వెంటనే సమాచారం అందించాలని ఆయన కోరారు. హయత్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చట్టవ్యవస్థను మరింత పటిష్టం చేసి ప్రజల్లో భద్రతా భావాన్ని పెంపొందించేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు. ఇక్కడ ఇన్స్పెక్టర్ గా విధులు నిర్వర్తించిన పి. నాగరాజు గౌడ్,డిటెక్టివ్ ఇన్స్పెక్టర్ సంతోష్ కుమార్ లు నూతన ఇన్స్పెక్టర్ చింత శంకరయ్య ను సాదరంగా ఆహ్వానం పలికారు. ఇక్కడ ఇన్స్పెక్టర్ గా విధులు నిర్వర్తించిన పి.నాగరాజు గౌడ్ సిపి కార్యాలయంలో రిపోర్టు చేయాలంటూ అధికారులు ఆదేశించారు. కాగా సిపి కార్యాలయంలో వెయిటింగ్ లో ఉన్న శంకరయ్య హయత్ నగర్ పోలీస్ స్టేషన్ లో బాధ్యతలు స్వీకరించారు.

## ప్రజలు స్టేషన్ సిబ్బంది సహకారంతో శాంతి భద్రతల పరిరక్షణ సాధ్యమైంది

- భావోద్వేగానికి గురైన ఇన్స్పెక్టర్ పి.నాగరాజు గౌడ్





**అబ్దుల్లా పూర్ మెట్టు జూన్ 19 (ప్రజాజ్యోతి) :** హయత్ నగర్ పోలీస్ స్టేషన్ లో ఇన్స్పెక్టర్ గా బాధ్యతలు నిర్వహించిన కాలం మొత్తం హయత్ నగర్ ప్రజల సంపూర్ణ సహకారం తో శాంతి భద్రతలను సమర్థవంతంగా పరిరక్షించడం జరిగిందని, ప్రజల సహకారం లేకుండా పోలీసు శాఖ సమర్థవంతంగా పనిచేయడం సాధ్యం కాదని, హయత్ నగర్ ప్రజల ప్రేమానురాగాలు ఆదరాభిమానాలు తాను ఎప్పటికీ మర్చిపోలేనని, సిబ్బంది అందరూ సమన్వయంతో పనిచేసి పోలీసు శాఖ ప్రతిష్టను మరింత పెంచాలని భావోద్వేగంతో హయత్ నగర్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ పి. నాగరాజు గౌడ్ మాట్లాడారు. హయత్ నగర్ పోలీస్ స్టేషన్ లో ఇన్స్పెక్టర్ గా విధులు నిర్వర్తించిన ఆయన బదిలీపై సిపి కార్యాలయానికి రిపోర్ట్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా డిటెక్టివ్ ఇన్స్పెక్టర్ సంతోష్ కుమార్ ఆయన వెంట ఉంటూ ఘనంగా వీడ్కోలు పలికారు. హయత్ నగర్ పోలీస్ స్టేషన్ సిబ్బంది ఇన్స్పెక్టర్ గా విధులు నిర్వర్తించిన అధికారి బదిలీపై వెళ్లడంతో పోలీస్ స్టేషన్ సిబ్బంది భావోద్వేగానికి గురయ్యారు. విధి నిర్వహణలో క్రమశిక్షణ ప్రజల పట్ల స్నేహపూర్వక వైఖరి, సిబ్బందితో కుటుంబ సభ్యుల మెలగడం ద్వారా ఆయన ప్రత్యేక గుర్తింపు పొందారు. బదిలీ సందర్భంగా పోలీస్ స్టేషన్ లో ఆయనపై పూల వర్షం కురిపిస్తూ సిబ్బంది అంతా ఆయన వెంట నడుస్తూ సిబ్బందికి ఆయనతో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకుంటూ భావోద్వేగానికి లోనయ్యారు. ఇన్స్పెక్టర్ అందించిన సేవలు హయత్ నగర్ ప్రజలకు ఎంతో మేలు చేకూర్చాయని,ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించేందుకు ఆయన ఎంతో కృషి చేశారన్నారు. పోలీస్ స్టేషన్ ప్రాంగణంలో ఇన్స్పెక్టర్ నాగరాజు గౌడ్ స్టేషన్ సిబ్బందితో మాట్లాడుతున్న సమయంలో పోలీస్ స్టేషన్ లో ఎప్పుడు ఆయన వద్ద ఉండే ఓ కానిస్టేబుల్ కంటనీరు పెట్టుకుంటూ ఆ బాధను బయటికి కనిపించనీయకుండా ఉండేందుకు ప్రయత్నించాడు. స్టేషన్ ఎస్ఐలు, ఏఎస్ఐలు, కానిస్టేబుల్స్ సిబ్బంది పాల్గొన్నారు.

## కొత్తూరు మున్సిపాలిటీలో విద్యుత్ సరఫరా నిలిపివేత

- కొత్తూరు మండల్ విద్యుత్ శాఖ ఏఈ రమేష్ గౌడ్



**కొత్తూర్ జూన్ 19 (ప్రజా జ్యోతి) :** కొత్తూరు మున్సిపాలిటీలోని పలు చోట్ల శనివారం విద్యుత్ సరఫరా నిలిచిపోనున్నట్లు విద్యుత్ ఏఈ రమేష్ గౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు. మున్సిపాలిటీలోని కుమ్మరిగూడ,తిమ్మాపూర్ రైల్వే స్టేషన్,ఫాతిమాపూర్, కొత్తూరు ఎస్సి వాడ,విజయలక్ష్మి పరిశ్రమ వాడలలో విద్యుత్ సరఫరాకు ఉదయం10:00 గంటల నుండి సాయంత్రం 4.00 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని ఏఈ రమేష్ గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా ఏఈ రమేష్ గౌడ్ మాట్లాడుతూ.. చెట్ల కొమ్మల తొలగింపు, మరమ్మతుల కారణంగా 11 కెవి లీడర్ విద్యుత్ సరఫరా తాత్కాలికంగా నిలిపివేయబడుతుందని ఏఈ రమేష్ అన్నారు. విద్యుత్ అంతరాయానికి వినియోగదారులు సహకరించాలని విద్యుత్ శాఖ ఏఈ రమేష్ గౌడ్ కోరారు.

## మాజీ మంత్రి కంజర్ల లక్ష్మీ నారాయణ యాదవ్ వర్ధంతి







-మహిళలకు గిఫ్ట్ బాక్సులు పంపిణీ
-ఘనంగా నివాళులు అర్పించిన విజయలక్ష్మి యాదవ్



**బషీరాబాద్ జూన్ 19 ప్రజా జ్యోతి :** వికారాబాద్ జిల్లా, తాండూర్ నియోజకవర్గం, బషీరాబాద్ మండలం నవాంద్గి గ్రామంలో మాజీ మంత్రి కంజర్ల లక్ష్మీ నారాయణ యాదవ్ వర్ధంతి సందర్భంగా మహిళలకు గిఫ్టులు పంపిణీ చేసిన కంజర్ల విజయలక్ష్మి యాదవ్ ఘనంగా మాజీ మంత్రి కంచర్ల లక్ష్మి నారాయణ యాదవ్ కు నివాళులర్పించారు. ఈ సందర్భంగా కంజర్ల లక్ష్మీ నారాయణ యాదవ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం గ్రామ ప్రజలు, నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులతో కలిసి వారి సేవలను స్మరించుకున్నారు. వర్ధంతి కార్యక్రమంలో భాగంగా గ్రామంలోని పేద కుటుంబాలకు, నిరుపేదలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించి భోజనాలు ఏర్పాటు చేశారు గిఫ్ట్ బాక్స్‌లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కంజర్ల విజయలక్ష్మి యాదవ్ మాట్లాడుతూ, "ప్రజా సేవే పరమావధిగా పనిచేసిన కంజర్ల లక్ష్మీ నారాయణ యాదవ్ ఆశయాలను ముందుకు తీసుకెళ్తూ, సమాజంలోని బలహీన వర్గాలకు అండగా నిలవడం తమ బాధ్యతగా భావిస్తున్నామని" తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, యువ నాయకులు, మహిళలు, కార్యకర్తలు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్ధికి ప్రతి ఒక్కరు రాజకీయాలకతీతంగా సహకారం అందించాలి

- ఎంపీడీవో సృజన సాహిత్య





**మోమిన్ పెట్ జూన్ 19 (ప్రజా జ్యోతి) :** గ్రామాభివృద్ధి కి ప్రతి ఒక్కరు సహకరించాలి అని ఎంపీడీవో సృజన సాహిత్య పేర్కొన్నారు. శుక్రవారం నాడు మోమిన్ పెట మండల పరిధిలోని టేకులపల్లి జిల్లా పరిషత్ పాఠశాల ఆవరణలో మహిళా స్త్రీ శక్తి భవన నిర్మాణానికి సర్పంచ్ బండ విష్ణువర్ధన్ రెడ్డితో కలిసి భూమి పూజచేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాభివృద్ధి అనేది కేవలం ప్రజాప్రతినిధులు, అధికారుల బాధ్యత మాత్రమే కాదు గ్రామస్తులందరి భాగస్వామ్యం ఉంటేనే అది పరిపూర్ణమవుతుంది అని అన్నారు. ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారం అందించడం ద్వారా గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దవచ్చు అని అన్నారు. 10 లక్షల నిధులతో మహిళా స్త్రీ శక్తి భవన నిర్మాణానికి నిధులు కేటాయించినట్లు తెలిపారు. గ్రామాభివృద్ధికి మనం అందించాల్సిన ముఖ్యమైన పనులు పారిశుధ్యం ఆరోగ్యం విషయం లో గ్రామాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం మన ప్రాథమిక బాధ్యత. పరిసరాలను శుభ్రంగా ఉంచుకుంటూ, ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలి. గ్రామ పంచాయతీకి సకాలంలో ఇంటి పన్ను మరియు ఇతర పన్నులను చెల్లించడం ద్వారా అభివృద్ధి కార్యక్రమాలకు నిధులు అందుతాయి. పర్యావరణ పరిరక్షణ కోసం గ్రామాల్లో నాటిన మొక్కలను సంరక్షించి, పచ్చదనాన్ని పెంపొందించాలి. తాగునీటిని వృథా చేయకుండా, ఇంకుడు గుంతల ద్వారా వర్షపు నీటిని ఒడిసిపట్టాలి. గ్రామ సభలలో పాల్గొని, గ్రామంలోని సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావడం ద్వారా సత్వర పరిష్కారాలు లభిస్తాయి అని అన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ బండ విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ అధికారులు మా గ్రామ అభివృద్ధికి సహకరించాలని, అధిక నిధులు కేటాయించే విధంగా చర్యలు తీసుకోవాలని ఎంపీడీవోను కోరారు. మ గ్రామానికి ముఖ్యంగా నీటి వసతి. విద్యుత్ సరఫరా. పారిశుద్ధ పనులకు, పంచాయతీలకు కేటాయించి నిధులను కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ అస్లాం. పంచాయతీ కార్యదర్శి మాధవి. పంచాయతీ పాలకవర్గ సభ్యులు నీలి శ్రీనివాస్. ప్రసాద్. కుమార్. ప్రకాష్. కవిత. ప్రధానోపాధ్యాయుడు శంకర్. కారోబార్ నర్సిములు. గ్రామస్తులు నర్సింలు. ముసలయ్య రామచంద్రయ్య. నర్సింలు. తదితరులు పాల్గొన్నారు.

## ఐకేపీ కేంద్రాలు వద్ద కొనుగోళ్లలో అక్రమాల ఆరోపణలు.. సమగ్ర విచారణకు డిమాండ్

- అధిక తూకం, గ్రేడ్ మార్పు, అదనపు వసూళ్లతో రైతులకు నష్టం జరిగిందని సయ్యద్ షా హుస్సైని ఆరోపణ - బాధ్యులపై చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి





**పరిగి, జూన్ 19 (ప్రజాజ్యోతి) :** వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండలం ముజాహిద్‌పూర్ గ్రామంలోని ఐకేపీ కేంద్రం ద్వారా నిర్వహించిన వడ్ల కొనుగోలు ప్రక్రియలో పలు అక్రమాలు చోటుచేసుకున్నాయనే ఆరోపణలు వెలువడుతున్నాయి. హ్యూమన్ రైట్స్ పబ్లిక్ ప్రొటెక్షన్ సర్వీస్ వర్కింగ్ ప్రెసిడెంట్ సయ్యద్ షా మొహమ్మద్ హుస్సైని ఈ విషయాన్ని వెల్లడిస్తూ, రైతులకు నష్టం కలిగించే విధంగా అధిక తూకం, గ్రేడ్ మార్పు, తరుగు పేరుతో కోతలు అలాగే అదనపు వసూళ్లు జరిగాయని ఆరోపించారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఒక్కో బస్తాకు 40.4 కిలోల తూకం మాత్రమే నమోదు చేయాల్సి ఉండగా, 43 కిలోల వరకు తూకం వేసినట్లు రైతులు ఆవేదన చెందుతున్నారని తెలిపారు. ముజాహిద్‌పూర్ ఐకేపీ కేంద్రం నుంచి మే 17న 520 బస్తాల వడ్లను లారీ ద్వారా తరలించి, సిఐపియంఎస్ లో ఏ-గ్రేడ్‌గా నమోదు చేసి ట్రక్‌షీట్ జారీ చేసినప్పటికీ, అనంతరం మిల్లుకు చేరిన తర్వాత గ్రేడ్ మార్పు పేరుతో రైతులపై అదనపు భారం మోపినట్లు ఆరోపణలు ఉన్నాయని తెలిపారు. అదేవిధంగా పెద్దపల్లి జిల్లా అభయ ఆంజనేయ ఇండస్ట్రీస్‌కు వెళ్లిన మరో వడ్ల లోడ్ విషయంలో కూడా ఇలాంటి పరిస్థితులే నెలకొన్నాయని రైతులు చెబుతున్నట్లు తెలిపారు. ఈ వ్యవహారానికి సంబంధించి రైతుల వద్ద ట్రక్‌షీట్లు, చెల్లింపుల స్క్రీన్‌షాట్లు, ఫోన్ సంభాషణల రికార్డులు ఉన్నాయని, వాటిని పరిశీలించి వాస్తవాలను వెలికితీయాలని కోరారు. ఐకేపీ కేంద్రం నుంచి రైస్ మిల్లు వరకు మొత్తం కొనుగోలు ప్రక్రియపై ప్రభుత్వం, జిల్లా యంత్రాంగం, పౌర సరఫరాల శాఖ ప్రత్యేక విచారణ చేపట్టి, రైతులకు జరిగిన అన్యాయంపై బాధ్యులను గుర్తించి తగిన చర్యలు తీసుకోవాలని హుస్సైని డిమాండ్ చేశారు.

## ట్రాఫిక్ నియమాలు పాటిస్తే సురక్ష జీవితం

- ఫ్యూచర్ సిటీ కమిషనరేట్ ట్రాఫిక్ డీసీపీ శివమ్ ఉపాధ్యాయ - కొత్తూరు వై జంక్షన్ వద్ద ట్రాఫిక్ అవగాహన కార్యక్రమం







**కొత్తూర్ జూన్ 19 (ప్రజా జ్యోతి) :**
వాహనదారులు ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటిస్తేనే సురక్షితంగా తమ గమ్యాలకు చేరుకుంటారని ఫ్యూచర్ సిటీ కమిషనరేట్ ట్రాఫిక్ డీసీపీ శివమ్ ఉపాధ్యాయ అన్నారు. శుక్రవారం కొత్తూరు వై జంక్షన్ వద్ద ట్రాఫిక్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఫ్యూచర్ సిటీ కమిషనరేట్ ట్రాఫిక్ డీసీపీ శివమ్ ఉపాధ్యాయ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మహేశ్వరం ట్రాఫిక్ ఏసీపీ, షాద్‌నగర్ ట్రాఫిక్ ఎస్‌హెచ్‌ఓ, కొత్తూరు ఎస్‌హెచ్‌ఓతో పాటు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా డీసీపీ శివమ్ ఉపాధ్యాయ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, హెల్మెట్, సీటుబెల్ట్ ధరించాలని సూచించారు. మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల ప్రాణాంతక ప్రమాదాలు సంభవించే అవకాశం ఉందని హెచ్చరించారు. రహదారి భద్రతా నియమాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ సురక్షిత ప్రయాణానికి ట్రాఫిక్ నిబంధనలే ప్రధానమని పేర్కొన్నారు. హెల్మెట్ లేకుండా ద్విచక్ర వాహనాలు నడుపుతున్న వారికి కౌన్సెలింగ్ నిర్వహించి, భద్రత కోసం తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు. అవగాహన కార్యక్రమం సందర్భంగా పలువురు వాహనదారులు హెల్మెట్లు కొనుగోలు చేసి ధరించారు. సుమారు 150 మందికి పైగా ప్రజలు పాల్గొన్న ఈ కార్యక్రమం విజయవంతంగా ముగిసిందని, ప్రజల భాగస్వామ్యంతో ట్రాఫిక్ భద్రతపై మరింత చైతన్యం పెరుగుతుందని కొత్తూరు సీఐ నర్సయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ బాలాజీ,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మాజీమంత్రి హరీష్ రావుకు ఆహ్వాన పత్రిక అందజేత

- పెంజర్ల బిఆర్ఎస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు జంగయ్య కూతురు పెళ్లికి రావాలని ఆహ్వానం
- సత్యం బాగున్నావా అంటూ.. ఆప్యాయంగా పలకరించిన హరీష్ రావు



**కొత్తూర్ జూన్ 19 (ప్రజా జ్యోతి) :** హైదరాబాదులో మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావుకు పెంజర్ల బిఆర్ఎస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు జంగయ్య కూతురు పెళ్లి వచ్చేనెల 03వ తేదీన కేఎన్ఆర్ కనెక్షన్ హాల్లో బైపాస్ రోడ్డు షాద్నగర్ లో జరిగే కార్యక్రమానికి రావాలని ఆహ్వాన పత్రిక అందజేశారు. అనంతరం బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు ఎమ్మె సత్యనారాయణను.. మాజీమంత్రి హరీష్ రావు ఆప్యాయంగా పలకరించారు. కాసేపు షాద్ నగర్ నియోజకవర్గంలో జరిగే పార్టీ చర్చలపై ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వన్నం బాల్ రాజ్,బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు బ్యాగరి రాజు,వన్నం శేఖర్,కుమ్మరి పోచయ్య,వన్నం బీరయ్య,తదితరులు పాల్గొన్నారు.



## కోటపల్లి మండల కేంద్రంలో గాలి వాన బిభత్సం





**కోటపల్లి, జూన్ 19(ప్రజా జ్యోతి):** శుక్రవారం రోజు కోటపల్లి మండల కేంద్రంలో సాయంత్రం ఒక్క సరిగా వాతావరణం మరి పోయి గాలి వాన బిభత్సం శృష్టించాయి కోటపల్లి మండల కేంద్రంలో గాలి వాన కు ఒకటో వార్డు లో ఉప్పరి నాగమణి భర్త కేశవులు ఇంటి పైన వేపచెట్టు విరిగిపడి ఇల్లు పైకప్పు మొత్తం విరిగిపోవడం జరిగింది. ఇంట్లో ఉన్నటువంటి వస్తువులు అన్ని వర్షంలో తడిసి పోయాయి అంటూ భాధితులు తమ గోడును వెళ్ళవించారు నేను ఒక్క నిరుపేద కావున ప్రభుత్వ అధికారులు స్పందించి ప్రభుత్వం తరుపున తగిన న్యాయం చేయాలని భాధితులు కోరడం జరిగింది.

## వివిసి మహీంద్రా లాస్ట్ మైల్ మోబిలిటీ నూతన షోరూమ్ ప్రారంభోత్సవం



**అబ్దుల్లాపూర్ మెట్టు జూన్ 19 (ప్రజాజ్యోతి) :** విజయవాడ జాతీయ రహదారి రేడియో స్టేషన్ ఎదురుగా ధనుంజయ ఫంక్షన్ హాల్ ప్రక్కన వివిసి మహేంద్ర లాస్ట్ మైల్ మొబిలిటీ యొక్క నూతన షోరూంను ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ తమ వినియోగదారులందరికీ నాణ్యమైన సేవలను అందించేందుకు తక్కువ మెయింటెనెన్స్, ఎక్స్ఛేంజ్ పై అదిరే ప్రయోజనాలు, ఎంచుకున్న మోడల్స్ పై ప్రత్యేక ఆఫర్లు, తక్కువ వడ్డీ రేట్లు, తక్కువ డౌన్ పేమెంట్ తమ ప్రత్యేకత అన్నారు. త్రీ వీలర్ ఎలక్ట్రికల్ వాహనాలు, ఫోర్ వీలర్ డీజిల్ ఎలక్ట్రిక్ వాహనాలు తమ షోరూమ్ లో అందుబాటులో ఉంటాయన్నారు. కస్టమర్ల వద్ద ఏ వెహికల్ అయినా పాతది ఉంటే ఎక్స్ఛేంజ్ రూపంలో కొత్తది అందిస్తామన్నారు. చిన్న మధ్యతరగతి కస్టమర్ల కోసం రెండు రకాల వాహనాలు అందుబాటులో ఉన్నాయని ఎలక్ట్రిక్ లో త్రీ వీలర్ వాహనం ఉన్నదని ఆ వాహనానికి పోసే డీజిల్ ఖర్చుతో ఈఎంఐ పూర్తి చేయవచ్చు అన్నారు. మరో రకం డీజిల్ లో జీత వాహనం ఉంటుందని లీటర్ డీజిల్‌కు 30 కిలోమీటర్ల వరకు ప్రయాణించ వచ్చునని ఆయన తెలిపారు. మార్కెట్లో అంత మైలేజ్ ఇచ్చే వాహనం ఎక్కడా కూడా లేదన్నారు. జీతో వాహనంపై 35 వేల వరకు డిస్కౌంట్ ఇస్తున్నామని, జియో వెహికల్ పై 15 వేల వరకు, జియో ప్లస్ వెహికల్ పై 45 వేల వరకు డిస్కౌంట్ అందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మహీంద్రా సంస్థ తరపున ఏరియా సేల్స్ మేనేజర్లు గురు ప్రసాద్, శ్యాం కుమార్, వివిసి మోటార్స్ తరపున సీనియర్ జనరల్ మేనేజర్ మధుసూదన్, జిఎం సేల్స్ రాజమౌళి, ఏజీఎం సేల్స్ పులి శ్రీనివాస్, అకౌంట్స్ మేనేజర్ ప్రసాద్, బ్రాంచ్ మేనేజర్ మోహన్, వివిసిటీం సభ్యులు పాల్గొన్నారు.

## యూనివర్సిటీ విద్యార్థులను ఉన్నత ఆశయం వైపు నడిపివ్వాలి

- మేర యువభారత్ సభ్యులు కుమార్ యాదవ్



**కూకట్ పల్లి, జూన్ 19 (ప్రజాజ్యోతి) :** విశ్వవిద్యాలయంలో నూతనంగా నియమితులైన యూనివర్సిటీ రిజిస్టర్ విజయలక్ష్మి, రెక్టార్ దామోదరంలను మేరా యువభారత సభ్యులు కుమార్ యాదవ్ కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కుమార్ యాదవ్ మాట్లాడుతూ విశ్వవిద్యాలయంలో చదువుకునే విద్యార్థులను ఉన్నత ఆశ్రయం వైపు నడిపించేలా కృషి చేయాలన్నారు. జేఎన్టీయూలో ఆకతాయిలకు తావివ్వకుండా విద్యార్థుల మధ్యన గొడవలు సృష్టిస్తున్న వ్యక్తులను గుర్తించి వారిపై కఠిన చర్యలు తీసుకొని విశ్వవిద్యాలయం గౌరవాన్ని కాపాడాలని రిజిస్టర్ ను కోరాం అన్నారు. అలాగే విశ్వవిద్యాలయంలో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తూ మెరుగైన విద్యను అందించే విధంగా ప్రయత్నం చేయాలని అన్నారు. ఎన్ఎస్ఎస్, ఎన్సిసి, క్రీడలలో విద్యార్థులను భాగస్వామ్యం చేస్తే క్రమశిక్షణగా చదువుకునే అవకాశం ఎక్కువ ఉంటుందన్నారు. విద్యార్థులకు సమాజ సేవ పట్ల అవగాహన కల్పించి సేవా గుణాన్ని పెంపొందించాలి అన్నారు. ఈ కార్యక్రమంలో పిహెచ్‌డి స్కాలర్‌లు రామకృష్ణ, విక్రాంత్, యువజన నాయకులు సన్నీ, జైరాం, సాయిరాం, నాగరాజు, మనీష్ పాల్గొన్నారు.

# ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

కొడిమ్యాల, జూన్ 19,(ప్రజాజ్యోతి): మండల కేంద్రంలో శుక్రవారం కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గోగూరి నాగభూషణ్ రెడ్డి ఆధ్వర్యంలో నాయకులు కేక్ కట్



చేయడం జరిగింది. కార్యక్రమంలో సర్పంచుల ఫోరం జిల్లా ఉపాధ్యక్షుడు గడ్డం జీవన్ రెడ్డి,మార్కెట్ కమిటి ఉపాధ్యక్షుడు కొండూరి రాజేష్,యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు గాజుల అజయ్,నాయకులు చిలివేరి నారాయణ, పర్లపల్లి ప్రసాద్, జమాల్పూరి రాజేందర్,తాళ్లపెల్లి అంజయ్య,తిరుమలేష్, అంతడుపుల జలెందర్, చిర్ర చింటు, అనుమండ్ల అజయ్,వినోద్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారుల భవిష్యత్‌కు అంగన్వాడి తొలి అడుగు

కొడిమ్యాల,జూన్ 19,(ప్రజాజ్యోతి): మండలం చెప్యాల గ్రామంలోని అంగన్వాడి కేంద్రంలో శుక్రవారం 'అమ్మ మాట–అంగన్వాడి బాట' కార్యక్రమం నిర్వహించారు. ఈ



సందర్భంగా ఐసీడీఎస్ సూపర్వైజర్ సుధారాణి మాట్లాడుతూ 3 నుంచి 5 సంవత్సరాల పిల్లలను అంగన్వాడి కేంద్రాల్లో చేర్పించాలని తల్లిదండ్రులకు సూచించారు. అంగన్వాడీ లో ఆటపాటలతో కూడిన విద్యతో పాటు పౌష్టికాహారం అందిస్తుండటంతో పిల్లల శారీరక, మానసిక వికాసానికి ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు ఉమ, అంజలి, జ్యోతి పాల్గొన్నారు.

# మెట్పల్లినుండి వేములవాడకు నూతన బస్, సర్వీస్, ప్రారంభించిన రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

వేములవాడ,జూన్,19:ప్రజాజ్యోతి. మెట్‌పల్లి నుండి పెద్దగుండు, కొనరావుపేట, ఊటుపల్లి, భూషణ్‌రావుపేట, చింతకుంట, తండ్రియాల ఎక్స్ రోడ్డు, రుద్రంగి, చందుర్తి మీదుగా వేములవాడ వరకు నూతన బస్సు సర్వీసును రాష్ట్ర ప్రభుత్వ విప్



ఆది శ్రీనివాస్ ప్రారంభించారు ఈ నూతన బస్సు సర్వీస్ ద్వారా గ్రామీణ ప్రాంత ప్రజలతో పాటు వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి (రాజన్న) ఆలయానికి వచ్చే భక్తులకు కూడా ప్రయాణం మరింత సులభతరం కానుంది. ముఖ్యంగా వృద్ధులు, మహిళలు, విద్యార్థులు, వ్యాపారులు మరియు రాజన్న దర్శనానికి వచ్చే భక్తులు ఈ బస్సు ద్వారా ఎంతో ప్రయోజనం పొందనున్నారు
ప్రజలఅవసరాలనుగుర్తించి,గ్రామీణప్రాంతాలకుమెరుగైనరవాణాసౌకర్యాలుకల్పించడంతోపాటుఆధ్యాత్మికపర్యాటకఅభివృద్ధికితోడ్పడేలాఈబస్సుసర్వీస్అందుబాటులోకి రావడంపట్లప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు

# ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

.. హాజరైన ప్రభుత్వ విప్ విజయ రమణారావు

పెద్దపల్లి, ప్రతినిధి జూన్ 19 ప్రజా జ్యోతి; పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ఆవరణలోని హెచ్ గాంధీ విగ్రహం వద్ద కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను ఘనంగా



నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వ విప్, పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణరావు కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. అనంతరం రాహుల్ గాంధీకి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. దేశ ప్రజల సంక్షేమం, ప్రజాస్వామ్య పరిరక్షణ, యువత భవిష్యత్తు కోసం రాహుల్ గాంధీ నిరంతరం కృషి చేస్తున్న నాయకుడని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, వార్డు సభ్యులు, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, యువజన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.
ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ చింతకుంట విజయరమణరావు మాట్లాడుతూ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా దేశ రాజకీయాల్లో రాహుల్ గాంధీ కీలక పాత్ర పోషిస్తున్నారని, ఆయనకు ప్రజల ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉంటాయని పేర్కొన్నారు. రాహుల్ గాంధీ ఆయురారోగ్యాలతో మరెన్నో సంవత్సరాలు ప్రజాసేవలో కొనసాగాలని ఆకాంక్షించారు.

# ఎక్మో పద్ధతితో ఊపిరితిత్తుల మార్పిడి..

## ప్రాణాపాయ రోగులకు నూతన ఆశలు

## యశోద హాస్పిటల్స్ కన్సల్టెంట్ ట్రాన్స్‌ప్లాంట్ పల్మనాలజిస్ట్ డాక్టర్ తపస్వి కృష్ణ

కరీంనగర్ టౌన్ జూన్ 19( ప్రజాజ్యోతి) తీవ్రమైన శ్వాసకోశ సమస్యలు, చివరి దశ ఊపిరితిత్తుల వ్యాధులతో ప్రాణాపాయ స్థితికి చేరుకున్న రోగులను కాపాడటంలో 'ఎక్మో' (ఈసిఎంఒ) విధానం కీలక పాత్ర పోషిస్తోందని యశోద హాస్పిటల్స్ కన్సల్టెంట్ ట్రాన్స్‌ప్లాంట్ పల్మనాలజిస్ట్ డాక్టర్ తపస్వి కృష్ణ కాత్రగడ్డ తెలిపారు. కరీంనగర్ యశోద హాస్పిటల్ బ్రాంచ్ లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ, ఊపిరితిత్తులు పూర్తిగా దెబ్బతిన్న రోగులకు దాత అవయవం లభించే వరకు ఎక్మో ప్రాణాధారంగా పనిచేస్తుందని వివరించారు. చివరి దశ ఇంటర్‌స్టీషియల్ లంగ్ డిసీజ్ ( ఐఎల్ డి) లేదా శ్వాసకోశ వైఫల్యంతో బాధపడుతున్న రోగులకు 'వెనో–వీనస్ ఎక్మో' ద్వారా శరీరం వెలుపలే రక్తానికి ఆక్సిజన్ అందించి, కార్బన్ డయాక్సైడ్‌ను తొలగించి మళ్లీ శరీరంలోకి పంపుతారని తెలిపారు. ఈ విధానం ఊపిరితిత్తుల మార్పిడికి ముందు రోగుల ప్రాణాలను నిలబెట్టడంలో అత్యంత కీలకమని పేర్కొన్నారు. ఎక్మో సపోర్ట్‌పై ఉన్న రోగులకు డబుల్ లంగ్ ట్రాన్స్‌ప్లాంటేషన్ చేయడం అత్యంత సంక్లిష్టమైన ప్రక్రియ అని, వైద్యులు,




అనస్థీషియా నిపుణులు, ఐసీయూ బృందం సమన్వయంతో మాత్రమే ఇది విజయవంతమవుతుందని చెప్పారు. శస్త్రచికిత్స అనంతరం ప్రత్యేక క్రిటికల్ కేర్, రిహాబిలిటేషన్ ద్వారా రోగులు తిరిగి సాధారణ జీవితం గడపగలరని ఆమె వెల్లడించారు. ఈ సమావేశంలో యశోద హాస్పిటల్స్ మార్కెటింగ్ విభాగం ప్రతినిధులు సుధీర్ రెడ్డి, హరీష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# భీమారంలో ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

భీమారం,జూన్19, ( ప్రజా జ్యోతి కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను భీమారం మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర



ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ఆదేశాల మేరకు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సింగిరెడ్డి నరేష్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు కేక్ కట్ చేసి రాహుల్ గాంధీకి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయన ఆయురారోగ్యాలతో ప్రజాసేవ కొనసాగించాలని ఆకాంక్షించారు.నాయకులు మాట్లాడుతూ ప్రజల హక్కులు, సామాజిక న్యాయం, రాజ్యాంగ పరిరక్షణ కోసం నిరంతరం పోరాడుతున్న నాయకుడు రాహుల్ గాంధీ అని కొనియాడారు. దేశంలో ప్రేమ, ఐక్యత, సౌభ్రాతృత్వం కోసం ఆయన చేస్తున్న కృషి యువతకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. "అధికారాల కోసం కాదు... ప్రజల హక్కుల కోసం పోరాడే నాయకుడు రాహుల్ గాంధీ. ప్రచారాల కోసం కాదు... ప్రజల భవిష్యత్తు కోసం నడిచే నాయకుడు రాహుల్ గాంధీ" అని నాయకులు అన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచులు చెక్కపెల్లి స్వాతి–సంజీవ్, పుల్లురి ఉమారాణి–దేవయ్య, దాసరి గణేష్, ఉపసర్పంచ్ బింగి స్వామి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మిట్టపల్లి రాజిరెడ్డి, జిల్లా నాయకులు నీరటి మల్లేశం, మండల ఉపాధ్యక్షులు పుప్పాల కొమురయ్య, తోకల నర్సయ్య, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఉమ్మడి రవి, బీసీ సెల్ అధ్యక్షుడు ముంజ కిషన్, మైనారిటీ సెల్ అధ్యక్షుడు ఎండి సయ్యద్, మార్కెట్ కమిటీ సభ్యులు పల్లి భీమయ్య, గ్రామ శాఖ అధ్యక్షుడు బక్కురి నరేష్, సోషల్ మీడియా ఇన్‌చార్జ్ భూరం అరుణ్, సీనియర్ నాయకులు చెక్కపెల్లి శంకర్, కొత్తపల్లి అజేయ్, ప్యాట నారాయణ, పెద్ది రెడ్డి స్వామి, ఉత్కం శంకర్ గౌడ్, గంట శంకర్, ఎండి నిజామొద్దీన్, పెద్దులు, దామోదర్, జంగిలి శంకర్, ప్రవీణ్, ఉత్కం లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా ప్రభుత్వంలో విద్యా రంగానికి కొత్త దిశ: విప్ ఆది శ్రీనివాస్

- దమ్మన్నపేటలో ఐఐటీ బాసర విద్యార్థుల సన్మానం –
- ప్రభుత్వ పాఠశాలలకు ప్రాధాన్యత ఇవ్వాలని పిలుపు

మేడిపల్లి జూన్ 19 ప్రజాజ్యోతి మేడిపల్లి మండలం దమ్మన్నపేట గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ప్రభుత్వ పాఠశాలను సందర్శించి ఇటీవల బాసర ఐఐటీకి ఎంపికైన విద్యార్థులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని ఏకగ్రీవంగా తీర్మానం చేయడాన్ని ఆయన అభినందించారు. అనంతరం నిర్వహించిన రాహుల్ గాంధీ జన్మదిన వేడుకల్లో పాల్గొని కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం విద్యా రంగంలో పెను మార్పులు తీసుకువస్తోందని, అన్ని వర్గాల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. విద్యార్థులు ఉపాధ్యాయుల సూచనలను పాటిస్తూ కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. బాల్యం అమూల్యమైనదని, దానిని సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు.మేడిపల్లి ప్రజలు ఎన్నో ఏళ్లుగా ఎదురుచూసిన ప్రభుత్వ జూనియర్ కళాశాలను మంజూరు చేసి తరగతులు ప్రారంభించామని గుర్తుచేస్తూ, మండల అభివృద్ధే తమ ధ్యేయమని స్పష్టం చేశారు. అలాగే ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి అవసరమైన నిధులు కేటాయిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ మాదం వినోద్ కుమార్, మేడిపల్లి మండల అధ్యక్షులు రమేష్ రెడ్డి, భీమారం మండల అధ్యక్షులు నరేష్ రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.





# పొత్తూర్‌లో వర్షం కోసం కప్పతల్లి ఆట

ఇల్లంతకుంట జూన్ 19 (ప్రజజ్యోతి) రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలంలోని పోతూర్ గ్రామంలో శుక్రవారం రోజు గ్రామస్తులు వర్షాలు లేక వ్యవసాయ పనులు ఆగిపోయి. విత్తినలు, మొలకెత్తకపోవడంతో రైతులు తీవ్ర ఆందోళనకు గురై .సకాలంలో వర్షాలు కురిసి పంటలు బాగా పండాలని రైతులు కప్పతల్లి ఆట ఆడారు. దేవుడు కరుణించి సకాలంలో వర్షాలు కురవాలని దేవుని ప్రార్థించారు,ఈ కార్యక్రమంలో సర్పంచ్ పట్నం అశ్విని శ్రీనివాస్, ఉప సర్పంచ్ బండారి నరేష్ గౌడ్, గ్రామస్తులు పాల్గొన్నారు




# ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

గంభీరావుపేట జూన్ 19 ( ప్రజా జ్యోతి); గంభీరావుపేట మండల కేంద్రంలోని తెలంగాణ స్థూపం వద్ద శుక్రవారం రోజున కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకులు, భావి భారత ప్రధాని, ప్రస్తుత ఎంపి రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు హమీద్, మరియు రాష్ట్ర నాయకులు పరిష హనుమాన్లు, ఆధ్వర్యంలోఘనంగా నిర్వహించారు . రాహుల్ గాంధీ గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి, కార్యకర్తల నడుమ కేకు కట్ చేసి జన్మదిన వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భంగా పలువురు కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ,, దేశం కోసం ప్రాణం ఇచ్చిన కుటుంబం రాహుల్ గాంధీ గారి కుటుంబం అని, భారత దేశ ప్రజలను ఏకం చెయ్యడం కోసం భారత్ జోడో యాత్ర పాదయాత్ర చెయ్యడం జరిగిందని అన్నారు. కేంద్ర ప్రభుత్వ నిరంకుశ, నియంతృత్వ పోకడలపై నిరంతరం పోరాడుతూ, సామాన్య ప్రజలపక్షాన నిలుస్తున్న ప్రజానేత, భావి తరాల భవిష్యత్ నాయకులు రాహుల్ గాంధీ గారని, అన్నారు. ఈ కార్యక్రమంలో మల్యాల రాజ్వీర్, అక్కపల్లి బాలయ్య, గుర్రం రాజు గౌడ్, టేకుమల్ల ప్రవీణ్, సోషల్ మీడియా వారియర్ గౌరీశంకర్, బంగ్లా రాజు గౌడ్, గోపగారి లక్ష్మీనారాయణ గౌడ్, కొత్తపెల్లి గ్రామ శాఖ అధ్యక్షుడు మేడ భాస్కర్, శ్రీనివాస్, గుడికాడి కుమార్, పిట్ల వెంకటి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ అజాం, రాజనర్సు, ఎడబోయిన ప్రభాకర్, కోటలింగం ,లక్కం నాంపల్లి, వేషాల వెంకటి, పెద్దవేని మల్లయ్య, నుస్రత్, శంకర్ తో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.




# డైరీ అధ్యక్షుడిగా మల్లేశం గౌడ్

ఇల్లంతకుంట జూన్ 19(ప్రజజ్యోతి) రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలంలోని వల్లంపట్ల గ్రామ శాఖ కరీంనగర్ డైరీ పాల ఉత్పత్తిదారుల సంఘం అధ్యక్షుడిగా నాయిని మల్లేశం గౌడ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా



మల్లేశం గౌడ్ మాట్లాడుతూ నాపై నమ్మకంతో మరోసారి పాల ఉత్పత్తిదారుల సంఘం అధ్యక్షుడిగా నియ మించినందుకు, సంఘ సభ్యులకు, సంస్థ డైరెక్టర్లకు, పెద్దలకు కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో కరీంనగర్ డైరీ ఇల్లంతకుంట మండల సూపర్వైజర్లు సిహెచ్ వెంకట్రామిరెడ్డి, పాలకవర్గ సభ్యులు, పాల ఉత్పత్తిదారులు పాల్గొన్నారు.

# కాట్నపల్లి లో ఉచిత వైద్య శిబిరం

చొప్పదండి, జూన్ 19 (ప్రజా జ్యోతి): చొప్పదండి మండలంలోని కాట్నపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, సర్పంచ్ గన్ను శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ అధినేత రాహుల్ గాంధీ పుట్టినరోజు సందర్భంగా కరీంనగర్, దీపిక హాస్పిటల్ పర్యవేక్షణలో ఉచిత వైద్య




శిబిరము నిర్వహించారు. రక్త పరీక్షలు చేసి అవసరం ఉన్న వారికి ఉచితంగా మందులు అందించారు.ఈ కార్యక్రమంలో కోనేరుపల్లి గ్రామ సర్పంచ్ వేణుగోపాల రాజు, కాట్నపల్లి ఉప సర్పంచ్ నరేందర్ రెడ్డి, దేవేందర్, దుర్గా ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేకు ఎమ్మార్పీఎస్ నేత సన్మానం



చొప్పదండి, జూన్ 19 (ప్రజా జ్యోతి): చొప్పదండి ఎమ్మెల్యే, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు మేడిపల్లి సత్యం ను ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు గజ్జల లక్ష్మణ్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దుబ్బాసి బుచ్చయ్య, జిల్లా కాంగ్రెస్ నాయకుడు కనుక వంశీ తదితరులు పాల్గొన్నారు.

# కొనరావుపేటలో ఘనంగా రాహుల్ గాంధీ పుట్టినరోజు వేడుకలు....

కోనరావుపేట, జూన్ .19(ప్రజాజ్యోతి) కోనరావుపేట మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షుడు మానుక సత్యం, ఆధ్వర్యంలో ఎఐసిసి అగ్రనేత రాహుల్ గాంధీ,పుట్టినరోజు వేడుకలను నాయకులతో కలిసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మానుక సత్యం ,మాట్లాడుతూ. దేశం కోసం ప్రాణాలను లెక్క చేయని కుటుంబం రాహుల్ గాంధీ ,దేనని అన్నారు. భవిష్యత్తులో రాహుల్ గాంధీని ,ప్రధానమంత్రిని చేయడం కోసం అహర్నిశలు తమ వంతుగా పనిచేస్తామని తెలిపారు. రాహుల్ గాంధీ, ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని భవిష్యత్తులో కాంగ్రెస్ పార్టీకి దేశానికి మరెన్నో సేవలు అందించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శిలు చేపూరి గంగాధర్ గుప్తా,గోట్టే



రుక్మిణి,మార్కెట్ కమిటీ డైరెక్టర్ అజీమ్ పాషా,మాంధాల లింబయ్య,సర్పంచులు మస్కూరి కాశీరాం,పసుల పోచయ్య,తిరుపతి నాయక్,నాయకులు ధర్మయ్య ఉప్పుల గంగయ్య, సదానందం ,దర్ర రవి,సదానందం,నాగండ్ల భూమేష్,పాకాల వినయ్ గౌడ్,రవీందర్, కళ్యాణ్,కుమ్మరి దేవదాస్, ఇద్దగిరి నరేష్,లవన్, రాజశేకర్ ,తదితరులు పాల్గొన్నారు.

# వేములవాడ పట్టణంలోనీ తెలంగాణ చౌక్ లో ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

## కేక్ కట్ చేసి కార్యకర్తలకు, ప్రజలకు స్వీట్లు పంపిణీ చేసిన వేములవాడ ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ విప్ అది శ్రీనివాస్

వేములవాడ,జూన్,19:ప్రజాజ్యోతి. రాహుల్ గాంధీ దేశ ప్రజల సమస్యలపై నిరంతరం పోరాడుతున్న నాయకుడు ప్రజాస్వామ్య విలువల పరిరక్షణకు ఆయన చేస్తున్న కృషి ఆదర్శనీయము రాజన్న ఆశీస్సులు రాహుల్ గాంధీ పై ఉండాలనీ స్వామి వారిని వేడుకున్నాము దేశంలో అసమన్నతలు రూపుమాపాలని రాహుల్ గాంధీ సంకల్పించారు అందులో భాగంగా కాశ్మీర్



నుంచి కన్యాకుమారి వరకు మణిపూర్ నుంచి ముంబై వరకు పాదయాత్ర చేశారు పాదయాత్ర చేస్తున్న సమయంలో పేద ప్రజల స్థితిగతులను తెలుసుకొని వారికి న్యాయం చేసే దిశగా అడుగులు వేస్తున్నారు ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న బిజెపి పై రాజీ లేని పోరాటం చేస్తున్నారు ప్రతి కాంగ్రెస్ కార్యకర్త స్ఫూర్తిగా రానున్నఎన్నికల్లోరాహుల్గాంధీని ప్రధాని చేయడమే సంకల్పంగా ముందుకు వెళ్తున్నాం

## పేద విద్యార్థులకు మేలు చేసేలా విద్యాసంస్కరణలు ఉండాలి

● పిఆర్‌టియు జిల్లా ప్రధానకార్యదర్శి ఆర్ రంగారావు



ఎర్రుపాలెం ప్రజా జ్యోతి
పి ఆర్ టి యు ఎర్రుపాలెం మండల శాఖ ఆధ్వర్యంలో మండలంలో సంఘ సభ్యత్వ జనరల్ ఫండ్ క్యాంపెయిన్ చేపట్టినట్లు లిమండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బి.మదన్ మోహన్ రెడ్డి ఎం బాబురావు పేర్కొన్నారు క్యాంపెయిన్ లో భాగంగా మొదటి రోజు గోపవరం బని గండ్లపాడు మామునూరు భీమవరం రామన్నపాలెం ఇనగాలి,మీనవోలు తదితర పాఠశాలలో ఉపాధ్యాయులను కలుసుకొని సంఘ సభ్యత్వం తీసుకొని వారి సమస్యలను అడిగి తెలుసుకున్నట్లు వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ రంగారావు మాట్లాడుతూ ప్రభుత్వం తీసుకు వస్తున్న విద్యాసంస్కరణలు పేద విద్యార్థులకు మేలు చేకూర్చేలా ప్రభుత్వ పాఠశాలలు బలోపేతం అయ్యేలా ఉండాలని కోరారు. విద్యాసంస్కరణలో మేధావులను విద్యావేత్తలను ఉపాధ్యాయ సంఘం నాయకులను భాగస్వామ్యం చేసి వారి సూచనలు కూడా తీసుకోవాలని పేర్కొన్నారు.సిపిఎస్ రద్దు పై ప్రభుత్వం మాట నిలుపుకోవాలని 2003 డీఎస్సీ ఉపాధ్యాయులకు పాత పెన్షన్ వర్తింపజేయాలని డిమాండ్ చేసారు. ఈ కాయక్రమం లో జిల్లా అసోసియేషన్ అధ్యక్షులు ఆర్ బ్రహ్మారెడ్డి జిల్లా బాధ్యులు సంగిరెడ్డి నాగరాజురాష్ట్ర బాధ్యులు జంగా గురునాథరెడ్డి మండల బాధ్యులు చిన్నప్ప రాఘవరావు, వెంకట రమణ నరసింహారావు గోపిరెడ్డి మధుసూదన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## విద్యా వాలంటీరు, ఆయా పోస్టులకు ఇంటర్వ్యూలు

● ఆరు పోస్టులకు 70 మందికి పైగా దరఖాస్తులు



కారేపల్లి, జూన్ 19, ప్రజా జ్యోతి: ప్రీ ప్రైమరీ ఇన్స్ట్రక్టర్ ఉ ఆయాల ఎంపికలకు శుక్రవారం మండల పరిధిలోనే ఎంఈఓ కార్యాలయంలో ఇంటర్వ్యూలు నిర్వహించారు. సింగరేణి మండల పరిధిలోనే విశ్వనాథపల్లి, పేరుపల్లి, టేకులగూడెం పాఠశాలలలో ఖాళీగా ఉన్న ఆరు పోస్టులకు గాను ఈ ఇంటర్వ్యూ నిర్వహించారు. ఈ పోస్టులకు సంబంధించి మండల వ్యాప్తంగా 70 మందికి పైగా నిరుద్యోగ యువతీ ,యువకులు ఉన్నత చదువులు చదివిన వారంతా ఈ పోస్టుల కోసం దరఖాస్తులు చేసుకున్నారు. వీరందరికీ మండల విద్యాశాఖ కార్యాలయంలో తాసిల్దార్ ఓరుగంటి వెంకటేశ్వర్లు, ఎంపీడీవో (ఇన్చార్జి) మల్లెల రవీంద్ర ప్రసాద్, ఎంఈఓ దుగ్గిరాల జయరాజ్ ఇంటర్వ్యూలు నిర్వహించారు.

## గ్రీన్ భద్రాద్రి నూతన కార్యవర్గం ఘనంగా ఎన్నిక

● భద్రాచలాన్ని హరితవనంగా తీర్చిదిద్దడమే లక్ష్యం






భద్రాచలం టౌన్, జూన్ 19 ప్రజాజ్యోతి , పర్యావరణ పరిరక్షణే ధ్యేయంగా పనిచేస్తున్న గ్రీన్ భద్రాద్రి సంస్థ 14వ నూతన కార్యవర్గాన్ని ఘనంగా ఎన్నుకుంది. సంస్థ అధ్యక్షుడిగా ఆర్. రామకృష్ణారెడ్డి, కార్యదర్శిగా భుక్యా రంజిత్ నాయక్, కోశాధికారిగా ఉప్పాడ రాంప్రసాద్ రెడ్డి ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా డాక్టర్ కృష్ణ ప్రసాద్, వీరయ్య, మహిళా విభాగం జాయింట్ కార్యదర్శిగా లక్ష్మీ సావిత్రి, పీఆర్ఓగా సంపత్, లీగల్ అడ్వైజర్‌గా రామరాజు తిరుమలరావు నియమితులయ్యారు. హార్టికల్చర్ అడ్వైజర్లుగా లయన్స్ డాక్టర్ గొల్ల భూపతిరావు, కామిశెట్టి కృష్ణ (పార్క్ కృష్ణ) బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు హాజరయ్యారు. గౌరవ అతిథులుగా భద్రాచలం సర్పంచ్ పూనెం కృష్ణదొర, పట్టణ ప్రముఖులు యోగి సూర్యనారాయణ, పాకాల దుర్గాప్రసాద్, భగవాన్ స్వీట్స్ అధినేత శంకర్, పల్లంటి దేశప్ప, క్వెస్ట్ రాజారెడ్డి, చిట్టి లలిత, డాక్టర్ గొల్ల భూపతిరావు, ఉమాశంకర్ నాయుడు, పార్క్ కృష్ణార్జునరావు, బొలిశెట్టి రంగారావు, చింతిరియాల రవికుమార్, పరమి సోమశేఖర్, సోమరులు శ్రీనివాసరావు, జక్కిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు మాట్లాడుతూ భద్రాచలం పుణ్యక్షేత్రం మాత్రమే కాకుండా పచ్చదనానికి ప్రతీకగా నిలవాలని ఆకాంక్షించారు. పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, మొక్కలు నాటడం ద్వారా భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన వాతావరణాన్ని అందించవచ్చని పేర్కొన్నారు. యువ నాయకత్వంతో ఏర్పడిన గ్రీన్ భద్రాద్రి నూతన కార్యవర్గం భద్రాచలాన్ని మరింత హరితవనంగా తీర్చిదిద్దాలని సూచించారు. పట్టణ ప్రముఖులు యోగి సూర్యనారాయణ మాట్లాడుతూ సమాజ సేవతో పాటు పర్యావరణ పరిరక్షణలో గ్రీన్ భద్రాద్రి చేస్తున్న కృషి అభినందనీయమని అన్నారు. మొక్కలు నాటడమే కాకుండా వాటిని సంరక్షించడం ద్వారా నిజమైన పర్యావరణ పరిరక్షణ సాధ్యమవుతుందని పేర్కొన్నారు. భగవాన్ స్వీట్స్ అధినేత శంకర్ మాట్లాడుతూ భద్రాచలం వంటి పవిత్ర క్షేత్రంలో పచ్చదనాన్ని పెంపొందించేందుకు గ్రీన్ భద్రాద్రి చేపడుతున్న కార్యక్రమాలు ఆదర్శప్రాయమని కొనియాడారు. సంస్థ చేపట్టే ప్రతి కార్యక్రమానికి తమ పూర్తి సహకారం ఉంటుందని హామీ ఇచ్చారు. అనంతరం నూతన అధ్యక్షుడు ఆర్. రామకృష్ణారెడ్డి, కార్యదర్శి భుక్యా రంజిత్ నాయక్, కోశాధికారి ఉప్పాడ రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ 2026-27 సంవత్సరాన్ని భద్రాచలం చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించుకునే విధంగా భారీ ఎత్తున వృక్షారోపణ కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. ప్రజల సహకారంతో వేలాది మొక్కలు నాటి భద్రాచలాన్ని మరింత పచ్చదనంతో నింపేందుకు కృషి చేస్తామని చెప్పారు. అనంతరం నూతన కార్యవర్గ సభ్యులను శాలువాలతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి వారి పుణ్యక్షేత్రంగా ప్రపంచవ్యాప్తంగా ప్రసిద్ధి చెందిందని, అలాంటి పవిత్ర క్షేత్రంలో పర్యావరణ పరిరక్షణకు తోడ్పడే మహోన్నత వృక్షారోపణ కార్యక్రమాలను విజయవంతం చేయడం తమ ప్రధాన లక్ష్యమని నూతన కార్యవర్గం పేర్కొంది. భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టి గ్రీన్ భద్రాద్రిని ప్రజలకు మరింత చేరువ చేస్తామని సభ్యులు తెలిపారు.

# కార్మికుల భద్రతే ధ్యేయం ఐఎన్టియుసి కోటి

● రక్షణతో కూడిన బొగ్గు ఉత్పత్తి సాధించాలి



సత్తుపల్లి జూన్19 (ప్రజా జ్యోతి)
సింగరేణి కొత్తగూడెం ఏరియాలోని ఆర్‌సీఓఏ క్లబ్‌లో జరిగిన 20వ ఏరియా స్థాయి త్రైపాక్షిక సేఫ్టీ రివ్యూ సమావేశంలో ఐఎన్‌టీయూసీ సత్తుపల్లి ఏరియా వైస్ ప్రెసిడెంట్ కోటేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సమావేశంలో ముఖ్య అతిదులుగా డైరెక్ట్ పి.పి కొప్పుల వెంకటేశ్వర్లు,డి ఏం ఎస్ అధికారులు సత్యనారాయణ వారి బృందం, కొత్తగూడెం, కార్పొరేట్, సత్తుపల్లి, ఇల్లందు ఏరియాల అధికారులు, మైనింగ్ ఇన్‌స్పెక్టర్లు, సింగరేణి డైరెక్టర్లు, జీఎంలు, హెచ్‌వోడీలు, ఐఎన్‌టీయూసీ, ఏఐటీయూసీ యూనియన్ ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కోటేశ్వరరావు మాట్లాడుతూ భద్రతా ప్రమాణాల అమలు, కార్మికుల సంక్షేమం, పనిస్థలాల్లో ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. భద్రతపై అవగాహన పెంచి సమన్వయంతో, పనిచేయడం అవసరమని, కార్మికుల భద్రతకు ప్రథమ ప్రాధాన్యత ఇవ్వాలని ఆయన అభిప్రాయపడ్డారు. ముఖ్యం గా సత్తుపల్లి ఏరియాలోని జేవిఆర్ఓసి,కిష్టారం ఓసి, జేవియర్ సి ఎచ్ పి నందు మ్యాన్ పవర్ కొరత ఎక్కువ గా ఉన్నది. ముఖ్యంగా ఈపి టెక్నీషియన్స్, ఈపీ ఎలక్ట్రీషన్, క్లరికల్, ఫోర్ మెన్, ఓవర్ మెన్,జనరల్ మజూర్ల కొరత ఎక్కువగా ఉన్నది. ఈ మధ్యకాలంలో విడుదల చేసిన సర్ఫేస్ జనరల్ మజూర్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని, అలాగే సత్తుపల్లి ఏరియాలో ఖాళీగా ఉన్నటువంటి అన్ని డిసిగ్నేషన్ల సంబంధించిన పోస్టులను వెంటనే భర్తీ చేయాలని,అలాగే ఈపీ ఆపరేటర్ల కు సంబంధించి టైం టు టైం రావలసిన గ్రేడ్ టెస్ట్ లను వెంటనే నిర్వహించాలని కోరినారు. అలాగే చాలా వరకు హెచ్.ఈ.యం.యం మిషనరీ లు సర్వే ఆఫ్ కు వచ్చాయి. కొత్త మిషనరీ లు ఏర్పాటు చేయాలి.సత్తుపల్లిలో ఉన్నటువంటి డిస్పెన్సర్ని ఏరియా హాస్పిటల్ గా నిర్వహించాలి. అలాగే డాక్టర్ల కొరత ఎక్కువగా ఉన్నది వెంటనే ఫిమేల్ డాక్టర్ని అపాయింట్ చేయాలి. ప్రస్తుతం రెండు పడకలు గా ఉన్న హాస్పిటల్ ను 10 పడకలు గా ఏర్పాటు చేయాలి.సింగరేణి కార్మికులకు సంబంధించి పీవీన్ సింగరేణి కాలనీ లో 352 క్వార్టర్లు కలవు.ప్రస్తుతం కార్మికుల సంఖ్య ఎక్కువగా ఉన్నందున,ఆ యొక్క క్వార్టర్ లు సరిపోవడం లేదు మరి కొన్ని క్వార్టర్లు సత్తుపల్లిలో నిర్మించాలని కోరడం జరిగింది. కిష్టారం ఓసీ కి సంబంధించి ఇప్పటివరకు మొబైల్ క్యాంటీన్ ద్వారా నే క్యాంటీన్ నడుస్తుంది.ప్రత్యేకంగా క్యాంటీను కిష్టారం ఓసీ లో ఏర్పాటు చేయాలి అని, అలాగే జె వి ఆర్ సి ఎచ్ పి లో ఉన్నటువంటి లిఫ్ట్ చాలా కాలం గా పనిచేయడం లేదు, తద్వారా అక్కడ పనిచేసే కార్మికులకు,అధికారులకు అందరికీ కూడా ఇబ్బంది కలుగుతుంది వెంటనే దాన్ని మరమ్మతులు చేయించి పని చేసే విధంగా చూడాలి.కాంట్రాక్టు కార్మికుల కుటుంబాలకు కూడా మెడికల్ సౌకర్యం కల్పించాలని, ప్రతి ఒక్కరికీ ఫస్ట్ ఎయిడ్, రెస్క్యూ ట్రైనింగ్ ఇవ్వాలని సూచించారు.ఈ కార్యక్రమంలో యూనియన్ ప్రతినిధులు, వర్క్‌మెన్ ఇన్‌స్పెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# రాహుల్ గాంధీ ప్రధాని అయితేనే దేశానికి భవిష్యత్తు

● మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని సుజాత



మధిర ప్రజాజ్యోతి రాహుల్ గాంధీ నాయకత్వంపై దేశ ప్రజల్లో నమ్మకం పెరుగుతోందని,ఆయన దేశ ప్రధాని అవ్వటం ఖాయమని మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని సుజాత ధీమా వ్యక్తం చేశారు.శుక్రవారం కాంగ్రెస్ అగ్రనేత,లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ 56వ జన్మదిన వేడుకలను మధిర కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఆ పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మధిర మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని సుజాత హాజరై, కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా సామినేని సుజాత మాట్లాడుతూ, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ నాయకత్వంపై దేశ ప్రజల్లో నమ్మకం పెరుగుతోందని,ఆయన దేశ ప్రధాని అవ్వటం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. రాహుల్ గాంధీ ప్రధాని పీఠాన్ని అధిష్టించినప్పుడే దేశంలోని యువతకు మెరుగైన ఉపాధి అవకాశాలు లభిస్తాయని, నిరుద్యోగ సమస్యకు శాశ్వత పరిష్కారం దొరుకుతుందని ఆమె పేర్కొన్నారు.

**యువతకు స్ఫూర్తిప్రదాత రాహుల్**

రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్ర' దేశ రాజకీయాల్లోనే కాకుండా, సామాజికంగా ఎంతో స్ఫూర్తిదాయకమని సుజాత కొనియాడారు.కష్టాల్లో ఉన్న ప్రజల పక్షాన నిలబడుతూ, వారి గొంతుకగా మారిన రాహుల్ గాంధీ శైలి ప్రతి కాంగ్రెస్ కార్యకర్తకు, ముఖ్యంగా యువతకు ఎంతో ప్రేరణనిస్తుందని ఆమె చెప్పారు.ఆయన ఆశయాలే మా లక్ష్యం..ఆయన చూపిన బాటలోనే మేమంతా నడుస్తాం అని ఆమె స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ కోనా ధని కుమార్,మండల పట్టణ అధ్యక్షులు పారుపల్లి విజయ్ కుమార్,తలుపుల వెంకటేశ్వర్లు,మున్సిపల్ కౌన్సిలర్లు, జిల్లా అధికార ప్రతినిధి కర్నాటి రామారావు,మిరియాల వెంకటరమణ గుప్తా, వేమిరెడ్డి శ్రీనివాసరెడ్డి,సూర్యదేవర కోటేశ్వరరావు,తదితర ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# రూ. 7 లక్షల ఆపరేషన్ అతి తక్కువ ఖర్చుతోనే

● ఖమ్మం కూరపాటి హాస్పిటల్‌లో బాలుడికి బ్రెయిన్ ట్యూమర్ సర్జరీ సక్సెస్ ● మానవత్వం చాటుకున్న చైర్మన్ డాక్టర్ కూరపాటి ప్రదీప్ కుమార్ ● ఆపరేషన్ జరిగిన 72 గంటల్లోనే నడిచిన చిన్నారి ఆషీర్







ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి
మేమున్నామంటూ ఖమ్మంలోని ప్రముఖ కూరపాటి చిల్డ్రన్ అండ్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ మరోసారి మానవత్వాన్ని చాటుకుంది. హైదరాబాద్‌లోని కార్పొరేట్ ఆసుపత్రుల్లో ఏడు లక్షల రూపాయల వరకు ఖర్చయ్యే సంక్లిష్టమైన బ్రెయిన్ ట్యూమర్ శస్త్రచికిత్సను,అత్యంత తక్కువ ఖర్చుతోనే విజయవంతంగా పూర్తి చేసి ఆ చిన్నారికి పునర్జన్మ ప్రసాదించింది.ఫిట్స్‌తో చేరిక పరీక్షల్లో ట్యూమర్ గుర్తింపు ఖమ్మం జిల్లా తల్లంపాడు గ్రామానికి చెందిన జి.ఆషీర్ అనే బాలుడు తీవ్ర అనారోగ్యంతో ఈ నెల 12వ తేదీన కూరపాటి చిల్డ్రన్ అండ్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్‌లో చేరాడు. బాలుడికి వరుసగా ఫిట్స్ వస్తుండటంతో వైద్యులు వెంటనే అప్రమత్తమై సిటీ స్కాన్ నిర్వహించారు.ప్రాథమికంగా బ్రెయిన్ ట్యూమర్ ఉన్నట్లు గుర్తించిన డాక్టర్లు,మరింత లోతుగా పరిశీలించేందుకు ఎంఆర్ఐ స్కాన్ చేయించారు. ఇందులో బాలుడి మెదడు లోపలి భాగంలో ట్యూమర్ ( డి ఎన్ ఈ టి ) ఉన్నట్లు నిర్ధారణ అయింది.రూ. 7 లక్షలు అవుతుందనడంతో దిక్కుతోచని స్థితిలో ఈ ఆపరేషన్ చేయడానికి హైదరాబాద్‌లో రూ. 7 లక్షల వరకు ఖర్చవుతుందని తెలియడంతో, అంత స్తోమత లేని బాలుడి తల్లిదండ్రులు చేతులెత్తేశారు. చివరకు దిక్కుతోచని స్థితిలో కూరపాటి చిల్డ్రన్ అండ్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ చైర్మన్ డాక్టర్ కూరపాటి ప్రదీప్ కుమార్‌ను ఆశ్రయించి తమ ఆవేదనను వెలిబుచ్చారు .బాధిత కుటుంబ పరిస్థితిని చూసి చలించిపోయిన డాక్టర్ ప్రదీప్ కుమార్ లాభాపేక్ష పక్కన పెట్టి,అత్యంత తక్కువ ఖర్చుతో ఇక్కడే సర్జరీ చేపించాలని నిర్ణయించారు. రంగంలోకి నిపుణుల బృందంఈ నెల 14వ తేదీన డాక్టర్ కూరపాటి ప్రదీప్ కుమార్ పర్యవేక్షణలో నిపుణులైన వైద్య బృందం రంగంలోకి దిగింది.ప్రముఖ పీడియాట్రిక్ న్యూరో సర్జన్ డాక్టర్ తరంగ్ వోరా,అనస్తీసియా నిపుణులు డాక్టర్ రవి కుసుమరాజు, చిన్నపిల్లల వైద్యనిపుణులు డాక్టర్ బ్రహ్మ కుమార్, ఓటి టెక్నీషియన్స్ రవి,అభిరామ్‌లు కలిసి అత్యంత సంక్లిష్టమైన ఈ శస్త్రచికిత్సను విజయవంతంగా పూర్తి చేసి ట్యూమర్‌ను తొలగించారు.అద్భుతమైన ఈ సర్జరీ ముగిసిన కేవలం 72 గంటల్లోనే బాలుడు పూర్తి కోలుకుని నడవడం విశేషం. ప్రస్తుతం బాలుడు పూర్తి ఆరోగ్యంగా ఉన్నాడని హాస్పిటల్ చైర్మన్ డాక్టర్ ప్రదీప్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా అరుదైన సర్జరీని సక్సెస్ చేసిన వైద్య బృందాన్ని ఆయన ప్రత్యేకంగా అభినందించారు.

# ప్రభుత్వ ఆసుపత్రుల్లో సాధారణ ప్రసవాలు పెంచేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలి

● జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

● వైద్యులు, సిబ్బంది సమయపాలనతో బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలి

● నూతన ఆసుపత్రి అందుబాటుతో గ్రామీణ ప్రజలకు మరింత మెరుగైన వైద్య సేవలు అందుతాయి

● తిరుమలాయపాలెం 100 పడకల ఏరియా హాస్పిటల్ నిర్మాణ పనులు వేగవంతంగా పూర్తి చేయాలి

● తిరుమలాయపాలెం మండల కేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్రం తనిఖీ చేసి,

నూతనంగా నిర్మాణంలో ఉన్న ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ పనుల పురోగతిని పరిశీలించిన జిల్లా కలెక్టర్







ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి
ప్రభుత్వం ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలపై ప్రత్యేక దృష్టి సారించిందని, ఆరోగ్య కేంద్రాలకు వచ్చే ప్రతి రోగికి సత్వర మెరుగైన సేవలు అందేలా వైద్య సిబ్బంది బాధ్యతాయుతంగా పనిచేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అన్నారు.పాలేరు నియోజకవర్గంలో శుక్రవారం జిల్లా కలెక్టర్ విస్తృతంగా పర్యటించారు. తిరుమలాయపాలెం మండల కేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్రం ను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఆసుపత్రిలోని క్యాజువాలిటీ, లేబర్ రూమ్,ఎమర్జెన్సీ వార్డ్, ఓపి రూమ్, ల్యాబ్, కాన్పుల అపరేషన్ థియేటర్, ప్రసుతి వార్డు,అందుబాటులో ఉన్న వైద్య సదుపాయాలు, రోగులకు అందుతున్న సేవలు, మందుల నిల్వలు, సిబ్బంది హాజరు తదితర అంశాలను పరిశీలిస్తూ రోగులతో మాట్లాడి ఆసుపత్రిలో అందుతున్న సేవల వివరాలను ఆరా తీశారు. ఔషధ నిల్వల గదిని పరిశీలించి అవసరమైన మందులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.రోగులకు అత్యవసర మందుల నిల్వలు, చికిత్స విధానంలో ఏలాంటి ఆలస్యం లేకుండా వైద్య సేవలు అందించాలని అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ వైద్యులు, సిబ్బంది సకాలంలో అందుబాటులో ఉంటూ ప్రజలకు మెరుగైన వైద్య చికిత్స అందించాలని, పరిసరాలను శుభ్రంగా ఉంచి, రోగులకు సౌకర్యవంతమైన వాతావరణం కల్పించాలని అన్నారు.తిరుమలాయపాలెం ఆసుపత్రిలో సాధారణ ప్రసవాలు పెంచడానికి చర్యలు తీసుకోవాలని, ఆశా కార్యకర్తలతో సమన్వయం చేసుకుంటూ గర్భిణీ మహిళలను ఎప్పటికప్పుడు ఫాలోఅప్ చేయాలని, ప్రభుత్వ ఆసుపత్రులలో ఉన్న వసతులను వినియోగించుకుంటూ ప్రసవాల సంఖ్య పెంచాలని ఆ దిశగా వైద్య అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ స్పష్టం చేశారు.అనంతరం తిరుమలాయపాలెం మండలం కేంద్రంలో నూతనంగా 26 కోట్ల అంచనా వ్యయంతో నిర్మిస్తున్న 100 పడకల ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ భవన నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. నిర్మాణాలకు ఉపయోగించే కాంక్రీట్,సిమెంట్,ఐరన్ ల నాణ్యత ను పర్యవేక్షించారు. హాస్పిటల్ లో గుర్తించిన ప్రాధాన్యత పనులు త్వరితగతిన నాణ్యతతో పూర్తి చేయాలని, జిల్లా యంత్రాంగం పనుల పూర్తిలో సహకారం అందించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.ప్రభుత్వం వైద్య రంగ అభివృద్ధిని అత్యంత ప్రాధాన్యంగా తీసుకుని ముందుకు సాగుతున్నదని తెలిపారు.మండల, గ్రామీణ ప్రాంత ప్రజలకు నాణ్యమైన,మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి తీసుకురావడమే ప్రభుత్వ ముఖ్య లక్ష్యమని అన్నారు.పనుల నాణ్యతపై ఎటువంటి రాజీ ఉండకూడదని, ప్రతి దశలో నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ నిర్మాణాలు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.పనుల్లో ఆలస్యం లేకుండా ముందస్తు ప్రణాళికతో అవసరమైన వనరులు సమకూర్చుకుని, నిర్ణీత గడువులోపు పూర్తి చేయాలని సూచించారు. పెండింగ్ ఉన్న ఆస్పత్రి భవన నిర్మాణ పనులు, పూర్తి చేసి,కావలసిన వైద్య పరికరాలు,మౌళిక సదుపాయాలు ఏర్పంచుకొని ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట డిసిహెచ్ఎస్ డాక్టర్ రాజశేఖర్,మెడికల్ సూపరింటెండెంట్ డా. కృప ఉషశ్రీ, వైద్య శాఖ ఇఇ ఉమామహేశ్వరరావు, తిరుమలాయపాలెం మండల ఎంపిడివో సిలార్ సాహెబ్,తహసీల్దార్ విల్సన్, వైద్యాధికారులు, సిబ్బంది తదితరులు ఉన్నారు.

# సదాశివపేటలో పరిమళించిన మానవత్వం..

- పేద కుటుంబానికి మాజీ కౌన్సిలర్ అండ!
- పేద యువతి వివాహానికి ఫర్నిచర్ బహుమతి..
- ఉదారత చాటుకున్న మాజీ కౌన్సిలర్ ఛాయా శాంతు!
- కష్టాల్లో ఉన్న కుటుంబానికి కొండంత అండ..
- పెళ్లి కానుకగా ఫర్నిచర్ సెట్ అందజేత!
- మానవత్వం చాటుకున్న 14వ వార్డు మాజీ కౌన్సిలర్..
- మాజీ కౌన్సిలర్ పై స్థానికుల ప్రశంసలు!

సంగారెడ్డి ప్రజా జ్యోతి ప్రతినిధి:
సదాశివపేటలో మానవత్వం పరిమళించింది. ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న ఓ పేద కుటుంబానికి స్థానిక మాజీ కౌన్సిలర్ అండగా నిలిచారు. పాత కేరి ప్రాంతానికి చెందిన ఓ యువతి వివాహానికి అవసరమైన ఫర్నిచర్‌ను బహుమతిగా అందజేసి తన ఉదారతను చాటుకున్నారు. సదాశివపేట పట్టణంలోని పాత కేరి ప్రాంతానికి



చెందిన నీరటి అమూర్తమ్మ కుమార్తె వివాహం ఈరోజు (19వ తేదీన) జరగనుంది. అయితే, ఆ కుటుంబం ఇబ్బందుల్లో ఉండటంతో పెళ్లి ఖర్చులకు సైతం ఇబ్బంది పడాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఈ విషయం తెలుసుకున్న 14 వ వార్డు మాజీ కౌన్సిలర్ ఉల్లిగడ్డల ఛాయా శాంతు.. ఆ పేద కుటుంబానికి అండగా నిలవాలని సత్సంకల్పంతో ముందుకు వచ్చారు. వివాహం చేసుకోబోతున్న వధూవరులకు ఉపయోగపడేలా, ఆ కుటుంబానికి భారం తగ్గించేందుకు గానూ తన సొంత ఖర్చులతో కూతురి పెళ్లికి అవసరమైన ఫర్నిచర్ సెట్‌ను బహుమతిగా అందజేశారు. ఈ సందర్భంగా స్థానికులు మాజీ కౌన్సిలర్ ఛాయా శాంతు ఉదారత్వాన్ని అభినందించారు. ఆర్థిక సహాయం అందుకన్న పేద కుటుంబ సభ్యులు, కష్టకాలంలో తమను ఆదుకున్నందుకు ఆమెకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## భూముల మార్కెట్ విలువలు తగ్గించాలి

జిల్లా కలెక్టర్, జిల్లా రిజిస్ట్రార్‌కు నామ రవి కిరణ్ వినతి

జహీరాబాద్, జూన్ 19(ప్రజా జ్యోతి న్యూస్)
ఇటీవల ప్రభుత్వం పెంచిన భూముల మార్కెట్ విలువలు జహీరాబాద్ పట్టణ ప్రజలకు కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నాయి. బహిరంగ మార్కెట్ విలువల కంటే ప్రభుత్వ రిజిస్ట్రేషన్ విలువలు భారీగా పెంచడంతో సామాన్యులపై తీవ్ర ఆర్థిక భారం పడుతోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పెంచిన



మార్కెట్ విలువలను తక్షణమే పునఃపరిశీలించి, వాటిని తగ్గించాలని కోరుతూ జహీరాబాద్ పట్టణ ప్రజలు, బుధవారం సంగారెడ్డి జిల్లా కలెక్టర్‌కు, జిల్లా రిజిస్ట్రార్‌కు వినతి పత్రలు సమర్పించారు. ఈ సందర్భంగా నామ రవి కిరణ్ మాట్లాడుతూ... జహీరాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని పలు వెనుకబడిన ప్రాంతాలు, బస్తీల్లో నిబంధనలకు విరుద్ధంగా భూముల విలువలను పెంచారని స్థానికులు ఆరోపిస్తున్నారు. ముఖ్యంగా నాల్ సాబ్ మొహల్లా, ఖాన్ మొహల్లా, సింగీతం మొహల్లా, బాగారెడ్డిపల్లి శివాలయం రోడ్డు లాంటి ప్రాంతాల్లో ఈ పెంపు తీవ్రంగా ఉంది. రాచన్నపేట్ సుభాష్ గంజ్ ప్రాంతంలోని కొన్ని బ్లాకలలో ఏకంగా గజానికి రూ. 40 వేల వరకు విలువను నిర్ధారించడం గమనార్హం. అలాగే, గత ప్రభుత్వాలు ఇళ్లు లేని పేదలు, బలహీన వర్గాలకు సర్వే నెంబర్ 275 బాబు మోహన్ కాలనీ, ఫ్రూట్స్ కాలనీలో ఉచితంగా ఇంటి పట్టాలు పంపిణీ చేశాయి. కానీ, ఇప్పుడు ఆ ప్రాంతంలో కూడా భూమి ప్రస్తుత విలువలకూ పొంతన లేకుండా పోయిందని, రిజిస్ట్రేషన్ ఛార్జీలు కట్టలేక సామాన్యులు ఇబ్బందులు పడుతున్నారని వారు అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. దయచేసి ఉన్నతాధికారులతో చర్చించి, పెంచిన విలువలను తగ్గించేలా చర్యలు తీసుకోవాలని వారు జిల్లా రిజిస్ట్రార్‌ను కోరారు. ఈ కార్యక్రమంలో జహీరాబాద్ పట్టణానికి చెందిన పలువురు నాయకులు, మాజీ కౌన్సిలర్ నామ రవి కిరణ్, నరేష్ రెడ్డి, చింతా మల్లికార్జున్, మహమ్మద్ ఖాజా, ఏక్ నాథ్, అజయ్ తదితరుల పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రుల్లో సాధారణ ప్రసవాలు పెంచేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలి

- జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్
- వైద్యులు, సిబ్బంది సమయపాలనతో బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలి
- నూతన ఆసుపత్రి అందుబాటుతో గ్రామీణ ప్రజలకు మరింత మెరుగైన వైద్య సేవలు అందుతాయి
- తిరుమలాయపాలెం 100 పడకల ఏరియా హాస్పిటల్ నిర్మాణ పనులు వేగవంతంగా పూర్తి చేయాలి

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి
ప్రభుత్వం ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలపై ప్రత్యేక దృష్టి సారించిందని, ఆరోగ్య కేంద్రాలకు వచ్చే ప్రతి రోగికి సత్వర మెరుగైన సేవలు అందేలా వైద్య సిబ్బంది బాధ్యతాయుతంగా పనిచేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అన్నారు.పాలేరు నియోజకవర్గంలో శుక్రవారం జిల్లా కలెక్టర్ విస్తృతంగా పర్యటించారు.తిరుమలాయపాలెం మండల కేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్రం ను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఆసుపత్రిలోని క్యాజువాలిటీ, లేబర్ రూమ్,ఎమర్జెన్సీ వార్డ్, ఓపి రూమ్, ల్యాబ్, కాన్పుల అపరేషన్ థియేటర్, ప్రసుతి వార్డు,అందుబాటులో ఉన్న వైద్య సదుపాయాలు, రోగులకు అందుతున్న సేవలు, మందుల నిల్వలు, సిబ్బంది హాజరు తదితర అంశాలను పరిశీలిస్తూ రోగులతో మాట్లాడి ఆసుపత్రిలో అందుతున్న సేవల వివరాలను ఆరా తీశారు. ఔషధ నిల్వల గదిని పరిశీలించి అవసరమైన మందులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.రోగులకు



అత్యవసర మందుల నిల్వలు, చికిత్స విధానంలో ఏలాంటి ఆలస్యం లేకుండా వైద్య సేవలు అందించాలని అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ వైద్యులు, సిబ్బంది సకాలంలో అందుబాటులో ఉంటూ ప్రజలకు మెరుగైన వైద్య చికిత్స అందించాలని, పరిసరాలను శుభ్రంగా ఉంచి, రోగులకు సౌకర్యవంతమైన వాతావరణం కల్పించాలని అన్నారు.తిరుమలాయపాలెం ఆసుపత్రిలో సాధారణ ప్రసవాలు పెంచడానికి చర్యలు తీసుకోవాలని, ఆశా కార్యకర్తలతో సమన్వయం చేసుకుంటూ గర్భిణీ మహిళలను ఎప్పటికప్పుడు ఫాలోఅప్ చేయాలని, ప్రభుత్వ ఆసుపత్రులలో ఉన్న వసతులను వినియోగించుకుంటూ ప్రసవాల సంఖ్య పెంచాలని ఆ దిశగా వైద్య అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ స్పష్టం చేశారు.అనంతరం తిరుమలాయపాలెం మండలం కేంద్రంలో నూతనంగా 26 కోట్ల అంచనా వ్యయంతో నిర్మిస్తున్న 100 పడకల ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ భవన నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. నిర్మాణాలకు ఉపయోగించే కాంక్రీట్,సిమెంట్,ఐరన్ ల నాణ్యత ను పర్యవేక్షించారు. హాస్పిటల్ లో గుర్తించిన ప్రాధాన్యత పనులు త్వరితగతిన నాణ్యతతో పూర్తి చేయాలని, జిల్లా యంత్రాంగం పనుల పూర్తిలో సహకారం అందించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.ప్రభుత్వం వైద్య రంగ అభివృద్ధిని అత్యంత ప్రాధాన్యంగా తీసుకుని ముందుకు సాగుతున్నదని తెలిపారు.మండల, గ్రామీణ ప్రాంత ప్రజలకు నాణ్యమైన,మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి తీసుకురావడమే ప్రభుత్వ ముఖ్య లక్ష్యమని అన్నారు.పనుల నాణ్యతపై ఎటువంటి రాజీ ఉండకూడదని, ప్రతి దశలో నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ నిర్మాణాలు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.పనుల్లో



ఆలస్యం లేకుండా ముందస్తు ప్రణాళికతో అవసరమైన వనరులు సమకూర్చుకుని, నిర్ణీత గడువులోపు పూర్తి చేయాలని సూచించారు. పెండింగ్ ఉన్న ఆస్పత్రి భవన నిర్మాణ పనులు, పూర్తి చేసి,కావలసిన వైద్య పరికరాలు,మౌళిక సదుపాయాలు ఏర్పంచుకొని ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట డిసిహెచ్ఎస్ డాక్టర్ రాజశేఖర్,మెడికల్ సూపరింటెండెంట్ డా. కృప ఉషశ్రీ, వైద్య శాఖ ఇఇ ఉమామహేశ్వరరావు,తిరుమలాయపాలెం మండల ఎంపిడివో సిలార్ సాహెబ్,తహసీల్దార్ విల్సన్,వైద్యాధికారులు, సిబ్బంది తదితరులు ఉన్నారు.

# రూ. 7 లక్షల ఆపరేషన్ అతి తక్కువ ఖర్చుతోనే

### ఖమ్మం కూరపాటి హాస్పిటల్‌లో బాలుడికి బ్రెయిన్ ట్యూమర్ సర్జరీ సక్సెస్

### మానవత్వం చాటుకున్న చైర్మన్ డాక్టర్ కూరపాటి ప్రదీప్ కుమార్

### ఆపరేషన్ జరిగిన 72 గంటల్లోనే నడిచిన చిన్నారి ఆషీర్

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి:
మేమున్నామంటూ ఖమ్మంలోని ప్రముఖ కూరపాటి చిల్డ్రన్ అండ్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ మరోసారి మానవత్వాన్ని







చాటుకుంది. హైదరాబాద్‌లోని కార్పొరేట్ ఆసుపత్రుల్లో ఏడు లక్షల రూపాయల వరకు ఖర్చయ్యే సంక్లిష్టమైన బ్రెయిన్ ట్యూమర్ శస్త్రచికిత్సను,అత్యంత తక్కువ ఖర్చుతోనే విజయవంతంగా పూర్తి చేసి ఆ చిన్నారికి పునర్జన్మ ప్రసాదించింది.ఫిట్స్‌తో చేరిక పరీక్షల్లో ట్యూమర్ గుర్తింపు ఖమ్మం జిల్లా తల్లంపాడు గ్రామానికి చెందిన జి.ఆషీర్ అనే బాలుడు తీవ్ర అనారోగ్యంతో ఈ నెల 12వ తేదీన కూరపాటి చిల్డ్రన్ అండ్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్‌లో చేరాడు. బాలుడికి వరుసగా ఫిట్స్ వస్తుండటంతో వైద్యులు వెంటనే అప్రమత్తమై సిటీ స్కాన్ నిర్వహించారు.ప్రాథమికంగా బ్రెయిన్ ట్యూమర్ ఉన్నట్లు గుర్తించిన డాక్టర్లు,మరింత లోతుగా పరిశీలించేందుకు ఎంఆర్ఐ స్కాన్ చేయించారు. ఇందులో బాలుడి మెదడు లోపలి భాగంలో ట్యూమర్ ( డి ఎన్ ఈ టి ) ఉన్నట్లు నిర్ధారణ అయింది.రూ. 7 లక్షలు అవుతుందనడంతో దిక్కుతోచని స్థితిలో ఈ ఆపరేషన్ చేయడానికి హైదరాబాద్‌లో రూ. 7 లక్షల వరకు ఖర్చవుతుందని తెలియడంతో, అంత స్తోమత లేని బాలుడి తల్లిదండ్రులు చేతులెత్తేశారు. చివరకు దిక్కుతోచని స్థితిలో కూరపాటి చిల్డ్రన్ అండ్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ చైర్మన్ డాక్టర్ కూరపాటి ప్రదీప్ కుమార్‌ను ఆశ్రయించి తమ ఆవేదనను వెలిబుచ్చారు .బాధిత కుటుంబ పరిస్థితిని చూసి చలించిపోయిన డాక్టర్ ప్రదీప్ కుమార్ లాభాపేక్ష పక్కన పెట్టి,అత్యంత తక్కువ ఖర్చుతో ఇక్కడే సర్జరీ చేపించాలని నిర్ణయించారు.రంగంలోకి నిపుణుల బృందం ఈ నెల 14వ తేదీన డాక్టర్ కూరపాటి ప్రదీప్ కుమార్ పర్యవేక్షణలో నిపుణులైన వైద్య బృందం రంగంలోకి దిగింది.ప్రముఖ పీడియాట్రిక్ న్యూరో సర్జన్ డాక్టర్ తరంగ్ వోరా,అనస్తీసియా నిపుణులు డాక్టర్ రవి కుసుమరాజు, చిన్నపిల్లల వైద్యనిపుణులు డాక్టర్ బ్రహ్మ కుమార్, ఓటి టెక్నీషియన్స్ రవి,అభిరామ్‌లు కలిసి అత్యంత సంక్లిష్టమైన ఈ శస్త్రచికిత్సను విజయవంతంగా పూర్తి చేసి ట్యూమర్‌ను తొలగించారు. అద్భుతమైన ఈ సర్జరీ ముగిసిన కేవలం 72 గంటల్లోనే బాలుడు పూర్తి కోలుకుని నడవడం విశేషం. ప్రస్తుతం బాలుడు పూర్తి ఆరోగ్యంగా ఉన్నాడని హాస్పిటల్ చైర్మన్ డాక్టర్ ప్రదీప్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా అరుదైన సర్జరీని సక్సెస్ చేసిన వైద్య బృందాన్ని ఆయన ప్రత్యేకంగా అభినందించారు.

# ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

### ఈ రోజు పుట్టిన పసి పిల్లలకు రూ.20 వేల పిక్సీడ్ డిపాజిట్..

### జీహెచ్ఎంసీ కార్మికులకు నిత్యావసర కిట్లు పంపిణీ

పటాన్ చెరు(ప్రజాజ్యోతి):
కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ జన్మదినాన్ని పురస్కరించుకుని ముత్తంగి డివిజన్‌లో సేవా కార్యక్రమాలు నిర్వహించారు, మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి నీలం మధు ముదిరాజ్ ఆధ్వర్యంలో నిరుపేదల సంక్షేమానికి ప్రాధాన్యం ఇస్తూ పలు కార్యక్రమాలు చేపట్టారు. పటాన్‌చెరు ప్రభుత్వ ఆసుపత్రిలో జన్మించిన పసికందుల భవిష్యత్ భద్రత కోసం ఒక్కొక్కరికి రూ.20 వేల చొప్పున ఫిక్స్ డ్ డిపాజిట్ చెక్కులు అందజేస్తామని తెలిపారు, జీహెచ్ఎంసీ సఫాయి కార్మికులకు నిత్యావసర





వస్తువుల కిట్లు పంపిణీ చేశారు. రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను కేవలం కేక్ కటింగ్‌లకే పరిమితం చేయకుండా సమాజానికి ఉపయోగపడేలా నిర్వహించడం విశేషంగా నిలిచింది. పటాన్‌చెరు ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవం కోసం వచ్చే నిరుపేద కుటుంబాలకు చేయూతనివ్వాలనే ఉద్దేశంతో ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈసారి కూడా పుట్టిన శిశువుల పేరున రూ.20 వేల ఫిక్స్డ్ డిపాజిట్‌లను ఏర్పాటు చేయనున్నట్లు నీలం మధు తెలిపారు. ఈ నిర్ణయం పేద కుటుంబాలకు భవిష్యత్‌లో ఆర్థిక భరోసా కల్పించనున్నదని ఆయన తెలిపారు, అదే విధంగా పట్టణ పరిశుభ్రత కోసం నిరంతరం శ్రమిస్తున్న జీహెచ్ఎంసీ సఫాయి కార్మికులను ఘనంగా సన్మానించి, వారి కుటుంబాలకు అవసరమైన నిత్యావసర సరుకుల కిట్లను పంపిణీ చేశారు. సమాజ అభివృద్ధిలో కార్మికుల పాత్ర ఎంతో కీలకమని, వారిని గౌరవించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని నీలం మధు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దేశంలో ప్రేమ, ఐక్యత, సామరస్య విలువలను బలోపేతం చేయాలనే లక్ష్యంతో రాహుల్ గాంధీ చేపట్టిన కార్యక్రమాలు దేశ యువతకు స్ఫూర్తిదాయకమని అన్నారు. పేదలు, కార్మికులు, అట్టడుగు వర్గాల సంక్షేమం కోసం ఆయన నిరంతరం పోరాడుతున్నారని కొనియాడారు. రాహుల్ గాంధీ పుట్టినరోజు సందర్భంగా సేవా కార్యక్రమాలు నిర్వహించడం సంతోషంగా ఉన్నదని అన్నారు

రాబోయే రోజుల్లో మెదక్ పార్లమెంట్ పరిధిలో మరిన్ని ప్రజోపయోగ కార్యక్రమాలు చేపడతామని, కాంగ్రెస్ పార్టీని గ్రామస్థాయి నుంచి మరింత బలోపేతం చేస్తామని నీలం మధు స్పష్టం చేశారు. కార్యక్రమంలో పలువురు కౌన్సిలర్ లు కాంగ్రెస్ నాయకులు, ఐఎన్‌టీయూసీ ప్రతినిధులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎన్నికల హామీలను విస్మరించిన కాంగ్రెస్

మొదటిపేజీ తరువాయి..
వ్యవహార శైలి ఉందని విమర్శించారు. గత ప్రభుత్వం చేసిన పనులకు రిబ్బన్లు కట్ చేయడానికి సీఎం తన జేబులో కత్తెర పెట్టుకుని తిరుగుతున్నారని కేటీఆర్ ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్ర అభివృద్ధి శూన్యమైందని, కేవలం అప్పులే తయారైందని కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. ధాన్యం కొనుగోలు చేయడానికి ప్రభుత్వం దగ్గర గోనెసంచులు కూడా లేవని, ఆ సంచులన్నీ ఢిల్లీకి పోతున్నాయని విమర్శించారు. రైతులకు ఇవ్వాల్సిన 'రైతుబంధు' డబ్బు బంద్ అయిపోయిందని, ఆ పైసలన్నీ రాహుల్ గాంధీ ఖాతాలో 'టింగ్ టింగ్' అని పడుతున్నాయని ఆరోపించారు. ప్రస్తుతం పరిస్థితి



పెరిగిపోయాయని కేటీఆర్ ఆరోపించారు. ఈ కొద్ది కాలంలోనే ప్రభుత్వం దాదాపు 4 లక్షల కోట్ల రూపాయల అప్పు చేసిందని పేర్కొన్నారు. హైదరాబాద్ నగరంలో పేదలకు ఒక్క ఇల్లు కూడా కట్టి ఇవ్వలేదు గాని, 'హైడ్రా' పేరుతో ఉన్న ఇళ్లను మాత్రం నిర్దాక్షయంగా కూల్చుతున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ నాయకులను 'దండుపాళ్యం ముఠా'తో పోల్చిన ఆయన, ఈ ప్రభుత్వాన్ని ఒక మాఫియా నడుపుతోందని, ఆ మాఫియాలో రేవంత్ రెడ్డి ఒక పిల్ల నాయకుడు అని తీవ్ర వ్యాఖ్యలు చేశారు.రాష్ట్రంలో రైతుల పరిస్థితి మరీ దారుణంగా ఎంత దారుణంగా ఉందంటే, రైతులు ధాన్యం కుప్పలపైనే ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి వచ్చిందని పేర్కొన్నారు. కాంగ్రెస్ పాలనలో ప్రజలకు మంచి, చెడు ఏంటో పూర్తిగా అర్థమైందన్న కేటీఆర్, కేసీఆర్‌ను మళ్లీ అధికారంలోకి తీసుకురావడానికి ప్రజలంతా కథానాయకులు కావాలని పిలుపునిచ్చారు. మల్కాజ్‌గిరి ప్రజలు , బిఆర్ఎస్ కార్యకర్తలు ఎటువంటి రౌడీలు, గుండాలకు భయపడాల్సిన అవసరం లేదని, పార్టీ ఎల్లప్పుడూ ప్రజల పరంగా నిలబడుతుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

## అక్రమంగా వేధిస్తున్న ఆలయ అధికారులు

ఎస్సీఎస్టీ అట్రాసిటీ కేసు పెట్టిన వ్యక్తి

వేములవాడ,జూన్19(ప్రజాజ్యోతి):
వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ అధికారులపై కొండ్లెపు ముత్యం ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ ఫిర్యాదు చేశారు. ఈ మేరకు రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేశ్ బిగితే కు శుక్రవారం ఫిర్యాదు చేశారు. మోచి కులం రాష్ట్ర అధ్యక్షుడిగా కొనసాగుతున్న తను వేములవాడ భీమేశ్వర స్వామి ఆలయం ఎదురుగా కొబ్బరికాయలు, స్వామి వారి ఫొటోలతో కూడిన దుకాణం నడుపుతూ జీవనోపాధి పొందుతున్నానని తెలిపారు. పురపాలక సంఘం రహదారిపై దుకాణం పెట్టావని, దీనిని వెంటనే తీసివేయాలని మానసికంగా వేధిస్తున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. 20 రోజులుగా తనను వేధిస్తుండగా తన దుకాణంలోకి ఏఈఓలు శ్రవణ్ కుమార్, జయ కుమారి, పర్యవేక్షకులు నూగూరి నరేందర్, గడ్డం రాజేందర్, ఏఈ రామ్ కిషన్ రావు, భగవంత రావు, భరత్, గంగిశెట్టి సాయి, ఎస్పీఎఫ్ భద్రతా సిబ్బంది దుకాణంలోకి చొరబడి కులం పేరుతో దూషించి బెదిరింపులకు పాల్పడ్డారని ఫిర్యాదులు పేర్కొన్నారు. కులం పేరుతో దూషించి తనను బెదిరించిన వారిపై ఈవో రమాదేవితో పాటు ఆలయ ఉద్యోగులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులు పేర్కొన్నారు.

## హైదరాబాద్‌లో కొనసాగుతున్న ఫుడ్ సేఫ్టీ దాడులు

హైదరాబాద్,జూన్19(ప్రజాజ్యోతి): నగరంలో ఫుడ్ సేఫ్టీ అధికారుల స్పెషల్ డ్రైవ్ కొనసాగుతోంది. హోటల్స్, రెస్టారెంట్లలో అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. 45 ప్రముఖ ఫుడ్ లే అవుట్లు, 8 పన్నీర్ తయారీ కేంద్రాలపై దాడులు చేశారు. మరో రెండు రోజులపాటు ఫుడ్ సేఫ్టీ, టాస్క్‌ఫోర్స్ పోలీసుల దాడులు కొనసాగనున్నాయి. ఈ దాడుల్లో రెస్టారెంట్లు, హోటల్స్ కిచెన్స్‌లో అధ్వానమైన పరిస్థితులు ఉన్నట్లు అధికారులు గుర్తించారు. జూబ్లీహిల్స్, మాదాపూర్‌లోని ప్రముఖ రెస్టారెంట్లలో రోజుల తరబడి కుళ్లిన చికెన్, పన్నీర్ ఉన్నట్లు సోదాల్లో బయటపడింది. దీంతో దాదాపు 20 రెస్టారెంట్లకు అధికారులు పెనాల్టీలు, నోటీసులు జారీ చేశారు. బేగంబజార్, కాటేదాన్ ప్రాంతాల్లో పన్నీర్ తయారీ కేంద్రాలపై దాడులు చేయగా.. అక్కడి వాతావరణం చూసి అధికారులే షాక్‌కు గురయ్యారు. గంజి పొడి, జంతువుల కొవ్వు ఉపయోగించి పన్నీర్ తయారు చేస్తున్నట్లు గుర్తించారు. ఫుడ్ సేఫ్టీ, టాస్క్‌ఫోర్స్ అధికారుల నేతృత్వంలో తనిఖీలు కొనసాగుతున్నాయి. పాతబస్తీలో ఫాస్ట్‌ఫుడ్ సెంటర్‌లపై హెచ్ ఫాస్ట్ దాడులు నిర్వహించింది. వాడిన ఆయిల్‌ను పదేపదే వినియోగిస్తున్నట్లు గుర్తించారు. అత్యంత ప్రమాదకర రసాయనాలతో సాస్ తయారుచేసి విక్రయాలు జరుపుతున్నట్లు తేలింది. కుళ్లిన కూరగాయలతో సమోసాలు, ప్రమాదకర స్థితిలో ÷–రెడ్ చికెన్ తయారు చేస్తున్నట్లు అధికారులు గుర్తించారు.

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967